ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM SRIKAKULAM , VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

22-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 352, పేజీలు : 12 వెల : 6.50

సముద్ర తీరంలో ప్రధాని మోడీ ప్రాణాయామం

2లో

శ్రీకాకుళం

f : fb.com/vaartha



# అసోం ప్రభుత్వం బెదరించినా నా యాత్ర ఆగదు: రాహుల్

**బిశ్వనాథ్‌చరియాలి(అస్సాం), జనవరి 21:** అస్సాంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలను తాను చేపట్టిన భారత్‌జోడో న్యాయ్‌యాత్రకు వెళ్లవదనది బెదిరింపులకు గురిచేస్తోందని ఎఐసిసి నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అస్సాంలో నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో భాగంగా ఆయన ఆదివారం కూడలి సమావేశంలో అసోం ముఖ్యమంత్రి, బిజెపిలపై నిప్పులు కురిపించారు. రాష్ట్రప్రభుత్వం, బిజెపి బెదిరింపులకు గురిచేస్తున్నా ప్రజలు తనను కలిసేందుకు వస్తున్నారని,ప్రభుత్వ హెచ్చరికలు లక్ష్యపెట్టడంలేదన్నారు. అలాగే అసోం ప్రభుత్వం ఇప్పటికే తమ యాత్రకు అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తోందని స్పష్టంచేసారు. బిశ్వనాథ్ చరియాలిలో హాజరయిన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బిజెపిపై కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని చెప్పారు. యాత్రలో తాము సుదీర్ఘప్రసంగాలేమీ చేయడంలేదని, ప్రతి రోజు ఏడెనిమిది కిలోమీటర్లుప్రయాణిస్తున్నట్లు తెలిపారు. అనేక బృందాలతోను, ప్రజలతోను నేరుగా ముఖాముఖి చర్చలుజరిపి వారి సమస్యలను ప్రస్తావిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటంచేసేందుకే ఈ యాత్రను కొనసాగిస్తున్నట్లు రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో బిజెపిని మట్టికరిపిస్తుందని చెప్పారు. పార్టీ కార్యకర్తలు ఎన్ని హెచ్చరికలు ఎదురయినా, దాడులు జరిపినా ప్రజలకోసమే పనిచేస్తున్నారని చెప్పారు. అసోంలో నాలుగోరోజు న్యాయ్‌యాత్ర కొనసాగుతోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో రాత్రి బసచేసిన తర్వాత మళ్లీ ప్రారంభించారు.




## ప్రధాని మోడీచే విగ్రహ ప్రాణప్రతిష్ఠ

## ప్రపంచం దృష్టంతా అయోధ్యపైనే

## అధికసంఖ్యలో హాజరైన దేశ, విదేశ ప్రతినిధులు

## జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగిన అయోధ్య

## ప్రపంచంలో మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా రామ మందిరం

**అయోధ్య, జనవరి 21:** ప్రపంచం యావత్తు ప్రజానీకం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తోంది. శతాబ్దాలనాటి కల నేడు నెరవేరబోతోంది. హిందూధర్మం నలుచెరగులా కదలాడే అయోధ్యలో అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామమందిరం ప్రారంభోత్సవం జరుగుతోంది.రికార్డు కాలంలోనే అద్వితీయ రూపశిల్పనైపుణ్యంతో ఈమందిరం నిర్మించారు. మరికొంత నిర్మాణపనులు ఉన్నప్పటికీ ముందుగా నిశ్చయించిన తేదీ 22వ తేదీ మధ్యాహ్నం 12.20 గంటలనుంచి ఒంటిగంటలోపే ఈ విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవం జరుగుతాయి. గర్భగుడిలోనికి కేవలం అతికొద్దిమందిని మాత్రమే అనుమతిస్తున్నారు. ప్రధానిమోడీతోపాటు యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సిఎం యోగి ఆదిత్యనాథ్, అయోధ్యరామమందిర నిర్మాణట్రస్టు ఛైర్మన్ చంపత్‌రాయ్ మరో ఇద్దరు మినహా మరెవ్వరికీ అనుమతినివ్వలేదు. మిగిలిన ప్రముఖులంతాకూడా గర్భగుడి బయటినుంచే వీక్షించేవిధంగా ఏర్పాట్లు చేసారు. కాశీనుంచి విచ్చేసిన ప్రధాన ప్రముఖ అర్చకుని ఆధ్వర్యం ≫2



## ప్రభుత్వ బడుల్లో

# కార్పొరేట్ వసతులు

## ప్రతి పాఠశాలలో అంతర్జాలం

### అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన: సిఎం జగన్

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** చదువు అనేక సమస్యలకు పరిష్కారమని గుర్తించినందునే ప్రభుత్వం పేదలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు,మన ప్రభుత్వ బడి పిల్లలు అంతర్జాతీయ వేదికపై అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడుతూ,మన విద్యా విధానాన్ని గురించి వివరిస్తుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు.ఎక్కడ పేదలకు విద్యను అందించేవిషయంలో మనం రాజీపడే ప్రసక్తి లేదు. ఈ పరిస్థితిని చూసి కొందరు కడుపుమంటంతో ఇబ్బంది పడుతున్నారు.అస్సలు ప్రభుత్వ విద్యనే నిర్వీర్యం చేయాలని భావించిన వారికి మన అమలు చేస్తున్న విధానాలు నచ్చక విలువలు మరచి మాట్లాడుతున్నారన్నారు. నాడు,నేడు రెండో విడుత పనులకు సంబంధించి విద్యారంగ అధికారులకు ఆయన కీలకాదేశాలను ఇస్తూ పనులు



తక్షణం పూర్తికావాలన్నారు. ఈ నెలాఖరుకు నిర్దేశించిన పనులను పూర్తి చేయాలన్నారు.నూతన విద్యావిధానం కోసం కొత్త తరగతి గదుల నిర్మాణం వల్ల రెండో దశ నాడు-నేడుకు ఎలాంటి భంగం రాకూడదని సిఎం స్పష్టం చేశారు. ≫2

## 'హోదా' సాధనలో

# సర్కార్ విఫలం



ఆదివారం విజయవాడలో షర్మిలకు నియామకపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేతలు

### జగన్, చంద్రబాబు ఇద్దరూ రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు

### రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే వైఎస్ ఆశ

### పిసిసి చీఫ్‌గా ప్రమాణం చేసిన షర్మిల

### ఆమె కాన్వాయ్‌ని అడ్డుకొన్న పోలీసులు

### 24న ఇచ్ఛాపురం నుంచి షర్మిల పర్యటనలు

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో విఫలమైందని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.ఈ విషయంలో గత తెలుగుదేశం ప్రభుత్వం,ఇప్పటి వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోలేదని వ్యాఖ్యానించారు.గత,ప్రస్తుత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీ, టిడిపి దొందూ దొందనేని,ఇవి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మలన్నారు. విజయవాడలో ఆదివారం ఆమె కానూరులోని ఓ ప్రత్యేక సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిసిసి అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేసారు.ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చి పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి షర్మిల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపైన, విపక్షం తెలుగుదేశంపైన ఘాటుగా విరుచుకుని పడ్డారు. ప్రత్యేక హోదా విషయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు, ప్రస్తుతముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ≫2

## అసైన్డ్ ల్యాండ్స్‌కు మార్కెట్ విలువ మేరకే

# పరిహారం

### - ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రయోజనాల కోసం, భూసేకరణ నిమిత్తం పేదలకు పంపిణీ చేసిన ఎసైన్ట్ ల్యాండ్సను వెనక్కు తీసుకుంటే వాటికి మార్కెట్ విలువను అనుసరించి మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.ఈ అంశాన్ని స్పష్టం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎసైన్‌మెంట్ చట్టం-1977 చట్టంలో పలు సవరణలు చేస్తూ రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ నోటిఫికేషన్ జారీ చేసారు. వీటిని అనుసరించి ఎసైన్డ్ భూములు కలిగిన వారికి ఇతర భూములు యాజమానులతో సమానంగానే మార్కెట్ విలువల్ని అనుసరించి చెల్లింపులు జరుగుతాయని, ఈ విషయంలో సంప్రదింపులకు అవకాశం లేదని పేర్కొన్నారు. భూసేకరణ చట్టం-2013 ప్రకారం, భూముల్ని సేకరించినప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ విలువ కంటే యాజమానులు ఎక్కువ డిమాండ్ చేసిన సందర్భాల్లో జిల్లా కలెక్టర్ ≫2

## బాబును సిఎం చేయడం

# షర్మిల లక్ష్యమా?



### -ప్రభుత్వ సలహాదారు సజ్జల

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును ఎలా సీఎంను చేయాలన్నదే షర్మిల లక్ష్యంగా కనిపిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో ఉనికి లేని పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. వైఎస్ఆర్ కుటుంబాన్ని బజారున పడేసిన కాంగ్రెస్‌కు షర్మిల నాయకత్వం వహించడం అన్యాయమన్నారు.ఆదివారం మీడియాతో మాట్లాడిన సజ్జల షర్మిల వాడిన భాష,యాస సరికాదన్నారు.వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా సిఎం జగన్ నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు.వైఎస్ఆర్ వారసుడిగా సిఎం జగన్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు.

వైఎస్ఆర్ మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ ఇబ్బందులకు గురిచేసిందన్నారు. సిఎం వైఎస్ జగన్‌పై పెట్టినవి అక్రమ కేసులని గులాం నబీ అజాదే చెప్పారు.వైఎస్సార్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చింది కాంగ్రెస్సే అన్నారు. షర్మిలకు కాంగ్రెస్ పార్టీ గురించి ఏం తెలుసునన్నారు. షర్మిల తెలంగాణా నుంచి ఏపీకి హఠాత్తుగా ఎందుకొచ్చారు. ఆ పార్టీ తరపున షర్మిల ఇక్కడకు వచ్చి ఏం చేస్తారన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ షర్మిలను ఎందుకు గుర్తించలేదన్నారు. తెలంగాణాలో పోటీ చేస్తానన్న షర్మిల ఎందుకు వెనకడుగు వేసారు. ఎపిలో ఎవరికి ఆయుధంలా ఉపయోగపడాలని ≫2






అసోంలోని రాజ్‌ఘర్ వద్ద ఆదివారం భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ

# బాలరాముడదిగో!

≫లోనే ప్రతిష్ఠ జరుగుతుంది. భక్తజనం నేల నలుచెరగులనుంచి రావడంతోఇప్పుడు రామనామ జపంతో మారుమోగుతోంది. భక్తుల నడిబొడ్డిపై జైశ్రీరామ్ నినాదాలే కనిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా భక్తబృందం భజనలతో అయోధ్య నిండిపోయింది. రామనామ జపంతోపాటు భజనలు, శ్రీరాముడు సీత రామాయణం సమగ్ర కథనం వివరించేపాటలతో అయోధ్య దద్దరిల్లిపోతోంది. చరిత్రలో కనీ వినీ ఎరుగని విధంగా రామాలయ ప్రారంభోత్సవం జరుగుతోంది. కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు ఎంతోప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన అయోధ్యరామమందిరంలోకి బాలరాముడు ప్రవేశించేందుకు మార్గం సుగమమం అయింది. ప్రపంచంలోనే అతిపెద్ద మూడో హిందూ దేవాలయంగా అయోధ్య రామమందిరం రూపుదిద్దుకుంది. సుమారు 1300 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టు తొలిదశ పూర్తి అయింది. మూడు దశలుగా ఈ ఆలయ నిర్మాణం పూర్తిచేయనున్నారు. ప్రధాన మార్గం జరుపైవులా జైశ్రీరాం జెండాలు, శ్రీరాముని ఫ్లెక్సీలతో నింపివేసారు. శ్రీలంకలో రావణ వధ అనంతరం వచ్చినసీతారాములకు అయోధ్యలో అంగరంగవైభవంగా పట్టాభిషేకం జరిగిన దృశ్యాలను మొదటి అంతస్తులో ఏర్పాటుచేసారు. సీతారామ లక్ష్మణభరత శత్రుఘ్నులు ఆంజనేయుడి విగ్రహాలను రాజస్థాన్ తెల్లరాయితో నిర్మించారు. అయోధ్యకు దేశం నలుమూలలనుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. రామాలయ సందర్శనం కోసం విదేశీ యాత్రికులు, దేశంలోని ప్రముఖ పర్యాటకులందరూ వీక్షించేవిధంగా మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయానికి విమానసర్వీసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ సెలబ్రిటీలతోపాటు వివిధ రంగాల ప్రముఖులు, క్రికెట్ సెలబ్రిటీలకు ఆహ్వానాలు స్వయంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు వెళ్లి అందించడంతో వారంతా ఇప్పటికే అయోధ్యకు చేరుకున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉగ్ర కార్యకలాపాలకు దుర్భేద్యంగా అయోధ్యను తీర్చిదిద్దడంలో యుపి ప్రభుత్వం సఫలం అయింది. సుమారు 40వేలమందికిపైగా పోలీసులతో బందోబస్తును ఏర్పాటుచేసారు. స్పెషల్‌బ్యూరోలు, యుపిఎస్‌టిఎఫ్, సిఐఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్ వంటివే కాకుండా మరోపక్క కేంద్ర నిఘా ఏజెన్సీలు కూడా అయోధ్యపై దృష్టిపెట్టాయి.

**మూలవిరాట్‌గా కొత్త విగ్రహం, ఉత్సవ మూర్తిగా పాతవిగ్రహం**

దివ్య అంతస్తులో బాలరాముడు, మొదటి అంతస్తులో పట్టాభిరాముడు దర్శనం ఇస్తుండటం ఒక విశేషం అయితే దివ్య అంతస్తులోనే బాలరాముడితోపాటు పురాతన విగ్రహం కూడా దర్శనానికి ఏర్పాటుచేసారు. 1947లో రాముడి విగ్రహం వెలుగుచూసింది. గర్భగుడి వెంటనే సమీపంలోనే ఉంచి పూజలుచేస్తున్నారు. ఆలయప్రాంగణంలోని తాత్కాలిక మందిరంలో బాలరాముడు పూజలందుకుంటున్నాడు. కొత్తవిగ్రహం ప్రాణప్రతిష్ఠకు సిద్ధంచేసిన తరుణంలో పాతవిగ్రహాన్ని కూడా దివ్య అంతస్తులో బాలరాముడి విగ్రహం ముందే పాతవిగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించనున్నారు. 30 అడుగుల దూరంనుంచి భక్తులు స్వామిని దర్శించుకోవచ్చు. దశాబ్దాలుగాపూజలందుకుంటున్న పాతవిగ్రహాన్ని కూడా గర్భాలయంలోనే ప్రతిష్ఠించాలని నిర్ణయించారు. కొత్తవిగ్రహాన్ని మూల విరాట్‌గాను, పాతవిగ్రహాన్ని ఉత్సవమూర్తిగాను మారుస్తున్నారు. ప్రత్యేక పూజాదికాలకోసం ఉత్సవ విగ్రహం వివిధప్రాంతాలకు సైతం వెళుతుంది. మూలవిరాట్ గర్భాలయంలోనే స్థిరంగా ఉంటుంది. ఆదివిధంగా 15 అడుగుల ఎత్తు 20 అడుగుల పొడవుతో జటాయువు కంచు విగ్రహాన్ని కూడా రూపొందించారు. అక్కడి కుబేర్‌టీలాపై ప్రతిష్ఠించే విగ్రహం మూలామూర్తిపైవు ధ్యానముద్రలోఉన్న ఉండేలా ప్రముఖ శిల్పి పద్మభూషణ్‌రామ్ సుతార్ సిద్ధంచేసారు. దక్షిణాది శైలిలో కాకుండా ఉత్తరాది శైలి అంటే నాగరశైలిలో రూపొందిస్తున్నారు. ఆలయ ప్రవేశం వద్ద భారీ ఎత్తున గాలిగోపురం నిర్మించేదుకు నిర్ణయించారు. దేశ నలుమూలలనుంచి ఇటుకలను పంపించారు. నాలుగు లక్షలగ్రామాలనుంచి నాలుగు న్నర లక్షల ఇటుకలు అయోధ్యకు చేరాయి. ఆలయాన్ని పూర్తి రాతికట్టడంగానిర్మిస్తున్నందున ఇటుకల వాడకం సాధ్యం కాలేదు. అయితే వాటిని ఆలయ పునాదుల్లో వినియోగించింది. ఇప్పుడు ఈ ఇటుకలన్ని ఆలయ పునాదిలో శాశ్వతంగా నిలుస్తాయి. అలాగే 60 కిలోల బంగారంతో తలుపులకు బంగారు తాపడంచేస్తున్నారు. అన్ని తలుపులకు కలిపి 60 కిలోల బంగారం వినియోగిస్తున్నారు. తలుపులపై ఉన్న నగిషీల తరహాలోనే బంగారు తాపడంపైనా సిద్ధంచేస్తారు.

**ఆరంభం అయిన వేడుకలు**

బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈనెల 16 నుంచే మొదలయ్యాయి..హోమాలు, జపాలు ఇతరప్రధాన క్రతువులతోపాటు బాలరాముడి విగ్రహానికి శోభాయాత్ర నిర్వహిస్తారు. తెల్లవారుజామునే సరయూనదిలో విగ్రహానికి స్నానం చేయించి నేత్రపర్వంగాశోభాయాత్రతో పట్టణానికి తరలిస్తారు. అక్కడ అతిపురాతన ఆలయాల సందర్శన తర్వాత గర్భాలయంలోప్రాణప్రతిష్ఠకు తరలిస్తారు. అప్పటివరకూ విగ్రహ నేత్రాలను కప్పి ఉంచుతారు. బాలరాముడు అప్పట్లో అయోధ్యలో స్నానపానాదులుచేస్తూ సంచరించిన తరహాలోనే ఈ వేడుక నిర్వహిస్తున్నారు.



రిపబ్లిక్‌డే వేడుకలకోసం ఢిల్లీలో ఆదివారం రిహార్సల్ జరుపుతున్న జవాన్లు

# సర్కార్ విఫలం

≫ప్రయోజనాలను తాకట్టుపెట్టారన్నారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు రావడంతో పాటు పన్ను రాయితీలు లభిస్తాయన్నారు.యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. దాన్ని తీసుకుని రావడంలో పాలకులు విఫలమయ్యారన్నారు.హోదా కోసం చంద్రబాబు ఎప్పుడైనా ఉద్యమం చేసారా?, ఉద్యమించే వాళ్లను జైల్లో పెట్టారన్నారు.జగన్ ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ప్రత్యేక హోదా కోసం నిరాహారదీక్షలు కూడా చేసారు.సిఎం అయిన తరువాత జగన్ ఒక్కసారైనా నిజమైన ఉద్యమం చేసారా అన్నారు. రాజధాని అమరావతిని చంద్ర బాబు పూర్తి చేయలేదు.జగన్ మూడు రాజధా నులని చెప్పి ఒక్కటీ చేయలేదన్నారు. రాజధాని ఏదంటే ఇప్పుడు ఏమీ అర్థంకాని పరిస్థితి. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలోనే పోలవరం ప్రాజెక్టు కడి,ఎడమ కాల్వల పనులు పూర్తి అయ్యాయి,చంద్రబాబు వచ్చి చేసిందేమీటి? ఇప్పటి ప్రభుత్వం ఏమీ చేస్తుందన్నారు.అప్పులేని రైతు ఉన్నాడా.రైతులు ఆత్మహత్యలు చేసుకుం టుంటే ఎవ్వరు పట్టించుకునే వారేవ్వరని అన్నారు. విదేశాల్లోని నల్లధనం తీసుకుని వస్తామన్న భారతీయ జనతా పార్టీ హామీ ఏమైందన్నారు.22 మంది వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీలు,ముగ్గురు తెలుగు దేశం పార్టీ ఎంపీలు కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ చేతుల్లో ఉన్నారన్నారు.ఆ పార్టీ ఏం చెబితే అది చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రం ఏర్పడేనాటికి ఉన్న అప్పు రూ.లక్షకోట్లు,చంద్రబాబు రూ.రెండు లక్షల కోట్లు చేస్తే, ప్రస్తుతం సీఎం జగన్ ప్రభుత్వం భారీగానే అప్పులు చేసిందన్నారు. కార్పోరేషన్ రుణాలు ఇతర బకాయిలన్ని కలిపితే రూ.10లక్షల కోట్లు అప్పుల భారం రాష్ట్రంపై ఉందన్నారు.ఇంత అప్పు చేసినా రాష్ట్ర అభివృద్ధి జరిగిందా? అని భూతద్దంలో వెతికినా కనిపించ న్నారు. రాష్ట్రానికి రాజధాని ఉందా? విజయ వాడలో కనీసం ఒక మెట్రో అయినా ఉందా?ఈ పదేళ్లలో కనీసం 10 పరిశ్రమ వచ్చాయా? రోడ్లు వేసుకోవడానికి కూడా నిధుల్లేని పరిస్థితి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి కుదా జీతాలు ఇవ్వలేని పరిస్థితి అన్నారు.దేనికి డబ్బుల్లేదు, అభివృద్ధి జరుగడం లేదు,దళితులపై దాడులు మాత్రం పెరిగాయి,ఎక్కడ చూసినా ఇసుక అక్రమ తవ్వకాలు,దోపిడి జరుగుతున్నాయన్నారు.అధికార పార్టీయే కాదు,విపక్షం అక్రమాలు చేస్తుందన్నారు. దేశంలో భారతీయ జనతాపార్టీ లౌకిక రాజ్యం ఉనికి లేకుండా చేస్తోందన్నారు.రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్న తన తండ్రి ఆశయాన్ని నేరవేరుస్తామన్నారు.అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను స్వీకరించిన షర్మిల ప్రయాణిస్తున్న కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకు న్నారు. ఎనికేపాడు దగ్గర కాంగ్రెస్ పార్టీ ర్యాలీగా వెళ్తున్న వాహనాలను దారి మళ్లించారు.దాదాపు 20 నిమిషాల పాటు రోడ్డు మీదనే షర్మిల కారును పోలీసులు నిలిపివేసారు.దీంతో తమ పార్టీ వాహనాలను డైవర్ట్ చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ నేతలు గిడుగు రుద్రరాజు,సుంకర పద్మశ్రీతో పాటు,పలువురు కార్యకర్తలు రోడ్డు మీద బైఠాయించి ఆందోళన వ్యక్తం చేసారు.ఈ సంగతి తెలిసి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బందరు-విజయవాడ రోడ్డుపై రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో నిరంకుశ పాలన నడుస్తుం దని షర్మిల తీవ్ర ఆరోపణలు చేసారు.చివరికి కాన్వాయ్ ముందుకు సాగింది.ఈ పరిణామాల నడుమ ఆంధ్రరత్నభవన్‌కు షర్మిల చేరుకున్నారు. పిసిసి చైర్మన్ బాధ్యతలను స్వీకరించి పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ నెల 24 నుంచి రాష్ట్ర పర్యటనను ఇచ్ఛాపురం నుంచి ప్రారంభిం చాలని నిర్ణయించారు.

# సముద్ర తీరంలో
# ప్రధాని మోడీ ప్రాణాయామం

**చెన్నై, జనవరి 21:** రామసేతు వద్ద ప్రధాని నరేంద్ర మోడీప్రాణాయామం చేసారు. సముద్ర నీటితో ప్రార్థనలు చేసారు. తీరంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయణంతో సంబంధం ఉన్న తమిళనాడులోని అరిచల్మునై జిల్లాలో ప్రధానిమోడీ పర్యటించారు. రాత్రి రామేశ్వరంలో బసచేసిన మోడీ రామసేతు నిర్మించిన ప్రదేశంగా పేరుపొందిన అరిచల్మునైకి వెళ్లారు. రామాయణంతో సంబంధం ఉన్న ప్రదేశాలను మూడురోజుల పర్యటనలోప్రధానిమోడీ ముగించారు. చెన్నైలో ఖేలో ఇండియా ప్రారం భించిన తర్వాత శ్రీరంగంలోని రంగనాథస్వామి, రామేశ్వరంలోని అరుల్మిగు రామనాథస్వామి ఆల యాలు సందర్శించారు. అయోధ్య రామమందిరంలో జనవరి 22న బాల రాముని ప్రాణప్రతిష్ఠ జరగనుంది. ఇందు కోసంప్రధానిమోడీ 11రోజులపాటు అనుష్ఠానం కూడా నిర్వహించారు. సుమారు ఏనిమిదివేల మందికిపైగా వస్తున్న విశిష్ట అతిథులతోపాటు లక్ష లాదిగా భక్తులు కూడా అయోధ్యకు పోటెత్తు తున్నారు. ప్రత్యేకించి రామాయణ కాలం నాటి రామ్‌సేతు ప్రాంతంలో ప్రధాని పూజలుచేసి ప్రత్యేక ప్రార్థనలుచేసారు. అక్కడే సముద్ర తీరంలో ప్రాణాయామం చేసారు.

# జనసేనలో చేరుతున్నా
## - మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** తీవ్ర అవమానాలను తట్టుకోలేకనే వైఎస్ఆర్సీపీకి రాజీనామా చేసానని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పష్టం చేసారు.ఇప్పటికే పవన్ కళ్యాణ్‌ను కలిసానన్నారు. త్వరలోనే జనసేన పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఆదివారం కృష్ణా జిల్లా మోపిదేవిలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామిని దర్శిం చుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్‌తో జరిపిన రెండు గంటల పాటు చర్చలుజరిపానన్నారు.రాష్ట్ర అభివృద్ధి పోలవరం ప్రాజెక్టు సహా అన్ని అంశాలపై ఆయనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు.పవన్ నాయకత్వంలో పని చేయాలని నిర్ణయించుకున్నాను, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు అంకితం చేయడమే తన ధ్యేయం అన్నార.మచిలీపట్నం,అవనిగడ్డ ఎప్పుడు నా గుండెల్లో చిరస్థాయిగా ఉంటాయని తెలిపారు.

# పరిహారం

≫సంప్రదింపులు జరుపుతారు.ఇరువర్గాల వారికి ఆమోదయోగ్యమైన ధరను ప్రకటిస్తారు.అయితే ఎసైన్డ్ భూముల విషయంలో ఇలాంటి అవకాశం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఇక రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సాగు భూములపై 20 ఏళ్లు,ఇంటి స్థలాలపై పదేళ్ల అనంతరం యాజమాన్య హక్కులు లభించే వారి జాబితాల్ని మండల తహసీల్దార్ ప్రకటిస్తారు.అభ్యంతరాలు స్వీకరించాక తుది జాబితాల్ని ప్రభుత్వం నిర్దేశిం చిన ఫాం-6,ఫాం-7 ద్వారా జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తారు.ఆయన ఆమోదించిన అనంతరం భూ ముల్ని జిల్లా నిషిద్ధ జాబితా(22ఏ) నుంచి తప్పిస్తారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:21/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 293296
2nd Prize Rs.7000/- 26506
3rd Prize Rs.3500/-
14318 15641 42494 58372 66730
68201 70228 78245 81623 98590
4th Prize Rs.200/-
1727 1957 5048 5637 6509 7735 8570
9028 9584 9783
5th Prize Rs.100/-
0020 0274 2415 2573 3290 4098 7867
7996 8193 8670
6th Prize Rs.50/-
0004 1408 3138 4324 5842 7049 8519
0072 1449 3177 4343 5852 7070 8908
0108 1621 3375 4346 6393 7267 8997
0114 1717 3465 4362 6468 7273 9046
0151 1968 3518 4363 6526 7411 9235
0168 2020 3577 4467 6631 7642 9551
0204 2043 3578 4496 6636 7649 9851
0304 2055 3598 4508 6773 7894 9877
0512 2216 3857 4558 6783 7933 9935
0819 2371 3869 4578 6830 8024 9948
0972 2462 3883 4829 6846 8153
1072 2748 4047 5158 6897 8178
1128 2765 4186 5315 6954 8331
1159 2832 4201 5742 6971 8344
1345 2906 4293 5776 7045 8486

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 632558
2nd Prize Rs.7000/- 80055
3rd Prize Rs.3500/-
15006 22265 30662 38954 55532
60653 63696 76642 76871 84260
4th Prize Rs.200/-
1409 1624 2767 4704 5908 7826 8520
8620 9459 9725
5th Prize Rs.100/-
0800 0836 3093 3207 4871 5183 6087
6371 7621 7944
6th Prize Rs.50/-
0160 1945 2747 4153 5445 7127 8960
0216 2034 2877 4220 5641 7143 9001
0223 2051 2929 4279 5738 7159 9223
0260 2096 3065 4357 5844 7254 9288
0324 2098 3088 4432 5856 7406 9387
0582 2176 3091 4571 6089 7425 9423
1214 2217 3130 4691 6152 7606 9531
1273 2225 3261 4694 6181 7669 9591
1296 2292 3308 4720 6582 7784 9831
1350 2418 3390 4823 6590 8103 9836
1489 2521 3627 4892 6647 8424
1535 2539 3663 4930 6940 8468
1547 2612 3837 4964 6957 8587
1755 2718 3872 5034 7052 8693
1937 2739 3920 5258 7068 8764

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:21/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 378203
2nd Prize Rs.7000/- 27825
3rd Prize Rs.3500/-
10201 18466 20420 29047 40594
44700 60975 75670 87974 90775
4th Prize Rs.200/-
0247 1663 2087 2517 2652 2907 4147
4614 6622 8207
5th Prize Rs.100/-
1661 2665 6852 7367 7875 7973 7989
8823 9533 9823
6th Prize Rs.50/-
0198 1831 3487 5004 6673 8037 9230
0352 2121 3503 5204 6750 8233 9307
0481 2235 3684 5298 6779 8273 9312
0499 2332 3851 5329 7024 8307 9538
0560 2394 3940 5397 7058 8605 9544
0621 2436 3954 5478 7268 8636 9596
0653 2545 4048 5549 7285 8730 9773
0833 2603 4615 5805 7311 8777 9812
0883 2613 4642 5839 7338 8804 9846
1005 2664 4685 5840 7410 8828 9890
1011 2700 4730 5893 7427 9013
1126 2947 4778 5985 7817 9017
1185 3121 4824 6086 7871 9026
1404 3304 4875 6503 7978 9039
1567 3458 4963 6551 8035 9135

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 776575
2nd Prize Rs.7000/- 13126
3rd Prize Rs.3500/-
07282 08616 10273 18844 32197
41067 60196 69127 74086 78286
4th Prize Rs.200/-
0451 1616 2006 2392 5352 6213 6986
7210 7501 8187
5th Prize Rs.100/-
0814 1907 2298 2326 2700 3114 4600
6632 9025 9915
6th Prize Rs.50/-
0133 1332 2684 4246 6053 7534 9087
0191 1426 2718 4456 6124 7605 9260
0258 1485 2916 4526 6157 7614 9319
0298 1747 3104 4690 6400 7786 9433
0394 1749 3218 4819 6555 7835 9458
0447 1861 3222 4905 6566 7910 9540
0455 2032 3306 5019 6580 8042 9591
0738 2050 3345 5209 6760 8159 9646
0818 2084 3420 5466 6823 8184 9701
0974 2183 3700 5478 6826 8254 9805
0976 2365 3823 5666 6875 8335
1050 2433 3915 5716 6929 8481
1051 2565 3918 5794 6956 8677
1152 2573 3962 5940 6984 8820
1282 2631 4139 5994 7148 8934

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:21/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 951104
2nd Prize Rs.7000/- 54143
3rd Prize Rs.3500/-
08958 19199 31480 49993 53444
67985 69445 78376 91163 92524
4th Prize Rs.200/-
1128 1145 2782 3580 4467 4568 6633
7447 7945 9335
5th Prize Rs.100/-
0854 2728 3809 4134 5588 7034 7429
7596 8186 9433
6th Prize Rs.50/-
0069 1674 3050 4934 6138 7538 8825
0209 1806 3134 4999 6167 7547 8834
0328 1920 3162 5059 6202 7735 9250
0335 2056 3252 5238 6487 7760 9298
0591 2091 3352 5328 6593 7792 9330
0650 2243 3620 5367 6763 7802 9383
0757 2384 3702 5617 6960 7874 9529
0853 2392 3902 5660 7040 7920 9650
0855 2422 3936 5684 7191 7925 9704
0937 2523 4021 5718 7217 8002 9878
1135 2625 4030 5766 7243 8429
1267 2812 4069 5906 7276 8438
1342 2871 4254 5950 7399 8579
1357 2933 4588 6005 7423 8591
1579 3045 4791 6048 7503 8745

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 139930
2nd Prize Rs.7000/- 21300
3rd Prize Rs.3500/-
04732 34414 35935 51099 59534
80096 82842 86777 92412 96320
4th Prize Rs.200/-
0737 0738 2349 3026 3342 3829 4461
4900 7988 8765
5th Prize Rs.100/-
0516 0801 0872 0893 1427 3518 3877
7798 8650 9954
6th Prize Rs.50/-
0139 1475 2777 4906 6783 8330 9255
0203 1576 2823 4948 6815 8434 9277
0444 1644 3316 4989 7006 8469 9364
0697 1781 3350 5340 7126 8480 9437
0712 1790 3385 5353 7175 8550 9506
0722 2137 3654 5409 7232 8606 9512
0762 2227 3920 5423 7422 8664 9572
0871 2253 4121 5536 7518 8755 9696
0916 2288 4330 5714 7843 8954 9735
0975 2291 4391 5775 7844 8994 9849
0978 2315 4454 5899 8066 9020
0979 2343 4462 6023 8125 9047
1064 2482 4494 6184 8223 9120
1358 2565 4661 6253 8244 9178
1446 2730 4784 6629 8250 9192

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:21/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 415349
2nd Prize Rs.7000/- 85562
3rd Prize Rs.3500/-
00671 11429 16679 23621 27590
28126 30408 50739 66790 76688
4th Prize Rs.200/-
0381 0448 0879 2962 5394 6466 8006
8282 8732 9916
5th Prize Rs.100/-
0803 2686 3532 4142 6053 6689 7180
7213 8375 8643
6th Prize Rs.50/-
0173 1034 2134 3546 6304 7688 8951
0188 1040 2227 3623 6488 7968 8992
0190 1208 2296 3919 6492 7999 9074
0200 1370 2355 4280 6512 8028 9191
0384 1484 2511 4453 6606 8056 9218
0442 1571 2512 4515 6718 8075 9321
0477 1585 2556 4879 6723 8090 9573
0506 1610 2587 4981 6796 8217 9624
0563 1730 2594 5017 6802 8285 9840
0668 1810 2627 5100 6809 8386 9888
0692 1820 2724 5117 6859 8387
0809 1839 2926 5302 6873 8393
0861 1897 2991 5325 7019 8435
0899 1929 3387 5417 7033 8780
0905 2065 3405 5445 7599 8936

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 574359
2nd Prize Rs.7000/- 29337
3rd Prize Rs.3500/-
13736 17983 23998 33627 36594
38556 44809 48826 90469 97852
4th Prize Rs.200/-
0407 0477 2879 4989 6288 6617 7854
9257 9534 9973
5th Prize Rs.100/-
1066 1875 1904 4404 7150 7202 7261
8260 9115 9940
6th Prize Rs.50/-
0013 1978 3846 5657 6843 8036 9446
0082 2363 3913 5728 7001 8104 9527
0145 2556 3936 5771 7007 8111 9596
0163 2558 3971 5885 7031 8372 9735
0237 2628 4632 5888 7059 8460 9772
0365 2638 4696 5892 7088 8842 9789
0636 2642 4733 5906 7113 8860 9853
0701 2680 4874 6238 7199 8883 9933
0875 2723 4916 6314 7361 8897 9951
1494 2748 4976 6437 7384 8906 9972
1649 2961 5225 6458 7757 9031
1701 3261 5228 6484 7798 9167
1742 3489 5364 6667 7875 9268
1846 3648 5526 6677 7958 9376
1895 3688 5587 6836 7975 9387

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:21/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 823551
2nd Prize Rs.7000/- 43487
3rd Prize Rs.3500/-
06140 10214 20586 24159 30521
35932 42712 55741 73944 98463
4th Prize Rs.200/-
0676 1449 2282 3076 6239 6538 6935
7757 7947 9681
5th Prize Rs.100/-
0771 1288 1698 2540 3959 5670 6288
7613 7748 9531
6th Prize Rs.50/-
0127 1306 3113 4416 5674 6915 8930
0235 1542 3307 4421 5744 7098 8949
0265 1600 3350 4651 5786 7313 9004
0343 1689 3713 4675 5827 7356 9068
0484 2222 3740 4688 5842 7400 9184
0535 2240 3837 4864 6064 7472 9422
0568 2429 3839 4987 6110 7574 9575
0575 2457 3919 5068 6349 7662 9654
0615 2472 4083 5082 6357 7872 9742
0906 2609 4085 5277 6380 7962 9760
0979 2835 4172 5352 6587 8172
0996 2851 4183 5386 6673 8253
1071 2877 4263 5435 6693 8572
1148 2985 4284 5554 6695 8784
1241 3109 4363 5588 6862 8889

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 536504
2nd Prize Rs.7000/- 74914
3rd Prize Rs.3500/-
03676 04361 06700 08341 17153
23226 43542 61937 62384 90141
4th Prize Rs.200/-
2430 3136 4059 5815 6606 7388 7882
8069 8547 9979
5th Prize Rs.100/-
0954 1299 4131 4502 4774 6663 6738
8001 9070 9753
6th Prize Rs.50/-
0076 1176 2420 3707 5209 6759 8747
0099 1439 2527 3959 5417 7029 8808
0194 1533 2619 3986 5426 7121 9373
0302 1541 2633 4158 5496 7156 9503
0404 1732 2826 4196 5668 7238 9545
0433 1800 2838 4416 5848 7279 9629
0502 1870 2872 4478 6011 7485 9688
0514 1956 2945 4496 6019 7563 9721
0566 1972 2995 4554 6034 7690 9784
0606 2097 3097 4566 6265 8086 9940
0627 2114 3274 4605 6365 8133
0724 2130 3376 4614 6425 8217
0789 2330 3463 4889 6617 8273
0945 2365 3465 5045 6728 8348
1139 2381 3507 5089 6735 8447

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:21/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 742815
2nd Prize Rs.7000/- 97525
3rd Prize Rs.3500/-
18761 29533 31119 42143 53335
53526 64424 64725 75925 86685
4th Prize Rs.200/-
1225 1712 3361 3689 5414 7357 7577
8193 8803 9880
5th Prize Rs.100/-
0075 0682 4105 5826 6149 6240 6701
7931 8257 9325
6th Prize Rs.50/-
0094 1904 3399 4945 6869 7923 9218
0169 2239 3486 5043 6876 8064 9410
0316 2242 3588 5050 6941 8363 9571
0330 2273 4000 5213 7012 8457 9588
0431 2436 4013 5313 7077 8475 9654
0652 2527 4088 5518 7150 8499 9724
0758 2550 4102 5618 7232 8505 9806
0957 2652 4152 5673 7278 8526 9821
0989 2745 4169 5731 7379 8530 9897
1104 2757 4180 5732 7554 8630 9903
1291 2781 4222 5738 7629 8647
1340 2885 4247 6570 7737 8763
1468 2892 4509 6665 7798 8765
1507 3271 4630 6697 7825 8922
1608 3308 4707 6810 7877 9062

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 139705
2nd Prize Rs.7000/- 63844
3rd Prize Rs.3500/-
17333 28308 39465 39814 41794
52689 63537 74803 85749 96531
4th Prize Rs.200/-
0675 1385 1432 2521 2530 2985 3386
4981 6448 7919
5th Prize Rs.100/-
0794 1610 1664 2292 2293 2515 3557
4253 4788 6880
6th Prize Rs.50/-
0010 1768 3034 4463 6144 7501 8924
0063 1785 3228 4470 6169 7619 9302
0408 1836 3414 4489 6193 7669 9340
0412 1950 3512 4533 6374 7694 9341
0437 1980 3564 4682 6489 7718 9362
0587 2037 3571 4943 6700 7746 9525
0872 2331 3943 4988 6702 7963 9646
0925 2386 3964 4993 6921 8060 9653
0955 2408 3975 5100 7004 8112 9724
1030 2563 3992 5142 7017 8132 9795
1183 2565 4161 5318 7071 8392
1245 2629 4291 5402 7164 8413
1559 2670 4298 5646 7167 8438
1618 2676 4309 5966 7312 8466
1685 2969 4420 6120 7354 8579

# కార్పొరేట్ వసతులు

≫ చదువు మాత్రమే సామాజిక రుగ్మతలను,అసమానతలను తొలిగిస్తుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నార నాడు,నేడు మొదటి విడుతలో రూ.4000కోట్లకు పైగా వ్యయంతో ఇంచుమించు 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసా మన్నారు. ప్రభుత్వ బడులన్ని ఇప్పుడు కార్పోరేట్ పాఠశాలకు మించిన మౌలిక వసతులు కలిగివున్నా యన్నారు.పిల్లలు ఇప్పుడు తాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమని ఘనంగా చెప్పుకుంటు న్నారన్నారు.నాడు,నేడు రెండో దశ ఖర్చు అంచనా రూ.11,267కోట్లు అని తెలిపారు నాడు,నేడు కింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామ న్నారు. నాడు,నేడు పనులకు సంబంధించి సచివా లయంలో 12వేల మంది ఇంజినీర్లు, సిబ్బందికి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. స్కూల్‌ల్లో శానిటేషన్ వ్యవస్థ అత్యంత స్వచ్ఛంగా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధను చూపించాలన్నారు. నాడు-నేడు యథావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. కనీసం 21,654 తరగతి గదులు నిర్మించాల్సి ఉంటుందన్నది ప్రాథమిక అంచనా అని అధికారులు తెలిపారు,ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు ఉండే వాతావరణం కల్పించడానికే నాడు-నేడు మౌలిక వసతులను కల్పిస్తున్నామని, ఈ విషయంలో రాజీపడరాదని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు వర్క్‌బుక్ యాక్టి విటీస్ నిర్వహిస్తారు. వర్క్‌బుక్స్ ద్వారా పిల్లలకు బోధిస్తారు. వర్క్‌బుక్స్‌ను కరెక్ట్ చేసి పిల్లలకు తగిన సూచనలను అందులోనే పొందుపరుస్తారు. విద్యాకానుకలో భాగంగా స్పోర్ట్స్ షూస్.స్పోర్ట్స్ డ్రస్,మంచి నాణ్యతతో కూడి ఉండే విధంగా చూడాలన్నారు.స్కూళ్లలో చేరిన ప్రతి విద్యార్థికి డిక్షనరి తప్పని సరిగా అందివ్వాలన్నారు.పాఠ్య ప్రణాళికలో ఒక భాగంగా డిక్షనరీలో ఒక పదాన్ని తెలుగు,ఇంగ్లీషుల్లో విద్యార్థి అధ్యయనం చేసే దిశలో శిక్షణ ఇవ్వాలన్నారు.8,9,10 తరగతి విద్యార్థులు డిజిటల్ లెర్నింగ్‌కు వీలైన పరిస్థితులుండాలన్నారు.రాష్ట్రంలో ప్రతిపార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఏర్పాటు వేగవంతంగా జరగాలన్నారు. మహిళా ఉపాధ్యాయులు,విద్యార్థినీలకు కచ్చితంగా దిశ యాప్‌పై అవగాహన కల్పిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి మహిళా పోలీసుకు విద్యావ్యవస్థలలో నిర్వర్తించాల్సిన విధులుపై ప్రత్యేకం మార్గదర్శకాలు జారీ చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలల్లోను విద్యార్థు లకు మత్తుమందుల వలన కలిగే అనర్థాలు,ఇతర ప్రమాదాలపైన ఫ్యోక్సో చట్టంపైన అవగాహన కల్పిస్తామన్నారు.ఈ విద్యాసంవత్సరం నుంచి 8వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను అందిస్తామని,ఇందుకు కోసం రూ.960కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఇది రూ.200కోట్లు అదనమన్నారు. ప్రతి పాఠశాలకు విధిగా ప్రహరీ ఉండాలన్నారు. విద్యావిధానం విధి విధానాలపై ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ ఉండాలన్నారు.ఆరు కేటగిరిల్లో స్కూళ్ల ఏర్పాటు- మ్యాపింగ్, పాఠ్యంశాలవారిగా ఉపాధ్యా యులు, ఇంగ్ ్లష బోధన,డిజిటల్ లెర్నింగ్,మండలానికి రెండు జూనియర్ కళాశాల ఏర్పాటు, పాఠశాల విద్య, మనబడి నాడు, నేడు, ఫౌండేషన్ విద్యాలయాలపై సిఎం జగన్ సమీక్షలో ప్రస్తావించారు.
సిఎం జగన్ నూతన విధాన ముసాయిదాకు అనుగుణంగా రూపొందించిన పాఠ్యపుస్తకాలను, అపిట్యూడ్ టెస్టు ప్రణాళికలను పరిశీలించారు. దశలవారిగా ఏర్పాటవుతున్న స్కూళ్లకు అనుగుణంగా సబ్జెక్టుల వారిగా ఉపాధ్యా యులను పెట్టే కార్యక్రమం జూలై2024 నాటికి పూర్తి కావాలన్నారు.
ప్రతి హైస్కూల్, హైస్కూల్ ప్లస్ స్కూళ్లన్ని కుడా సిబిఎస్ఇ అఫిలియేషన్‌లో ఉండాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతరపనులకు వినియోగించ

# గవర్నర్ జస్టిస్ నజీర్‌తో ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ భేటీ

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ అహ్మద్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మర్యాద పూర్వకంగ బేటీ అయ్యారు.ఆదివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా జనవరి25వ తేదిన నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరు అభ్యర్ధించారు.2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమవుతున్న తరుణంలో రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతున్న అంశాలను పలు కార్యకలాపాలను మీనా గవర్నర్ దృష్టికి తీసుకుని వచ్చారు.ఓటర్ల తుది జాబితా విడుదలకు సంబంధించి ఎన్నికల సంఘం ప్రణాళికను వివరించారు. గవర్నర్ జస్టిస్ నజీర్‌కు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ ఓటర్ల దినోత్సవ ఆహ్వాన పత్రికను అందించారు.కార్యక్రమానికి హాజరవుతానని గవర్నర్ తెలిపారు.

# షర్మిల లక్ష్యమా?

≫ వచ్చారో అందరికి తెలుసునన్నారు.ఇదంతా చంద్రబాబు ఎత్తుగడే, చంద్రబాబు కుట్రలో చివరి అస్త్రంగా షర్మిలను ప్రయోగించారు. ఎపిలో కాంగ్రెస్ కనుమరుగైంది. టిడిపి వెంటిలేటరుపై ఉంది. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు కాంగ్రెస్‌కు వచ్చాయన్నారు. చంద్రబాబు తన హయంలో ప్రజలకు ఏం చేసారో చెప్పలేకపోతున్నారు.రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వైఎస్ జగన్ రాజీ పడరు. కేంద్రంతో సఖ్యతగా ఉండి సీఎం జగన్ రాష్ట్రానికి మేలు చేస్తున్నారన్నారు.చివరగా వైఎస్ తనయురాలిగా, వైఎస్ జగన్ చెల్లెలు షర్మిలను అభిమానిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి రా.7.52, మృగశిర తె.4.57
వ.ఉ.9.43-11.23, దు.మ.12.49-1.34
2) మ.3.04-3.49
శుభసమయం లేదు, శ్రావణ కార్తె
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు చేస్తారు.

**వృషభం :** వాక్చాతుర్యంతో ఎన్నో పనులను సానుకూల పరచుకుంటారు. దైవదర్శనం.

**మిథునం :** శారీరక రుగ్మత మానసిక కష్టానికి కారణం అవుతుంది. సెల్ఫ్‌డ్రైవింగ్ వద్దు.

**కర్కాటకం :** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**సింహం :** అకారణ కలహాలను ఆదిలోనే తుంచి వేయండి. మంచి రోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కన్య :** జీవితభాగస్వామి సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వస్తు కొనుగోలు

**తుల :** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది. రుణాలు చేస్తారు.

**వృశ్చికం :** సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. స్వల్ప ధనలాభం

**ధనుస్సు :** ఆర్థిక పురోగతి సాధించడానికి చేసే శ్రమ ఫలిస్తుంది. మద్యవర్తిత్వం వద్దు.

**మకరం :** నిష్కారణమైన విమర్శలు, అపవాదులు తప్పక పోవచ్చు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**మీనం :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారు సిపిటి తప్పనిసరిగా పాస్ కావాలి

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కారుణ్య (కాంపాసినేటివ్)నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారంతా కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్టు(సీపీటీ)లో తప్పనిసరిగా పాస్ కావాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీచేసింది. గతంలోనే అమలు తెచ్చిన ఉత్తర్వుల ప్రకారం కారుణ్యనియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారంతా సీపీటీ పాస్ కావాల్సిందేనని సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. టైపిస్టు, లోయర్ డివిజన్ టైపిస్ట్, అప్పర్ డివిజన్ టైపిస్ట్, టైపిస్ట్ కం అసిస్టెంట్ పోస్టులకు ఇంగ్లీషు, తెలుగు టైప్ రైటింగ్ పరీక్ష ఉత్తీర్ణత కలిగి ఉండాలన్న అర్హతను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. ఉద్యోగాలు పొందిన రెండేళ్లలోగా ఉద్యోగులు సీపీటీలో అర్హత సాధించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సీపీటీలో అర్హత సాధించిన తరువాతే సర్వీసును రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులో ప్రభుత్వ పేర్కొంది. ఈ నిబంధన ఎప్పటి నుంచో అమలవుతున్నా, ఇందుకు సంబంధించి తాజా ప్రభుత్వం మరొక ఉత్తర్వు జారీ చేసింది. నిజానికి ఉద్యోగ నియమకానికి ముందే ఈ పరీక్షను నిర్వహిస్తారు. సాధారణ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారికి సీపీటీ కావాల్సి ఉంటుంది. పాలనా వ్యవహారాల్లో కంప్యూటర్ వినియోగం పెరిగిన తరువాత ప్రభుత్వం ఈ అంశాన్ని తప్పని సరి చేసింది. ఈ ఉత్తర్వులను తాజాగా అన్ని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలకు, జిల్లా కలెక్టర్లుకు సమాచారం కోసం పంపించింది.

## భగవంతుని సేవకు అంకితం కావడం పూర్వజన్మ సుకృతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 21, ప్రభాతవార్త:** భగవంతుని సేవకు అంకితం కావడం పూర్వజన్మ సుకృతమని, ఆ మార్గంలో నడుస్తున్న వడిశలేరుకు చెందిన వల్లూరి సత్తిరాజును పలువురు ఆదర్శంగా తీసుకోవాలని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ భజే నారాయణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మావిరెడ్డి నెహ్రూ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు గ్రామం వల్లూరి వారి వీధిలో ఉన్న రామాల



యం వద్ద సుమారు 50 ఏళ్ళుగా నిరంతర నామ స్మరణతో, కాషాయ వస్త్రధారణతో ఆనందమయంగా జీవిస్తున్న సత్తిరాజు ఆదర్శనీయుడన్నారు. అయోధ్య రామాలయ నిర్మాణ కార్యక్రమానికి కరసేవకునిగా, ఇటుకలు ఊరేగింపులోనూ, అయోధ్య సేవలోనూ, స్థానిక రామాలయ సేవలోనూ, విశిష్టమైన చిత్తశుద్ధితో, అంకిత భావంతో, సేవలందించిన సత్తిరాజును ఈనెల 22న అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా వడిశలేరులో రామాలయం వద్ద ఘనంగా సత్కరిస్తున్నట్లు మావిరెడ్డి నెహ్రూ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక భజన మండలి సభ్యులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# దొంగ ఓట్లకు అడ్డా తిరుపతి జిల్లా

### వాటిని తొలగించాలంటూ తెలుగుయువత వినూత్న నిరసన



ఆదివారం గాంధీ విగ్రహం వద్ద కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న తెలుగుయువత నాయకులు

**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో దొంగ ఓట్లు ఇష్టానుసారంగా నమోదు చేశారని, దొంగ ఓట్లతో వైసిపి నాయకులు గెలవాలని చూస్తున్నారని తెలుగుయువత నాయకులు మండిపడ్డారు. దొంగ ఓట్లు భారీగా నమోదు చేయడం, అడ్డదారిలో గెలవాలని చూడటాన్ని నిరసిస్తూ దొంగ ఓట్లు తొలగించాలనే డిమాండ్‌తో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ నాయకుడు హేమంత్ రాయల్, రాష్ట్రఅధికారప్రతినిధి పెరుమాళ్ మధుబాబు, రాష్ట్ర కార్యదర్శి ఆర్‌పి శ్రీనివాసులు, తోటవాసు, కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, లోకేష్ రాయల్, నవీన్, నాగరాజు, యుగంధర్, సురేష్, పవన్, రూపేష్, నాగేంద్ర, సాయితో కలసి తిరుపతిలోని గాంధీవిగ్రహం వద్ద ఆదివారం ఉదయం కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు మాట్లాడుతూ దొంగ ఓట్లకు కేరాఫ్ అడ్రస్‌గా తిరుపతిజిల్లాను మార్చేశా రని, తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు కలసి 40వేలదొంగఓట్లు నమోదుచేయించారని, చంద్రగిరిలో లక్షఓట్లు నమోదు చేశారని ఆధారాలతో సహాఫిర్యాదు చేసినా పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టడంలేదని, విచారణ చేపట్టిన తరువాతే కొత్తఓటరు జాబితాను విడుదల చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తిరుపతిలో వెంకన్నను కూడా దొంగఓట్లకు వాడుకోవడంసిగ్గుచేటన్నారు. కేంద్రఎన్నికల కమిషన్ తిరుపతి, చంద్రగిరిపై ప్రత్యేకదృష్టి సారించి, దొంగ ఓట్లు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

## రాములోరి ప్రతిష్ఠ అంటే ఊరంతా పండుగే

### మేళతాళాల నడుమ ఇంటింటికి అక్షింతల పంపిణి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 21, ప్రభాతవార్త:** అయోధ్యలో రాముడి ప్రతిష్ట అంటే దేశంలోని ప్రతీ ఊరులోనూ పండుగ వాతావరణమే. సోమవారం అయోధ్య రామాలయంలో



విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో గత రెండు వారాలుగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ అయోధ్య రాములోరి అక్షింతలు ఇంటింటికి పంపిణీ పండుగ వాతావరణంలో జరుగుతుంది. అల్లవరం మండలంలోనూ దాదాపు అన్ని గ్రామాల్లోనూ అక్షింతల పంపిణీ కార్యక్రమం అంగరంగ వైభవంగా చేశారు. మండలంలోని సామంతకుర్రు గ్రామంలో అక్షింతల కళశాన్ని నెత్తిన పెట్టుకుని మేళతాళాల నడుమ గ్రామమంతా ఊరేగుతూ అక్షింతలు ఇంటింటికి పంచారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో మహిళలంతా సమిష్టిగా పాల్గొని శ్రీరామునిపై తమకున్న భక్తిని చాటుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఆలయ నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో సాకార మవ్వటం తమ తరంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవం జరుగుతుండటం ఎంతో ఆనందంగా ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. శ్రీరాముని జీవిత చరిత్ర అందరికీ ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో నడిస్తే ఎక్కడా ఏ ఇబ్బందులు రాకుండా సుఖ సంతోషాలతో జీవించవచ్చని పేర్కొన్నారు. గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు ప్రధాన పెద్దవీధి, చిన్నవీధి, గాంధీనగరం, చాకలిపాలెం ఇలా గ్రామమంతా అక్షింతలు పంచారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు గ్రామస్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజంపేటలో శోభాయమానంగా శ్రీరామ శోభాయాత్ర

**రాజంపేట అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త :** ధర్మ స్వరూపుడైన శ్రీరామచంద్రుడు ఉదయించిన అయోధ్య నగరంలో భగవాన్ బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ జరపనున్న నేపథ్యంలో రాజంపేట పట్టణంలో ఆదివారం ఉదయం శ్రీరామ భక్తసేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో రైల్వేకోడూరులోని శ్రీ వాసవిమాత వనము జమ్మిచెట్టు నుంచి ప్రారంభమైన శోభాయాత్ర పాతబస్టాండు, ఆర్ అండ్ బి బంగ్లా, ప్రభుత్వ ఆసుపత్రి, నూనెవారిపల్లెరోడ్డు, బిఎస్ఎన్ఎల్ ఆఫీసు, ఆర్ఎస్ రోడ్డు మీదుగా తిరిగి వాసవీమాత వనానికి చేరుకుంది. పాతబస్టాండులో గల శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గంటా నరహరి విచ్చేసిన భక్తాదులకు అన్న వితరణ గావించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు సుమేర్‌సింగ్ సోలంకి, రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఎఐటిఎస్ వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, తెలుగుదేశంపార్టీ బాధ్యులు బత్యాల చెంగల్‌రాయులు, చమర్తి జగన్‌మోహన్ రాజు, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు నాగోతు రమేష్‌నాయుడు, జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు కాకర్ల రాముడు, బొల్లా శ్రీనివాసులు నాయుడు, జిల్లా అధ్యక్షులు పోకల ప్రభాకర్, కార్యదర్శి రెడ్డయ్యరాజు, కోశాధికారి తుంగా వెంకటరమణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం గ్రంధే సత్యనారాయణగుప్తా, ఉపాధ్యక్షులు పబ్బిశెట్టి సుబ్రమణ్యం, తదితరులు శోభాయాత్రలో పాల్గొని సీతారాములకు పూజలు చేశారు.

పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు శ్రీ రాఘవేంద్ర, ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, సామూహిక ఆర్యవైశ్య సంస్థ ప్రతినిధులు, వివిధ దేవాలయాల ధర్మకర్తలు, సేవా సంస్థ సభ్యులు, సామూహిక ఆర్యవైశ్య వివాహ సంస్థ ప్రతినిధులు, వివిధ దేవాలయాల ధర్మకర్తలు, సేవా సంస్థల ప్రతినిధులు, విద్యా సంస్థల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఇస్కాన్, భక్తబృందం, శ్రీవారి భక్తసేవా సమితి ప్రతినిధులు, భగవాన్ గీతా సేవా సంఘం ప్రతినిధులు, సరస్వతీ విద్యామందిరం, విద్యార్థులు వివిధ భక్తబృందాలు, విశ్వహిందూ పరిషత్తు, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ ప్రతినిధులు, ఆర్యవైశ్యలు, మహిళలు, రాజస్థానీ మార్వాడి సంఘం యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శోభాయాత్ర ఆద్యంతం శ్రీరామ నామస్మరణలు, కోలాటాలు, ఆనంద్ ఆర్ట్స్, శివాజి ఆర్ట్స్ వారి కర్రసాము, భక్తబృంద హరినామ సంకీర్తనలు, గోవిందనామ స్మరణలు, జానపద గేయాలు, భక్తి గీతాలతో అత్యంత వైభవంగా జరిగింది.

## లోక సంక్షేమార్థం సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, జనవరి 21, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ సూర్యోపాసనను పండితులు నిర్వహించారు. సూర్యనమస్కారాలతో ప్రారంభమై, అరుణ పారాయణ, ద్వాదశ సూర్యోపాసన, ఆదిత్య హృదయం పఠిస్తూ దినకరుని పూజించారు.

**నిత్య అన్నదాన విరాళం:** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు కడప జిల్లా యర్రగుంట్ల మహాత్మానగర్‌కు చెందిన సుధామల వెంకటరెడ్డి, వరలక్ష్మి'లు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్యకు రూ.1,00,116/-లు విరాళముగా అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు. అలాగే నిత్య ఆర్జిత సేవల్లో యథావిధిగా నిర్వర్తించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నిత్య ఆర్జిత సేవల్లో భక్తులు విరివిగా పాల్గొన్నారు. అలాగే ధర్మపదం వేదికపై నృత్య ఆచార్య శ్రీ భాగవతుల శ్రీనివాస్ శర్మ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించారు. వీరిని ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు అభినందించి ప్రోత్సహించారు.



ధర్మపదం వేదికపై నృత్యకళాకారులను అభినందిస్తున్న పాలక మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు

# నేడు కొత్త డిఆర్ఎం బాధ్యతల స్వీకరణ

**బెంగళూరు కంటోన్‌మెంట్- విజయవాడ- బెంగళూరు కంటోన్‌మెంట్ పాసింజర్ రైళ్లను తక్షణం పునరుద్ధరించాలి**

**-అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను అదనపు స్లీపర్, జనరల్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేయాలి -స్వాగతం పలుకుతున్న సమస్యలు**

**గుంతకల్లు రైల్వే, జనవరి 21 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ కొత్త డిఆర్ఎంగా నియమితులైన వినీత్ సింగ్ నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ముం దున్న పరిష్కరించ వలసిన అనేక సమస్యలు ఆయన రాకకై ఎదురు చూస్తున్నాయి. డివిజన్ లోని గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో గుంతకల్లు- మల్లప్పగేట్‌ల మధ్య నూతన రైలు మార్గం మీదుగా ఇప్పటికే పలు రైళ్లను నడుపుతున్నారు. ముఖ్యంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం అమరావతి రాజధాని అయ్యాక, విజయవాడ వెళ్లేప్రయాణికుల సంఖ్య గతంలో కంటే అధి కంగా పెరిగింది. దీంతో ఈ మార్గంలో తగినన్ని రైళ్లులేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. రిజర్వేషన్‌లు చేసుకున్నా కూడా ఫలితం శూన్యం. దీనికి పరిష్కారం, కోవిడ్-19 మహమ్మారితో రద్దు చేసిన బెం గళూరు కంటోన్‌మెంట్- విజయవాడ- బెంగళూరు కంటోన్‌మెంట్‌ల మధ్య తిరిగిన నెంబర్ 57333/34 పాసింజర్ రైలు సర్వీసులను తక్షణం పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే హుబ్లీ-విజయవాడ-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 12 నుంచి నర్సాపూర్ వరకు పొడిగించారు. అసలే చాలీచాలని బోగీలతో నెట్టుకొస్తున్న అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికులకు మూలిగే నక్క మీద తాటి పండు పడిన చందంగా తయారైంది. గతంలో గేజ్ మార్పిడికి ముందు అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు గుంతకల్లులో ఫస్ట్ క్లాస్ బోగీ ఒకటి, రెండు స్లీపర్, రెండు జనరల్ బోగీలతోపాటు, మరో ఎస్ఎల్ఆర్ బోగీలను జత చేసేవారు. ప్రస్తుతం ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలుకు గుంతకల్లు- నర్సాపూర్-గుంతకల్లు మధ్య అదనంగా మరో 05 స్లీపర్, జనరల్ క్లాస్ బోగీలను జత చేసి నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. తద్వారా వినియోగదారులతోపాటు రైల్వే శాఖకు రెవెన్యూ లభిస్తుంది. గుంతకల్లు పట్టణం మీదు గా నిత్యం రాకపోకలు సాగించే రైళ్లను భారీగా గుత్తి-పెండేకల్లు రైలు మార్గం మీదుగా మళ్లించడంతో గుంతకల్లులో రైళ్ల సంఖ్య గణ నీయంగా తగ్గిపోయింది. దీంతో ప్రజలు, ప్రయాణికుల, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో గుత్తి-రేణిగుంట, గుత్తి-ధర్మవరం వైపు వెళ్లే రైళ్లను గుత్తి-పెండేకల్లు మీదుగా మళ్లించిన రైళ్లను గుంతకల్లు డివిజనల్ కేంద్రం మీదుగా మళ్లించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**రైల్వే ఆసుపత్రి సమస్యలు ...**

స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో నెలకొన్న అనేక సమస్యలు రైల్వే కుటుంబాలకు తీవ్రంగా వేదిస్తున్నాయి. సిబ్బంది కొరతతో ఇటు ఆసుపత్రి వర్గాలు, రైల్వే కుటుం బాలు అనేక సమస్యలతో బాధపడు తున్నారు. ముఖ్యంగా గ్యాస్ట్రోంట్రాలజిస్టు, జనరల్ సర్జన్, కార్డియాలజిస్టు, న్యూరాలజిస్టు, పాంథాలజిస్టు, పల్మనాలజిస్టు, రేడియాలజిస్టు వంటి విభాగా లకు పర్మినెంట్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది తగినంతగా లేకపోవడంతో అనంత పురం, కర్నూలు కార్పొరేట్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. కోట్లాది రూపాయల బడ్జెట్ గల ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్, గుండె జబ్బుల నిర్ధారణకు సంబంధించిన 2 డిఇకో, సిటి స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ లాంటి యంత్ర పరికరాలు కూడా ఆసుపత్రిలో లేకనే పోవడంతో రోగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గత ఏడాది స్థానిక రైల్వే ఆసుపత్రి వర్గాల పూర్తి నిర్లక్ష్యం కారణంగా అనేక దుస్సంఘటనలు జరిగిన విషయం పాఠకులకు విధితమే. గుం తకల్లు రైల్వే జంక్షన్‌లో వివిధ ప్రాంతాల నుంచి నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు ముఖ్యంగా వృద్దులు, హృద్రోగ పేషంట్లు, గర్భిణీ స్త్రీలు, రిటైరింగ్ రూంలకు వెళ్లేందుకు లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఒకటవ నెంబర్ ప్లాట్ ఫాంలో పనిచేస్తున్న లిఫ్ట్ ఎలాగో ఉంది. ఈ లిఫ్ట్ నుంచి రిటైరింగ్ వెళ్లేందుకు 25 మీటర్ల పాథ్‌వే నిర్మిస్తే సమస్య పరిష్కారం అయిపోతుంది. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించవలసిన బాధ్యత వినీత్ సింగ్‌పై ఉంది.

# తిరుమల సమాచారం

## అయోధ్య రామయ్యసేవలో వెంకన్న ప్రథమసేవకుడు

### సాంప్రదాయదుస్తుల్లో ఆలయ సందర్శన



**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** మరో హిందూపుణ్యక్షేత్రం అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రారంభోత్సవానికి కొన్నిగంటల ముందు తిరుమలతిరుపతిదేవస్థానం ప్రథమసేవకుడు భూమన కరుణాకర్‌రెడ్డి అయోధ్యకు చేరుకు న్నారు. అక్కడ ఆయన ఎర్రటి దుస్తులు ధరించి నుదుటిన శ్రీరామనామం, నామాలతో సాంప్రదా యబద్దంగా అయోధ్య ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. శ్రీరామమందిరం వద్దకు చేరుకున్న ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డికి రామమందిర ట్రస్టు ప్రతినిధి సాధ్వీరితంబరి సాదర స్వాగతం పలికారు. నేడు అయోధ్యలో జరిగే బాలరాముని విగ్రహప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనను న్నారు. ఆదివారం రామమందిరంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. కలియు గంలో తిరుమలలో స్వయంభువుగా శ్రీవేంకటే శ్వరస్వామి వెలిశారని, త్రేతాయుగంలో శ్రీరామ చంద్రమూర్తి శ్రీవేంకటేశ్వరస్వామి అని పేర్కొన్నారు. టిటిడి ఛైర్మన్‌గా ఉన్న తనకు రామ మందిరం ప్రారంభోత్సవంలో పాల్గొనే అదృష్టం దక్కడం పూర్వజన్మసుకృతమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి సహకరించినవారికి, ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొంటున్న భక్తులందరికీ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని ప్రార్థించారు. రామాలయం భక్తజనంతో విరాజిల్లాలని కరుణాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. నేటి ఉదయం జరిగే రామమందిరం ప్రారంభోత్సవంలో పాల్గొ నేందుకు వచ్చే భక్తులకు ఇప్పటికే టిటిడి తయారు చేయించిన 25 గ్రాముల లక్ష లడ్డూ లను స్వయంగా ఆయన ట్రస్టు ప్రతినిధులకు అందజేశారు.

## భక్తిసాగరంలో అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** లోక కల్యాణంకోసం శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం 6వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు నిరవధికంగా సాగిన ఈ కార్యక్రమంలో అయోధ్యకాండలోని 18వ సర్గనుండి 21వ సర్గ వరకు నాలుగుసర్గాల్లో 199 శ్లోకాలు, యోగ వాశిష్టం, ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 224 శ్లోకాలను పారా యణం చేశారు. ధర్మగిరి వేదపాఠశాల పండితులు డాక్టర్ కె.రామానుజాచార్యులు, అనంత గోపాలకృష్ణ, డాక్టర్ మారుతి శ్లోకపారాయణం చేశారు. అఖండ పారాయణంలో తిరుమల ధర్మగిరి వేదపాఠశాల, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, శాస్త్ర పండితులు, భక్తులు పాల్గొన్నారు. రామదాసు కీర్తనలు తిరుమలగిరులను పులకింపజేశాయి.

## పెళ్లికి ముందు వెంకన్న ఆశీస్సులతో సంతోషం

### తేజస్విని మనోజ్ఞ

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** ఇలవేల్పు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తన కెరీర్‌లో ఎంతో మార్పువచ్చిందని డివైన్ మిస్ ఎర్త్‌ఇండియా అవార్డు గ్రహీత తేజస్విని మనోజ్ఞ తెలిపారు. తన తొలి శుభలేఖను స్వామివారి ముందువుంచి ఆశీస్సులందుకున్నానన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆమె శుభలేఖను స్వామివారి హుండీలో వేశారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## రాష్ట్ర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది

**వైఎస్సార్సీ మాటల ప్రభుత్వమే..చేతల ప్రభుత్వం కాదు -బిజెపి, జనసేన పొత్తు కొనసాగుతుంది**

**-తెలుగుదేశం పార్టీతో పొత్తు అధిష్టానం చూసుకుంటుంది : బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి**

**నంద్యాల, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, వైసీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమేనని చేతల ప్రభుత్వం కాదని, ప్రజల జీవితాలతో అడుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరీ అరోపించారు. నంద్యాలలో జిల్లా అధ్యక్షరాలు బైరెడ్డి శబరి, నం ద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనరు అభిరుచి మధు అధ్వర్యంలో సౌజన్య ఫంక్షన్‌హాల్‌లో శక్తి కేంద్ర ప్రముఖులు పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో టిడిపి వైసీపీ ప్రభుత్వాలపై నిప్పులు చేరిగారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధిపై దృష్టిపెట్టి ప్రపంచ దేశాలు మనవైపు చూసే విధంగా ప్రధాన మంత్రి నరేంద్రమోఢీ చేశారన్నారు. ఆంధ్రరాష్ట్ర రాష్ట్రాభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి బలం, రాజకీయ కార్యాచరణపై చర్చించేందుకు నంద్యాలకు వచ్చాన న్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆడుకుందారా..కాదు ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవి తాలతో ఆడుకుంటుందని పేర్కొన్నారు రాష్ట్రానికి ఒక్కపరిశ్రమ తీసుకొని రాలేని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు తమ స్టిక్కర్లు వేసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలు హైజాక్ చేశాయని అరోపిం చారు. ఓర్వకల్లు విమానాశ్రయం ఏర్పాటుకు బిజెపి నిధులు ఇచ్చిన విషయం గుర్తిచేశారు. అయోధ్యలో బలరాముడు విగ్రహప్రతిష్టకు అన్నిరాష్ట్రాలు సెలవు ప్రకటిస్తే ఏపీ ప్రభుత్వం సెలవు ప్రకటించకపోవడం శోచనీయం అన్నారు. బిజెపి జనసేన పొత్తు కొనసాగుతుందని, తెలుగుదేశంతో పొత్తు అదిష్టానం చూసుకుం టుందన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఏమిచేసిందని అభియోగం మోపుతుందన్నారు. రాష్ట్రానికిచెందిన అధికారులు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పిన విషయం గుర్తుచేశారు. నంద్యాలలో బిజెపి నాయకుల్లో కొత్త ఉత్సాహం తో అంకితభావంతో బైరెడ్డి శబరి, భూమా కిశోర్‌రెడ్డి, అభిరుచి మధుతో పాటు కార్యకర్తలు అభిమానులు ఉన్నారని బిజెపి విజయం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈసమావేశంలో పార్లమెం టులోని అసెంబ్లీ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**డిప్యూటి కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ కార్యాలయం (ఎన్ఎస్ఇఎల్)**

3వ అంతస్తు, ఎంపిఐడి బ్రాంచ్, పాత కస్టమ్ హౌస్, ముంబయి-400 001

**ఆన్‌లైన్ వేలం కోసం విక్రయ ప్రకటన**

మహారాష్ట్ర ప్రొటెక్షన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఆఫ్ డిపాజిటర్స్ (ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో) చట్టం, 1999 (ఎంపిఐడి చట్టం) కింద మహారాష్ట్ర ప్రభుత్వం యొక్క ఎటాచ్‌మెంట్‌కి అనుగుణంగా మరియు గౌరవ ఎంపిఐడి కోర్టు యొక్క నిర్దేశనల ప్రకారం, **కాంపిటెంట్ అథారిటీ** (ఇకపై ''సిఏ''గా ప్రస్తావించడమైనది) **క్వికర్ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌ని** (ఇకపై ''ఏజెన్సీ''గా ప్రస్తావించడమైనది) వినియోగించింది, ఎటాచ్ చేసిన మరియు **"as is where is and whatever there is basis"** ఈ-వేలం ద్వారా సంపూర్ణం చేయబడిన ప్రాపర్టీల విక్రయంలో సహాయపడేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

ప్రాపర్టీల విక్రయం కొరకు ఈ కింద పట్టికలో పేర్కొన్న విధంగా ప్రతి ప్రాపర్టీకి ధరావతు సొమ్ముగా బిడ్ డిపాజిట్‌తో పాటు ఇఫ్‌టి/ఎన్ఇఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించవలసిందిగా బిడ్‌లో పాల్గొనదలచినవారి నుంచి ''సిఏ'' ఇందుమూలంగా బిడ్‌లు ఆహ్వానిస్తోంది:

**ప్రాపర్టీ గురించిన వివరాలు క్లుప్తంగా:**

**ఆంధ్రప్రదేశ్**

| క్ర. సంఖ్య | ప్రాంతం | చిరునామా | విస్తీర్ణం | ధరావతు సొమ్ము (రూ.ల్లో) | ఇఎండిని సమర్పించడానికి ఆఖరి తేదీ | వేలం వేయబడే తేదీ | రిజర్వు ధర (రూ.ల్లో) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆంధ్ర ప్రదేశ్ | ఎన్‌సిఎస్ షుగర్స్ (నెల్లూరు) లిమిటెడ్, కర్మాగారం మరియుభూమి ఉన్న ప్రాంతం ప్రభగిరి పట్నం, నెల్లూరు జిల్లా, ఎ.పి | 179 ఎకరాలు | 56,40,000/- | 21 ఫిబ్రవరి 2024 సాయంత్రం 5.00 గంటల లోపు | 23 ఫిబ్రవరి, 2024న ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు | 5,64,00,000/- |

ఇఎండి మరియు రెమిటెన్స్, ఇన్‌స్పెక్షన్ తేదీ, వేలం సమయం, సంబంధిత కోర్టుల ఉత్తర్వులు మొదలైన వాటితో పాటు ప్రాపర్టీల పూర్తి వివరాలు క్వికర్ రియాల్టీ వెబ్‌సైట్ **www.quikrrealty.com**లో లభిస్తాయి.

1. బిడ్‌లో పాల్గొనదలచిన వారిని క్వికర్ రియాల్టీ వెబ్‌సైట్ www.quikrrealty.comలో ఇవ్వబడిన సవివరమైన నియమ నిబంధనలను చదవలసిందిగా కోరడమైనది.
2. బిడ్‌లో పాల్గొనదలచి, సహాయం అవసరమైన వారు క్వికర్ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌ని ఈ-మెయిల్ ఐడి: **auctions@quikrrealty.com** ద్వారా లేదా సంప్రదింపు నం. **+91 9176197676**లో సంప్రదించవచ్చు.
3. విక్రయం ఎంపిఐడి కోర్టు ఉత్తర్వులకు లోబడి ఉంటుంది.

**స్థలం: ముంబయి**

**తేదీ: 22 జనవరి 2024**

**డిప్యూటి కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ (ఎన్ఎస్ఇఎల్) ముంబయి**

ఇతరుల సంపాదనను అక్రమంగా ఆశించేవారు నికృష్టులు. తన సంపాదనను అనుభవించేవారు శ్రేష్ఠులు.

-సోక్రటీస్

# రగులుతున్న సరిహద్దు మంటలు!

ప్రపంచంలో ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా నిర్మూలిస్తామని చెపుతున్న దేశాలకు సరిహద్దు చొరబాట్లు, మిలిటెంట్ దాడులు నిరంతరం తప్పని పరిస్థితులు అలుముకుంటున్నాయి. ఒకప్పుడు తమ దేశంలో అసలు ఉగ్రస్థావరాలే లేవని, ఉగ్రవాదులు అంటూ ఎవరూలేరని భీరాలు పోయిన దేశంఇప్పుడు విచిత్రంగా పొరుగుననే ఉన్న మరో అగ్రరాజ్యం నుంచి భీకర దాడులు ఎదుర్కొంటున్నది. దాయాది పాకిస్థాన్‌కు అటు ఇరాన్‌నుంచి వస్తున్న దాడులు ఇప్పుడు కంటిమీద కునుకులేకుండాచేస్తున్నాయి. తమ దేశానికి వ్యతిరేకంగా ఏర్పడిన వేర్పాటువాద, తిరుగుబాటు గ్రూప్ జైష్ అల్ అదిల్ పాకిస్థాన్‌లోని బెలూచిస్తాన్ కేంద్రంగా తమపై దాడులు చేస్తున్నదని పక్కనేఉన్న ఇరాన్ ఆరోపిస్తోంది. అక్కడితో ఆగకుండా ఆ మిలిటెంట్ గ్రూపునే లక్ష్యంగా చేసుకుని తాము దాడులుచేయక తప్పదని కూడా ఇరాన్ హెచ్చరించింది. ఈహఠాత్పరిణామానికి ఒకింత విస్తుపోయిన పాకిస్థాన్ తేరుకుని మళ్లీ ప్రతీకారదాడులకు పాల్పడింది. ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్ కేంద్రంగా పాక్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఉగ్ర గ్రూపులనే టార్గెట్ చేసుకుని దాడులుచేసామంటూ జరిపిన దాడుల్లో సుమారు తొమ్మిదిమంది హతులయ్యారు. ఉగ్రవాదాన్ని అరికట్టే నెపంతో ఈ దేశాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నాయి. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నాయి. ఇక్కడితో ఈ పరిస్థితి ఆగుతుందా అంతే స్పష్టంగా చెప్పలేని పరిస్థితులున్నాయి. పరస్పర దాడులతో ఈ మంటలు చల్లారడంలేదు. పాకిస్థాన్, ఇరాన్‌లమధ్య సుమారు వెయ్యికిలోమీటర్లమేర సరిహద్దు ఉంది. ఇక పాక్‌ప్రావిన్స్‌ల్లో అతి పెద్దదైన బెలూచిస్తాన్‌ప్రావిన్స్ రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైంది. భారత్ పాక్ విభజనసమయంలో తమను బలవంతంగా పాక్‌లో విలీనంచేసారని, ఎప్పటికైనా తాము భారత్‌తోనే కలిసుంటామని తిరుగుబాటు, ఉద్యమాలు చేస్తూనేఉంది. అయితే వారి స్వేచ్ఛాఉద్యమంపై పాకిస్థాన్ మిలిటరీ అణిచివేత కొనసాగిస్తోంది. ప్రభుత్వాలు మారినా ఈ అణిచివేత ఎక్కడా తగ్గడంలేదు. ఓపక్క తమది కాని జమ్ముకాశ్మీర్‌పై అంతర్జాతీయవేదికలపైకూడా జోక్యం చేసుకుంటున్న పాకిస్థాన్‌కు ఇప్పుడు ఇరాన్ దాడులతో బుద్ధిమారింది. బుద్ధిమాంద్యం తగ్గిందనే భావించాలి. తాను తీసుకున్న గోతిలో తానే పడినట్లయింది. ఉగ్రవాద గ్రూపులు పాకిస్థాన్ స్థావరంగా చేసుకుని ఉన్నాయన్న అంశం మరోసారి రూఢీఅయింది. అమెరికాకు వ్యతిరేకంగా నిలిచే ఏ దేశానికైనా పెద్దన్నగా నిలుస్తామనిముందుకువచ్చే చైనా రెండుదేశాలమధ్య తాజాగా జోక్యంచేసుకుంది. మధ్యవర్తిత్వం చేస్తామని ఉద్రిక్తతలను సడలిస్తామంటూ ముందుకువచ్చింది. అగ్రరాజ్యాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌వంటివి ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని చెపుతూ వచ్చాయి. చైనా మరో అడుగు ముందుకేసి మధ్యవర్తిత్వం పాటపాడుతోంది. ఇప్పుడుఈ ఇరుదేశాల్లో ఉన్న ఉద్రిక్తతలు మధ్యప్రాచ్య దేశాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని చెప్పవచ్చు. ఇదిలాఉంటే రెండుదేశాలమధ్య కూడా శాంతియుత వాతావరణం ఇప్పట్లో నెలకొనే పరిస్థితులు కూడా కనిపించడంలేదు. పాక్ దాడులకుప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్ ఛాందసవాదులు అక్కడి సర్కారుపై ఒత్తిడిని మరింతపెంచే అవకాశం ఉంది. ఈ సమయంలో బెలూచిస్తాన్ ప్రాంతంలోని మిలిటెంట్‌గ్రూపులుమరోసారి కీలకంగా మారతాయి. రెండుదేశాలకు కూడా తిరుగుబాటు సంస్థ ఉగ్రసంస్థగా భావిస్తున్న జైష్ అల్ అదిల్ నుంచి తీవ్రస్థాయి ముప్పు ఎదురవుతుందనే పేర్కొంటున్నాయి. అందుకే ఇదే అవకాశంగా తీసుకుని రెండుదేశాలు పరస్పరదాడులకు పూనుకుంటున్నాయి. ఇవి ఆయాదేశాల భద్రతకు సవాల్‌గా మారుతున్నాయని మాత్రం గ్రహించడంలేదు. మరోపక్క ఇరాన్‌పై హమాస్, హిజ్బుల్లా, హౌతీ తిరుగుబాటుదారుల నుంచి కూడా ఒత్తిడిపెరిగిందని, అందుకే జైష్‌అల్‌అదిల్‌ను నిర్మూలించే లక్ష్యంతో వాటి స్థావరాలు పొరుగుదేశంలో ఎక్కడఉన్నా తిరుగుబాటుకు ఉపక్రమిస్తున్నట్లు అంతర్జాతీయ పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో వాస్తవం కూడా లేకపోలేదు. ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్ కేంద్రంగా ఉన్నఈసంస్థ సునీముస్లింల హక్కులపరిరక్షణకు కృషిచేస్తోంది. పాక్‌కు సరిహద్దుగా ఉన్న ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్, పాకిస్థాన్‌లోని బెలూచిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌లోని నిమ్రుజ్, హెల్మండ్‌ప్రాంతాల్లోనే ఎక్కువ మిలిటెంట్ కార్యకలాపాలుంటున్నాయన్నది నిర్వివాదాంశం. తాజాగా పాక్ జరిపినదాడులు ఇరాన్‌లోని బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ, బెలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ స్థావరాలపైనేనని చెప్పుకుంటుంటే, ఇరాన్ మాత్రం పాక్ స్థావరంగా ఉన్న జైష్‌అల్ అదిల్‌సంస్థ టార్గెట్‌గా దాడులు చేసినట్లు సమర్థించుకుంది. ఈసంస్థ ఆధ్వర్యంలోనే2005లో ఇరాన్ మాజీఅధ్యక్షుడు మహ్మద్ అహ్మదీ నెజాద్‌పై దాడులు జరిగాయని ఇరాన్‌వాదిస్తోంది. 2009లో జైష్ అల్ అదిల్ అధినేత అబ్దుల్‌మాలిక్‌రెగిని అరెస్టు చేసింది. అప్పటినుంచి ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలుమరింతగా పెరిగాయని ప్రస్తుతం జరిగిన దాడులకు కేంద్ర బిందువు రెగిని అరెస్టుచేయడమేనని తేలిపోయింది. ఈదాడులను బట్టిచూస్తుంటే పాకిస్థాన్ ఇప్పుడు ఉగ్రస్థావరాలకుకేంద్రంగా మారిపోయిందని స్పష్టంగాతెలుస్తోంది. జైషేమహ్మద్, లష్కరేతాయిబావంటి సంస్థలతోపాటు ఇతరకీలకసంస్థలు కూడా పనిచేస్తున్నాయి. ఇరాన్ వంటిదేశం నుంచే దాడులను ఎదుర్కొంటున్నదంటే బెలూచిస్తాన్ కేంద్రంగా ఇంకెన్ని స్థావరాలున్నాయోనన్న ఆందోళన కూడా ఇతర దేశాల నుంచి వ్యక్తమవుతోంది. ఈక్రమంలోనే ఈ రెండుదేశాలను శాంతిపచేయకపోతే భవిష్యత్తులో ఈమంటలు మరింతగా రగులుకుంటూనే ఉంటాయి. ఈప్రభావం చమురువాణిజ్యంపై అత్యధికంగా చూపిస్తుందని నిష్కర్షగా చెప్పుకోవచ్చు.

గతంలోని వైఫల్యాలు భవిష్యత్తులో విజయాలకు మార్గం సుగమం చేస్తాయి.



లోవెల్

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.



వివేకానంద


# ప్రత్యేక బడ్జెట్లే రైతు ఆత్మహత్యలకు పరిష్కారం

**రైతు ఆత్మహత్యలకు బలమైన కారణాలు కొన్ని ఉన్నాయి. అప్పులు, గిట్టుబాటు ధర, సాగునీరు, పెట్టుబడులు, పంటల బీమా, మార్కెటింగ్ విధానం, విత్తనాలు, విద్యవైద్యం, మొదలైన వాటిపైన దృష్టి సారించాలి. వీటితోపాటు ప్రొఫెసర్ ఎమ్ఎస్ స్వామినాథన్ రిపోర్టు అమలు, ప్రతి అసెంబ్లీ పార్లమెంట్లో ప్రత్యేక వ్యవసాయ సమావేశాలు నిర్వహించి ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడితే కొంతవరకు రైతు ఆత్మహత్యలు తగ్గుతాయి. ముఖ్యమంత్రి ప్రపంచ ఆర్థిక సదస్సులో వ్యవసాయ రంగంపైన మాట్లాడిన అంశాలపైన దృష్టి సారిస్తారని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.**



పులిరాజు

గత మూడు రోజులుగా స్విట్జర్లాండ్ పర్యటనలో భాగంగా దావోసులో జరిగిన ప్రపంచ వార్షిక ఆర్థిక సదస్సు వేదికగా (వరల్డ్ ఎకనామిక్ ఫోరం డబ్ల్యుఈఎఫ్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సదస్సులో మాట్లాడుతూ నేను రైతు బిడ్డను. వ్యవసాయం మా సంస్కృతి, కష్టపడి, చెమటోడ్చి పనిచేసే మానవ వనరులు మాకున్న పెద్ద ఆస్తి. సమాజానికి ఆహార ఉత్పత్తులు అందిస్తున్న రైతన్నకు ప్రపంచం అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్పొరేట్ సంస్థల్లో పెట్టిన పెట్టుబడులకు అధిక లాభాలు గడిస్తుంటే, వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు ఎల్లక అప్పుల పాలై రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అన్నదాతకు కూడా లాభాలు లభించేలా చూస్తే 99 శాతం రైతు ఆత్మహత్యలు ఉండవని, కనీసం మద్దతు ధర కంటే అధికంగా, పంటలకు గిట్టుబాటు ధర లభించేలా మా ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి మేము 'రైతు భరోసా' పేరుతో నగదు ఆర్థిక సాయం ఇస్తున్నామని అన్నారు. భారతదేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని ఈ రైతు ఆత్మహత్యలు దేశానికి, సమాజానికి తలవంపని, సమాజ శ్రేయస్సుకు మంచిది కాదని, రైతుల ఆత్మహత్యలు మాకు పెద్ద సామాజిక సమస్యగా మారిందని, మా రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోలేకపోతున్నారని, సరైన ఆదాయ భద్రత లేకపోవడంతో, బ్యాంకులు సరిగా రుణాలు అందించకపోవడంతో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని ప్రపంచ దేశాలకు ఈ నిజాన్ని తెలియచేయడం బహుశా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఇది మొదటిసారి. మనదేశంలో ప్రభుత్వంలో ఉన్న ఏ పార్టీ అయినా నాయకుడైనా వార్డు మెంబర్ నుంచి ప్రధాన మంత్రి వరకు దేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని ఒప్పుకోవడానికి ఇష్టపడరు. దాదాపుగా లేవనే చెబుతుంటారు. మొదటిసారిగా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ప్రపంచ దేశాల ఆర్థిక సదస్సులో కుండబద్దలు కొట్టినట్లు మా దేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని, ప్రపంచ దేశాలు రైతులకు అండగా నిలవాలని పిలుపునివ్వడం ఒక మంచి పరిణామం. ఈ మాట తన పదవీకాలం ఉన్నంతవరకు నిజాన్ని నిర్భయంగా చెబుతాడని ప్రజలు ఆశిస్తున్నారు. గత ప్రభుత్వం మంత్రులనుండి ముఖ్యమంత్రి వరకు కూడా రైతుల ఆత్మహత్యలు తెలంగాణలో లేవని చాలా సందర్భాల్లో అన్నారు. అంతేకాకుండా ఆత్మహత్య చేసుకుంటున్న కొంత మంది రైతులు వ్యవసాయంలో వచ్చిన నష్టాలతో కాదు, కుటుంబ కలహాలతో, మద్యానికి బానిసై మాత్రమే ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పిన వారి చావులను అవహేళన చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని చెప్పడానికి కూడా ఇష్టపడని నాయకులు ఉన్న సమాజం మనది. ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన



రైతుల ఆత్మహత్యలు ఆగవు. దేశవ్యాప్తంగా వ్యవసాయ విధానంలో మార్పు వస్తే రైతులు ఆత్మహత్యలు ఉండవు. ఎన్‌సిఆర్‌బి రిపోర్టు ప్రకారం దేశవ్యాప్తంగా 1995 నుంచి 2022 వరకు 3,97,540 మందిరైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు రిపోర్టు తెలియచేసింది. తెలంగాణ వ్యాప్తంగా 1995 నుంచి 2022 వరకు 32,538 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి రిపోర్టు తెలియచేస్తుంది. రైతుల ఆత్మహత్యలలో 1995 నుండి 2022 వరకు వరుసగా కింది రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్థానాలలో ఉన్నాయి. పై రైతు ఆత్మహత్యలు కేవలం రికార్డుచేసిన ఆత్మహత్యలు మాత్రమే. ఇంకా రికార్డు కానీ రైతుల ఆత్మహత్యలు ఇంతకంటే ఎక్కువగా ఉంటాయని సామాజిక కార్యకర్తలు చెబుతున్నారు. రైతులు అప్పుల్లో పుట్టి అప్పుల్లో చనిపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక 'అడ్డికి పావు సేరు' లెక్కన అమ్ముకొని కనీసం పెట్టుబడులు కూడా రాక అటు ప్రభుత్వం, ఇటు ప్రకృతి కరుణించకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఆదాయ భద్రత లేని ఏకైక వ్యక్తి రైతు మాత్రమే. కేవలం 22 రకాల పంటలకు మాత్రమే నామమాత్రపు మద్దతు ధరలు ప్రకటించి కేంద్రం చేతులు దులుపుకుంటుంది. ఆ మద్దతు ధర శాస్త్రీయంగా కాకుండా కేంద్ర ప్రభుత్వం దయాదాక్షిణ్యాల పైన ఆధారపడి రైతులు వారి పంటలు అమ్ముకుంటున్నారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం 18శాతం పంట రుణాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 11 శాతం మాత్రమే పంట రుణాలు ఇస్తున్నారు. ఆ కొద్దిపాటి పంట రుణాలు కూడా చిన్న, సన్నకారు రైతులకు అందడం లేదు. దేశంలో ప్రతి అరగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ప్రతిరోజు దాదాపు రెండువేల మంది వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాలకు వెళ్లిపోతున్నారు. మిగతావారు లాభాలు వచ్చి కాదు ఉన్న ఊరు కన్నతల్లిదండ్రులను వదిలిపెట్టలేక సుమారు 40 శాతం మంది వ్యవసాయం ఇష్టం లేకున్నా చేస్తున్నారు. ఇప్పుడు వచ్చే యువతకైనా వ్యవసాయంపైన భరోసాతోపాటు ఆదాయ భద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉంది. దశాబ్దాల తరబడి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ఆత్మహత్యలకు గల అసలు కారణాలు గుర్తించే దిశగా ఏ ప్రభుత్వాలు పనిచేయడం లేదు. ప్రభుత్వాలు, ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన వ్యవసాయ రంగంలో మార్పురాదు. వ్యవసాయ చట్టాలు వ్యవసాయ విధానంలో సమగ్రమైన మార్పులు వస్తేనే వ్యవసాయం సంక్షోభం నుండి బయటపడుతుంది. రైతు ఆత్మహత్యలకు బలమైన కారణాలు కొన్ని ఉన్నాయి. అప్పులు, గిట్టుబాటు ధర, సాగునీరు, పెట్టుబడులు, పంటల బీమా, మార్కెటింగ్ విధానం, విత్తనాలు, విద్యవైద్యం, మొదలైన వాటిపైన దృష్టి సారించాలి. వీటితోపాటు ప్రొఫెసర్ ఎమ్ఎస్ స్వామినాథన్ రిపోర్టు అమలు, ప్రతి అసెంబ్లీ పార్లమెంట్లో ప్రత్యేక వ్యవసాయ సమావేశాలు నిర్వహించి ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడితే కొంతవరకు రైతు ఆత్మహత్యలు తగ్గుతాయి. ముఖ్యమంత్రి ప్రపంచ ఆర్థిక సదస్సులో వ్యవసాయ రంగంపైన మాట్లాడిన అంశాలపైన దృష్టి సారిస్తారని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళకు రక్షణ కరవే!

మోటె చిరంజీవి

రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి. మైనర్లను ప్రేమ పేరుతో ట్రాప్‌చేసి మోసం చేస్తున్న ఘటనలు అధికమయ్యాయి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను గత రెండేళ్లతో పోలిస్తే ఈసారి మరికొంత పెరిగాయి. వరకట్నం కేసులతో పాటు వేధింపుల కేసులు రెట్టింపు అయ్యాయి. మహిళా పోలీసు స్టేషన్లలో గత యేడాదికంటే ఈసారి అధిక మొత్తంలో ఫిర్యాదులు పెరిగాయి. మహిళలపై అత్యాచారాలు, దాడులు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. 2018తో పోలిస్తే 2021నాటికి అత్యాచారాలు 22శాతం, దాడులు 15శాతం, ఆత్మగౌరవానికి భంగం కలిగించిన కేసులు 13శాతం మేర పెరిగాయి. ఒక పక్క దేశంలో రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతుంటే కొన్ని రాష్ట్రాలు ఈ విషయంలో టాప్‌లో ఉన్నాయి. అయితే వాస్తవాలను మరుగున పెట్టేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి మాత్రం వాటిని అదుపు చేయలేకపోయింది. మహిళలపై జరిగిన లైంగికదాడి, హత్య నేరాలలో 2017 నుంచి 2021మధ్య 218 కేసులతో యూపి మొదటి స్థానాన్ని ఆక్రమించింది. దీని తర్వాత స్థానాల్లో అసోం 191, మధ్యప్రదేశ్ 166, మహారాష్ట్ర 133 ఉన్నాయి. దేశంలోరోజూ 88 లైంగిక దాడులు జరుగుతున్నాయి. స్నేహం ముసుగులో, ఆన్‌లైన్ ఫ్రెండ్షిప్ పేరుతో, పెళ్లి చేసుకుంటామని మరికొందరు ఇలా చాలారకాలుగా మహిళలను మభ్యపెట్టి వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. దేశంలో ప్రతిరోజు దాదాపు 88 మంది మహిళలు అత్యాచారానికి గురవడం ఆందోళన కలిగించే విషయం. అత్యధిక మంది మహిళలు తెలిసినవారు, అయినవారి చేతుల్లోనే లైంగిక దాడికి గురవుతున్నారు. కంటికి రెప్పలా కాపాడాల్సినటువంటి వారే కాటేస్తుంటే బయటకు చెప్పుకుంటే పరువు పోతుందని నోళ్లు నొక్కేస్తున్నారు. ఇల్లు మొదలుకొని ఆఫీస్ వరకు మహిళలకు ఎక్కడ కూడా రక్షణ లేకుండాపోతున్నది అనేది నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో నివే




దిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా 2022లో అత్యాచార కేసులు 96.6 శాతం నమోదయ్యాయి. 18నుంచి 30 సంవత్సరాల వారిపైన అత్యధికంగా 21,063కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్న విషయం. 30నుంచి 45ఏళ్ల వయసు గల వారిపైన 8,644 లైంగికదాడుల కేసులు నమోదయ్యాయి. మొత్తం 31,516 కేసుల్లో 31,982 మంది బాధితులు ఉన్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో తెలిపింది. ఎక్కువగా మహిళలపై జరుగుతున్నటువంటి దాడులలో సహోద్యోగులు, యజమానులు, తెలిసినవారు, కుటుంబ సభ్యులు, బంధువులే వారిని నమ్మించి వంచించినట్లు తెలుస్తుంది. 2,324 మంది కుటుంబ సభ్యుల చేతుల్లో లైంగిక దాడికి గురయ్యారు. అంటే ఆవేదన కలగక మానదు. వారందరూ కూడా బయటికి వచ్చి ఫిర్యాదు చేసినవారు. ఇంకా ఫిర్యాదు చేయనివారు కోకొల్లలుగా ఉన్నారు. దేశవ్యాప్తంగా గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో ఒక వెయ్యి అరవై రెండుమంది లైంగికదాడికి గురయ్యారు. 2022లో నమోదైనటువంటి అత్యాచారాలకేసుల్లో 14,4582 కేసులు స్నేహం, ప్రేమ, పెళ్లిపేరిట ఉన్నవే. తెలంగాణ రాష్ట్రంలో 814 లైంగికదాడి కేసులు నమోదుకాగా 523మందిని అరెస్టు చేశారు. రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల్లో 812 మంది తెలిసిన వారిచేతుల్లో అఘాయిత్యానికి గురయ్యారు. మిగతా రెండు కేసుల్లో నిందితులు గుర్తుతెలియనివారే. 2022లో రాష్ట్రాలవారీగా నమోదైన లైంగికదాడి కేసులను చూసినట్లయితే రాజస్థాన్‌లో 5,399, ఉత్తరప్రదేశ్‌లో 3,690, మధ్యప్రదేశ్‌లో 3,029, మహారాష్ట్రలో 2,904, హర్యానాలో 1,787, ఒడిశాలో 1,464, జార్ఖండ్‌లో 1,298, ఛత్తీస్‌గఢ్‌లో 1,246 లైంగిక దాడి కేసులు నమోదయ్యాయి. అత్యాచార బాధితులను గుర్తించేందుకు గాను వారిలో చైతన్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసు ఉమెన్ సేఫ్టీ వింగ్‌ను ఏర్పాటు చేసింది. మహిళల కోసమే షీటీమ్స్, భరోసా సెంటర్లు, హ్యూమన్ ట్రాఫికింగ్, పని ప్రదేశాల్లో వేధింపులు అరికట్టేందుకు సాహస్ వంటి వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తుంది. ఏదిఏమైనా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అందరూ చింతించాల్సిన అవసరం ఉంది. సమాజంలో చైతన్యంరావాలి. తప్పు చేయాలంటేనే భయపడిపోయేలా కఠిన శిక్షలుండాలి. తప్పు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షస్తే మరోవ్యక్తి తప్పు చేయడు. ●

# పొత్తులతో ఎన్నికల్లో విజయం సాధ్యమా?

రత్నకుమారి

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు జరగడానికి ఇక కొద్ది కాలం మాత్రమే ఉంది. ప్రజలు మెచ్చిన సంక్షేమ పథకాలను అమలుచేసి ఎన్నికల రణరంగంలో అత్యంత బలవంతుడిగా కనబడుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి ప్రత్యర్థులు సరైన వ్యూహాలను పన్నవలసిందే. అందునా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఇది ఆఖరి పోరాటంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. పొరపాటున చంద్రబాబుకి ఈ ఎన్నికలలో ఓటమి ఎదురైతే తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆగమ్య గోచరమవుతుంది. కాబట్టి జగన్‌తో ఒంటరి పోరాటం ఆత్మహత్యాసదృశ్యం అని తెలుసు. కాబట్టే చంద్రబాబు పవన్ కళ్యాణ్ గతం మరిచి కూటమితో జతకట్టారు. సీట్ల సర్దుబాటు చర్చలు ప్రారంభించి ముందడుగు వేశారు. అయినా సరే ఆంధ్రప్రదేశ్ ఒక శాతం మించి ఓటు బ్యాంకులేని బిజెపి పొత్తుకోసం ఇరువురు నాయకులు తాపత్రయపడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. బహుశా మూడు నెలలలో జరగబోయే ఎన్నికల అనంతరం కేంద్రంలో బిజెపినే అధికారం చేపడుతుందని, నరేంద్రమోడీయే ప్రధానమంత్రి అవుతారని మీడియా ప్రచారం జరుగుతోంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో టగ్‌ఆఫ్‌వార్‌గా జరగబోయే ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యాక ప్రభుత్వం ఏర్పాటుకు కావలసిన మేజిక్ ఫిగర్ 88కి పదో పరకో సీట్లు తక్కువపడితే ఆ తరువాత జగన్, చంద్రబాబు మధ్య జరగబోయే రాజకీయ రంగులరాట్నంలో విజేతలు కావాలంటే కేంద్రంలోని నరేంద్రమోడీ, అమిత్‌షాల ఆశీస్సులు అవసరం. వారిని కాదని మొండిగా రాజకీయ రంగులరాట్నం సినిమా మొదలు పెడితే దివంగత జయలలిత నెచ్చెలి శశికళ తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవీప్రమాణాల ముహుర్తంలోనే జైలు ఊచలు లెక్కపెట్టినట్లు, మహారాష్ట్రలో ఉద్ధవ్ థాక్రే శివసేన పార్టీతోపాటు నిలువు దోపిడీకి గురైనట్లు అనుభవాలు ఏపీ నేతలకు కూడా ఎదురయ్యే అవకాశం ఉంది. ఇది ఊహించే వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్ కేంద్రంలోని బిజెపి పెద్దలను విభజనలు అంటూ ఇబ్బంది పెట్టకుండా సన్నిహితంగా మెదులుతున్నాడు. ఇటు ప్రాణ మిత్రుడైనా బాబు, పవన్ కళ్యాణ్‌లకు ఇదే ఆలోచనవచ్చింది. కాబట్టి వారు సైతం జగన్ ప్రభుత్వం వ్యతిరేక ఓట్లు చీలకూడదు కాబట్టే పొత్తుప్రయత్నాలు అంటూ బిజెపి అండ కోసం నానారకాల విన్యాసాలు చేస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పినవాడు. భారత ప్రధానులుగా హెచ్‌డి దేవగౌడ, ఐకె గుజ్రాల్‌ను ఎన్నిక చేసినవాడు. ఎన్డీడే కన్వీనర్ హోదాలో అటల్ బీహారీ వాజ్‌పేయ్ ప్రధాన మంత్రి కావడానికి సహకరించినవారు. భారత రాష్ట్రపతిగా ఏపీజే అబ్దుల్ కలాంను ప్రతిపాదించినవారు. చెప్పుకుంటూ వెళితే చంద్రబాబు భుజ కీర్తులకు తక్కువ ఏమీ కానీ ఈ కీర్తి కిరీటాలు కాలంతోపాటు కనుమరుగయ్యాయి. నేడు చంద్రబాబుది ఆయన తెలుగు దేశం పార్టీది అస్తిత్వ పోరాటం. జరగబోవు ఎన్నికలలో ఆరునూరైనా కూడా రెండోసారి అధికారంలో ఉన్న జగన్ దూకుడును తట్టుకొని 2029 వరకు రాజకీయ రంగంలో నిలదొక్కుకోవటం చాలా కష్టంఅని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కనుక కేంద్రంలోని బిజెపి పెద్దల మద్దతు పొందితే కొంత వరకు జగన్ దూకుడుకు చెక్‌పెట్టే




అవకాశం ఉంది. ఈ విషయాలన్నీ తెలిసినవాడు కాబట్టే చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాలపాటు తనఇగోను పక్కనపెట్టి ఎంత నిరాదరణకు గురవుతున్నా బిజెపి కటాక్ష వీక్షణలకోసం, నరేంద్ర మోడీ అనుగ్రహం కోసం చకోర పక్షిలా ఎదురు చూస్తున్నాడు. నరేంద్రమోడీ మనసును కరిగించేందుకు చంద్రబాబు చేయని ప్రయత్నంలేదు. బిజెపితో తెలుగుదేశం పార్టీకి కటీఫ్‌కు కారణమైన ఏపీకి ప్రత్యేక హోదా డిమాండ్‌ను అటకెక్కించాడు. కోవిడ్ 19ఆపద నుంచి నరేంద్రమోడీ సమర్ధ నాయకత్వం వల్లనే భారతదేశం సురక్షితంగా బయటపడిందని ప్రశంసించాడు. కేంద్రప్రభుత్వం అమలు చేయబోయిన మూడు వ్యవసాయ చట్టాలను రైతులు ముక్తకంఠంతో తిరస్కరించినా ఏపీత్రిమూర్తులు సమర్థించారు. ఈ సందర్భంలోనే జరిగిన లకీంపూర్ ఖేరి దుస్సంఘటనపై నోరు మెదపలేదు. జమ్మూఅండ్ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించినా 370 రాజ్యాంగ అధికరణాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేయటాన్ని, జమ్మూ అండ్ కశ్మీర్‌ను మూడు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించటాన్ని సమర్థించారు. ఈ సందర్భంలోనే ఒకప్పటి మిత్రుడు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా నిరసనకు కూటమిలో ప్రవేశాన్ని కోల్పోయారు. ఇటు అధికార ఎన్డీఏ కూటమిలోకి అనుమతిరాక త్రిశంకు స్వర్గంలో పడ్డారు. చివరికి నరేంద్ర మోడీతో చెడిన స్నేహం పునరుద్ధించుకోవడానికి చంద్రబాబుచివరి ప్రయత్నం ఎలా ఉండబోతోంది, ఎన్టీఆర్ నటించిన సీతారామ కళ్యాణం సినిమాలో పరమ శివుడు ఆగ్రహానికి గురైన రావణుడు శివుడు అనుగ్రహం పొందడం కోసం శతవిధాల ప్రయత్నాలు చేస్తాడు. అవి ఫలించకపోయేసరికి చివరికి కైలాస ద్వారాం ముందు కూర్చుని తన కడుపు చీల్చి పేగులను లాగి వాటిని తంత్రులుగా వీణ వాయిద్యం చేసి శివుడ్ని మెప్పించి శివానుగ్రహం పొందుతాడు. చంద్రబాబు ఇంతటి దుస్సాహసానికి పూనబోడు కదా.. అయితే కటిక చీకటిలో చిరుదీపం మాదిరి చంద్రబాబు బిజెపిపొత్తుపై ఒక ఆశ అంటూలేకపోలేదు. బిజెపితో పొత్తుఉన్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో కూడా పొత్తుకు కలిసి రావాలని, ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి జనసేన బిజెపి కలిసి కూటమిగా ఎన్నికలలో పోటీ చేయాలని అగ్రనాయకత్వాన్ని కోరుతున్నాడు. ఏపి బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా చంద్రబాబుతో పొత్తుకు సానుకూలంగాఉన్నారు. బిజెపిలో ఉన్న బాబు శ్రేయోభిలాషులది ఇదే అభిప్రాయం. కాబట్టే జగన్ ప్రభుత్వం వ్యతిరేక ఓటు చీలకపోదు అన్న ఉద్దేశంతో చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రయత్నాలు ఫలించి బిజెపి అగ్రనేతలు చివరి నిమిషంలో పొత్తుకు అంగీకరించే అవకాశం ఉంది. ఇలా జరిగిన టిడిపి జనసేన, బిజెపి కూటమికి సానుకూల ఫలితాలు లభిస్తాయా అనేది విశ్లేషకులు చేయాల్సిన అంశం. ఎందుకంటే విభజన హామీలు అమలు చేయడంలో బిజెపినాయకత్వం ఏపికి మొండిచేయిచూపింది. అయితే ఈ వైఫల్యం మొత్తం బిజెపిపై నెట్టివేయడం సరైనది కాదు. జగన్ చంద్రబాబు పవన్ కళ్యాణ్ కూడా ఈ వైఫల్యంలో భాగంగా ఉంది. అదీకాక ఈ ఐదు సంవత్సరాల కాలంలో బిజెపి నాయకత్వం చంద్రబాబు పట్ల నిరాదరణ చూపింది. ఒకానొక సందర్భంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పుడు అది వివరించడానికి చంద్రబాబు ఢిల్లీవెళ్లి నరేంద్రమోడీ అపాయింట్‌మెంట్ కోరితే తిరస్కారమే ఎదురైంది. స్కిల్ కుంభకోణంలో చంద్రబాబును అరెస్టు చేస్తే కేంద్రనేతలు నుంచి మౌనమే సమాధానమైంది. నామ్‌కే వాస్తే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో అమిత్‌షా సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. ఏపిలో జనసేన మాత్రమే బిజెపి మిత్రపక్షమని రాష్ట్ర స్థాయి బిజెపి నేతలు పదేపదే ప్రకటించారు. పొత్తు కోసం చంద్రబాబు పవన్ ఆరాటాన్ని బిజెపి తృణీకారాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రేపోమాపో ఎన్నికల షెడ్యూల్ రావడానికి కొద్దిసమయం మాత్రమే ఉన్న ఈ తరుణంలో ఎవరికీ ప్రభుత్వాన్ని అప్పగించాలో ఒక స్థిర నిర్ణయానికి ప్రజలువచ్చే ఉంటారు. ఆలస్యం అమృతం విషం కాబట్టి బిజెపితో పొత్తు ప్రయత్నాలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విరమించాలి. మిత్రులిద్దరూ అధికార వైసీపీని ఎదుర్కోవడానికి ధీటైన వ్యూహాలను రూపొందించాలి. ●

# ప్రజావాక్కు



### త్వరగా పూర్తి చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్కసారక్క మహాజాతర రెండు సంవత్సరాలకి ఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మరో రెండునెలల్లో ఈజాతరప్రారంభం కానుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మన రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతర మేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాలకోసం ప్రభుత్వం 75కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇంకా పనులు ముందుకు సాగడంలేదు. రహదారులనిర్మాణం, విద్యుత్‌సౌకర్యాలు, మంచి నీటి వసతులు, ఇంకా చాలాపనులుపూర్తి కావాల్సి ఉంది. కావునాఅధికారులు వీలైనంత త్వరగా అన్నిపనులు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.

-ఎం.రవళి, ఇప్పగూడెం, జనగామజిల్లా

### వృద్ధాశ్రమాలను నెలకొల్పాలి

ప్రభుత్వం ప్రతిజిల్లాలో వృద్ధాశ్రమాలనునెలకొల్పాలి. వృద్ధాప్యం రెండవ బాల్యం అంటారు. వారికి సేవ చేయడానికి 24 గంటలూ అటెండర్లు ఉండాలి. నామమాత్రపు ఫీజు కొన్ని, మరీ పేదవారికి అసలు ఫీజు లేకుండా చూడాలి. బాగా పెన్షన్ వచ్చేవారిపై ప్రైవేట్ వ్యక్తులు కన్నేశారు. చాలా వృద్ధాశ్రమాలు కార్పొరేట్‌స్థాయిలో నడుస్తున్నాయి. వేలకు వేలు వసూలు చేస్తున్నారు. ఇదో వ్యాపారం అయింది. చాలా ప్రైవేట్ వృద్ధాశ్రమాలు వెలుస్తున్నాయి. వీటి మీద ప్రభుత్వ నిఘా లేదు. అందిన కాడికి దోచేస్తున్నారు. కొందరు పిల్లలు విదేశాల్లో బాగా గడిస్తున్నారు. వారు తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపిస్తున్నారు.

-కె.శశికళ, విశాఖపట్నం

### పోస్టాఫీస్‌ను కంప్యూటీకరణ చేయాలి

జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న శాంతినగర్ పోస్టాఫీస్‌ను పూర్తిస్థాయిలో కంప్యూటీకరణచేయాలి. కంప్యూటీకరణ లేని కారణంగా కొన్ని పోస్టల్ సేవలు అందుబాటులోకి రావడం లేదు. శాంతినగర్ మున్సిపాలిటీగా మారి మంచివ్యాపార కేంద్రంగా విరాజిల్లుతుంది. ఇక్కడ చాలా విద్యాసంస్థలు కూడా ఉన్నాయి. ఈపోస్టాఫీస్‌ను కంప్యూటీకరణ చేయడం వల్ల మరిన్ని పోస్టల్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

-అరుణసాగర్, హైదరాబాద్

### ఆధార్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల నేపథ్యంలో ఆధార్ కార్డుల్లో వివరాల మార్పుకై ప్రజలు ఆధార్ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. కష్టంచేస్తే కానీ కడుపు నిండని పేద ప్రజలు ప్రతిరోజూ ఆధార్‌కేంద్రం దగ్గరపనులు పోగొట్టుకుని రోజుల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తుంది. సరిపడా కేంద్రాలు లేకపోవడం ఒక్కొక్క చోట రోజుకు 100 టోకెన్లు మాత్రమే ఇస్తుండడంతో తెల్లవారు జామునుంచి ప్రజలు బారులు తీరుతున్నారు. దీంతో 20వేల జనాభా ఉన్న మునిసిపాలిటీతోపాటు చుట్టుపక్కల అన్ని గ్రామాలకు రెండుఆధార్ కేంద్రాలు ఉండడం చాలా ఆశ్చర్యకరం కలిగిస్తుంది. ఒక్కొక్క రోజు సర్వర్‌పనిచేయకపోవడంవల్ల ప్రజలకు చాలాఇబ్బందిగా ఉంది.

-బలుపాల సుధాకర్, వనపర్తి జిల్లా

### పెరుగుతున్న దొంగతనాలు

ఈమధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా దొంగలు వరస దొంగతనాలకు పాల్పడుతూ చేతివాటం ప్రదర్శిస్తూ హల్‌చల్ చేస్తున్నారు. సిసి కెమెరాలు వంటి టెక్నాలజీ మెండుగా గల అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినాపోలీసువారు దొంగతనాలకు ఆస్కారం ఉన్నప్రాంతాల్లో రాత్రివేళల్లో గస్తీలు ముమ్మరం చేసి, నిత్యం పికెటింగ్ నిర్వహిస్తున్నప్పటికీ ముఖ్యంగా నగరాల్లో రోజురోజుకుదొంగతనాలు శృతిమించిపోతున్నాయి. అదే విధంగా ప్రజలు ఎవరైనా ఇంటికి తాళం వేసి ఏదైనా పనిమీద పక్క ఊర్లకో, వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు తమకు చెబితే ఆ ఇళ్లపై నిఘా పెడతామని పోలీసు డిపార్ట్‌మెంట్ వారు ఒకవైపు హెచ్చరిస్తున్నప్పటికీ వారిమాటలు పెడచెవిన పెట్టడంతోప్రజలు అందుకు భారీమూల్యం చెల్లించాల్సి వస్తున్నది.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ప్రజల కోసం పనిచేయాలి

ఏ పార్టీ అయినా ప్రజలకోసం పనిచేయాలి. కులాలవారీగా మనుషులను విడగొట్టి వారి ఓటుబ్యాంకులను పదిలంగా కాపాడుకోవడం కోసం కాదు. ఈ లోకంలో కులాలు, మతాలు మానవ కల్పితాలు. మత మార్పిడులు అంగీకరిస్తున్న రాజ్యాంగం కుల మార్పిడులు కూడా అంగీకరించాలి. ఈ లోకంలో రెండే కులాలు ఉన్నాయి. ఒకటి ఉన్నవాడు, రెండు లేనివాడు. ఉన్నవాడికి అవసరం లేనివి లేనివాడికి అవసరంమవుతాయి. ఆహారం, విద్య, వైద్యం, వృద్ధాప్యంలో ఆసరా వగైరా లేనివాళ్లకి ఇవ్వాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

22-1Pg5exHMNWJQE:Layout 1 1/1/02 5:55 AM Page 1





# అన్ని దారులు అయోధ్య వైపే..

# బాల రామునిపైకి సూర్య కిరణాలు

## శ్రీరామ నవమినాడు తాకే విధంగా అద్భుత ఏర్పాటు

## వెయ్యేళ్ల జీవిత కాలం అంచనాతో రామమందిర నిర్మాణం

**అయోధ్య, జనవరి 21:** అత్యంత సుందరంగా నిర్మిస్తున్న రామమందిరంలో అన్ని విభాగాల్లోను ప్రత్యేకతలున్నాయి. శ్రీరామనవమి నాడు బాలరాముడి నుదుటిపై సూర్యకిరణాలునేరుగా ప్రసరించేటట్లు నిర్మాణం జరిపారు. దిగువ అంతస్తు గర్భాలయంలోని బాలరాముడి విగ్రహ నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరిస్తాయి. ప్రధాని నరేంద్రమోడీ ఆకాంక్షమేరకే ఇలా నిర్మాణం జరుగుతోందని ట్రస్టు వివరించింది. కిరణాలునేరుగా బాలరాముడిని తాకే విధంగా గర్భాలయ ద్వారం ఎత్తు, విగ్రహ ఎత్తును ఖరారుచేసారు. చాలా విశాలమైన దేవాలయం కావడంతో సహజసిద్ధంగా సూర్యకిరణాలు లోనికి వచ్చే వీలు ఉండదేమోనన్న ఉద్దేశ్యంతో ప్రతిబింబం రూపంలో సూర్యకాంతి లోపలకు వచ్చేలా ఏర్పాట్లుచేసారు. నిర్మాణం పూర్తికాకముందే భక్తుల తాకిడిపెరిగింది. ఆలయనిర్మాణం ప్రారంభానికిముందు రోజుకు సగటున 1500నుంచి రెండువేల మందివరకూ వచ్చేవారు. ఆలయపనులు ప్రారంభించాక ఆ సంఖ్య ఒక్కసారిగా పదివేలకు పెరిగింది. ఇపుడు నిత్యం 40 వేలనుంచి 50వేలమంది భక్తులు అయోధ్యకు వస్తున్నారు. ప్రాణప్రతిష్ట జరిగినతర్వాత ఆసంఖ్య లక్షకు దాటుతుందని కూడా చెపుతున్నారు. అలాగే ఆలయానికి చేరువలో భక్తులకు వసతి మందిరం ఏర్పాటుచేస్తున్నారు. ప్రస్తుతం 25వేల మందివరకూ ఉండవచ్చు. లక్షమంది భక్తులకు వసతి ఉండేలా గదులు సిద్ధంచేసే ఆలోచనలో ట్రస్టు ఉంది. సొంతంగా ఏర్పాటుచేయాలా, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలా అన్నది పరిశీలనచేస్తున్నారు. కాగా రామాలయం వేయి సంవత్సరాలవరకూ పటిష్టంగా ఉండేలా నిర్మిస్తున్నారు. పెద్దపెద్ద భూకంపాలను తట్టుకుని నిలబడే నిర్మాణం అవసరం. ఇందుకోసం రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చి సంస్థ నిపుణులు నిర్మాణ డిజైన్‌లో పాలుపంచుకున్నారు. నేపాల్‌నుంచి అయోధ్య వరకూ గతంలో సంభవించిన భూకంపాల తీవ్రతను పరిశీలించి వాటికి 50రెట్లు పెద్ద భూకంపాలను కూడా తట్టుకునేవిధంగా డిజైన్‌చేసారు. ఇపుడున్న మందిరం వద్దకు వరదనీరు వచ్చినా, వరదలు పోటెత్తినా ఎలాంటి గండం లేకుండా గుడిని నిర్మిస్తున్నారు. ఇందుకు సిఎస్ఐఆర్ శాస్త్రవేత్తల సిపారసులు తీసుకున్నారు. కాకతీయులు అనుసరించిన శాండ్‌బాక్స్ టెక్నాలజీని వినియోగించి వెయ్యేళ్ల జీవిత కాలం ఉండేలా నిర్మాణంజరిగింది. ఇందుకు తెలంగాణలోని రామప్ప, వేయిస్తంభాల దేవాలయాలపై నిర్వహించిన పరిశోధన పత్రాలను జతచేసారు. ఐఐటి మద్రాస్ నిపుణులు కాంక్రీట్‌పైల్స్ డిజైన్ ఇచ్చినా వందేళ్లు మాత్రమే జీవితకాలం కావడంతో వెయ్యేళ్ల జీవితకాలానికి ప్రాధానయతనిచ్చారు. వరంగల్ నిట్ మాజీ ప్రొఫెసర్ పాండురంగారావురాసిన లేఖపై స్పందించిన ప్రధానికార్యాలయం, ట్రస్టుప్రతినిధులు డిజైన్‌కు సమ్మతించారు. నిర్మాణ ప్రాంతంలో సరయూ నది వందల ఏళ్లకింద ప్రవహించినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. భూమి పొరల్లో ఇసుకమేటలు ఉన్నట్లు గుర్తించారు. తర్వాత 50 అడుగులమేర మట్టిని తొలగించి రీఇంజనీర్డ్ ఇసుక కొన్ని రసాయనాలు, స్వల్పమొత్తంలో సిమెంట్ కలిపి పొరలుగా వేసి కంప్రెస్ చేయాలని సిఫారసులు వెళ్లాయి. పాండురంగారావు సూచనమేరకే కొత్తపునాది ప్రణాళికలు అమలుచేసారు.





### రామమందిర ఉంగరాలకు

## భలే డిమాండ్

**సూరత్, జనవరి 21:** అయోధ్య రామమందిర రూపంలో తయారుచేసిన గులాబీ రంగు బంగారు ఉంగరాలకు భారీగా డిమాండ్ పెరిగింది. సూరత్‌లోని వ్యాపారులు వీటిని తయారు చేస్తున్నారు. ఇవి రూ. 2.5 లక్షల నుంచి రూ. 3 లక్షల మధ్య లభిస్తాయి. 38 గ్రాముల బరువుతో ఈ ఉంగరాలను తయూరుచేస్తున్నారు. వీటిని ఈ నెల 22వ తేదీన చెన్నై,ముంబయిలలో ఆవిష్కరించనున్నారు.

# మందిరంలో అద్భుత శిల్పకళా సంపద

**అయోధ్య, జనవరి 21:** శతాబ్దాలుగా ఎదురుచూస్తున్న రామభక్తులకల నెరవేరుతోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా నిర్మాణంజరిగిన అయోధ్యరామమందిరానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఆలయ పరిసరాలు మొత్తం 90 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. సుప్రీంకోర్టు తీర్పులో ట్రస్టుకు 72 ఎకరాలు సంక్రమించింది. ఇతర భూమిని ప్రైవేటు సంస్థలు, వ్యక్తులనుంచి ట్రస్టుకొనుగోలుచేసింది. ఇందులో 2.7 ఎకరాల్లో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రధాన దేవాలయం రూపుదిద్దుకుంటున్నది. ప్రధాన ఆలయం 235 అడుగుల వెడల్పు 350 అడుగుల పొడవు, 161 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఆలయ నిర్మాణం ఆగమశాస్త్రం నాగర విధానగుర్జర చాళుక్యశైలిలో రూపుదిద్దుకుంటున్నది. ప్రధాన ఆలయం మూడు అంతస్తుల్లో ఉంది. ప్రతి అంతస్తు 20 అడుగుల ఎత్తుతో ఉంటుంది. ఒక్కో అంతస్తులో నృత్య రంగ కుడు కీర్తన ప్రార్థన పేర్లతోఐదు మండపాలుంటాయి. ప్రధాన ఆలయంలో 366 స్తంభాలుంటాయి. ఒక్కోదానిపై 30 వరకూ శిల్పాలు ఇతర నగిషీలు ఉంటాయి. స్తంభాలపై శివుడు వినాయకుడు దశావతారాలు యోగినులు సరస్వతి ఇతర దేవతామూర్తుల రూపాలను చిత్రించారు. గర్భాలయం అష్టభుజి ఆకృతిలో చెక్కారు. లేత గులాబీరంగు ఇసుకరాయితో నిర్మించారు. ఇందుకు రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌జిల్లా బన్సీపహాడ్‌పూర్ క్వారీనుంచి ఐదు లక్షల ఘనపుటడుగుల లేతగులాబిరంగు రాయి, గర్భాలయం కోసం ఇదే రాష్ట్రంలోని మక్రానా నుంచి లక్ష ఘనపుటడుగుల తెలుపురంగు చలవరాయినిరప్పించారు. ఆలయానికిప్రధానిమోడీ 2020 ఆగస్టు ఐదోతేదీ భూమిపూజచేసారు. ఆలయ పనులు మూడు షిఫ్టుల్లో కొనసాగించారు. దేశంలోని వివిధప్రాంతాలకు చెందిన 3500 మంది కార్మికులు ఈపనుల్లో ఉన్నారు. ఎల్‌అండ్‌టీ నిర్మాణ సంస్థకాగా పనుల పర్యవేక్షణ బాధ్యత టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స్‌కు అప్పగించారు. శిల్పాలను తీర్చిదిద్దేందుకు ఒడిశానుంచి ఎక్కువమంది శిల్పులు వచ్చారు. సిమెంట్ లాంటి బైండింగ్ మెటీరియల్ వినియోగించారు. రాళ్లజోడించడమే క్లిష్టమైన ప్రక్రియ ఈ ప్రక్రియలో విశేష అనుభవం ఉన్న రాజస్థాన్ నిపుణనులకు ఆబాధ్యత ఇచ్చారు. కాపర్ క్లిప్స్ మాత్రమే వాడిరాళ్లను అనుసంధానించారు.





## పదివేల వజ్రాలతో రామమందిర రూపం

**అయోధ్య, జనవరి 21:** గుజరాత్‌లోని సూరత్ అంటేనే ప్రపంచప్రఖ్యాతిచెందిన వజ్రాలకు ప్రసిద్ధి. అయోధ్య రామమందిరప్రాణప్రతిష్ట జరగబోతున్న వేళ సూరత్‌లోని ఒకళాకారుడు రాములవారి కళాకృతిని పదివేలకు పైగా వజ్రాలతో రూపొందించారు. నల్లటిఅట్టపై ఈవజ్రాలను వరుసగాపేర్చి అయోధ్య రామమందిరంతో కూడిన శ్రీరాముడి కళాకృతిని డిజైన్ చేసారు. ఒక వజ్రాలవ్యాపారి ఐదు వేల వజ్రాలు, రెండు కిలోల వెండిని ఉపయోగించి రామాలయం నెక్లెస్‌ను కూడా తయారుచేసాడు.



## అయోధ్య ప్రాణప్రతిష్ఠ వేడుకకు వస్తున్నా.. -నిత్యానంద

**కైలాస, జనవరి 21:** దేశంనుంచి పరారయి ప్రత్యేక దీవిని సొంత దేశంగా ఏర్పాటుచేసుకుని కార్యకలాపాలు సాగిస్తున్న నిత్యానందన తనకు అయోధ్య రాముని ఆహ్వానం అందిందని ప్రకటించాడు. కైలాస దేశంగా ప్రకటించి హిందూమతానికి సుప్రీం అధిపతిగా చెప్పుకుంటున్న నిత్యానంద 22వ తేదీ జరిగే ప్రాణప్రతిష్టకు ఆహ్వానం అందిందని తాను వస్తున్నట్లుప్రకటించాడు. ఈ చారిత్రకమైన, అసాధారణమైన సంఘటనను మిస్ అవ్వకండి. సాంప్రదాయ ప్రాణప్రతిష్ట సమయంలో రాముడు లాంఛనంగా ఆలయ ప్రధాన విగ్రహంలోనికి ఆవాహనం అవుతాడు. యావత్‌ప్రపంచాన్ని కరుణించేందుకు భూమిపైకి వస్తాడు అని వ్యాఖ్యలు సోషల్ మీడియా ఖాతా ఎక్స్‌లోప్రకటించాడు.

### ప్రాణప్రతిష్ఠ వేళ అయోధ్యలో

## 10 లక్షల దీపాలు

**అయోధ్య, జనవరి 21:** శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను పురస్కరించుకుని అయోధ్య నగరాన్ని సోమవారం నయనానందకరంగా తీర్చిదిద్దనున్నారు. సాయంత్రం పది లక్షల దీపాలతో అలంకరించ నున్నట్లు రామజన్మభూమి ట్రస్టు తెలిపింది. అందుకోసం దేశీయంగా తయారుచేసిన మట్టి ప్రమిదలనే ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. రామ మందిరం సహా రామ్ కీ పైడీ, కనక్ భవన్, గుప్తర్ ఘాట్, సరయు ఘాట్, లతామంగేష్కర్ చౌక్, మని రామ్‌దాస్ చవానీ వంటి ప్రముఖ ప్రదేశాలన్నింటినీ దీపాలతో అలంకరిస్తామని తెలిపింది. దేశవ్యాప్తంగాప్రతిఒక్కరూ సోమవారం సాయంత్రం తమ ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో దీపాలు వెలిగించాలని ఇప్ప టికే ప్రధాని మోడీ పిలుపునిచ్చిన విషయం విదితమే. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గత ఏడేళ్లుగా అయోధ్యలో దీపోత్సవం నిర్వహిస్తోంది. 2017లో రాష్ట్ర ప్రభుత్వం 1.71లక్షల దీపాలతో దీనిని ప్రారంభించింది.

# అయోధ్యలో అందుకే కొత్త విగ్రహం

## ఆలయ నిర్మాణానికి రూ. 1,100 కోట్లకుపైగా వ్యయం!

**అయోధ్య, జనవరి 21:** రామ మందిర ప్రారంభోత్సవానికి అయోధ్య ముస్తాబైంది. 161 అడుగుల ఎత్తుతో మూడు అంతస్తులుగా (జి+2) చేపడుతున్న మందిర నిర్మాణానికి ఇప్పటివరకు రూ.1,100 కోట్లకుపైగా ఖర్చయినట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి గోవింద్‌దేవ్ గిరి వెల్లడించారు. మొత్తంపనులు పూర్తి చేసేందుకు మరో రూ. 300కోట్లు అవసర మవుతాయని చెప్పారు. తాత్కాలిక మందిరంలోని పాత రామ్ లల్లా మూర్తిని కొత్త విగ్రహం ముందు ఉంచుతామని తెలిపారు. 51 అంగుళాల బాలరాముడి విగ్రహాన్ని గురువారం ఆలయ గర్భగుడి లోకి చేర్చిన విషయం తెలిసిందే. మొత్తం మూడింటిలో.. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్‌యోగిరాజ్ చెక్కిన శిల్పాన్ని ఎంపిక చేశారు. మిగతా రెండింటినీ ఆలయంలో ఉంచుతామని గోవింద్‌దేవ్ గిరి వెల్లడించారు. వాటిలో ఒకదాన్ని రాముడి వస్త్రాలు, ఆభరణాలకు సంబంధించిన కొలతలు తీసుకునేందుకు ఉపయోగిస్తామన్నారు. 'పాత విగ్రహం ఐదారు అంగుళాల ఎత్తు ఉంది. 25-30 అడుగుల దూరం నుంచి ఇది స్పష్టంగా కనిపించదు. అందుకే పెద్ద మూర్తి అవసరమైంది' అని చెప్పారు. 'మూడు విగ్రహాల్లో ఒకదాన్ని ఎంచుకోవడం చాలా కష్టమైంది. అవన్నీ అందంగా ఉన్నాయి. దివ్యమైన మెరుపుతో కూడిన పిల్లవాడి ముఖం, రాముడు ఆజానుబాహుడు కాబట్టి.. చేతులుపొడవుగా ఉండటం వంటి ప్రమాణాలను పాటించారు. మేం ఎంపిక చేసిన ప్రతిమ శరీర పుష్టి, మంచి వ్యక్తిత్వం కనబడేలా చక్కగా కుదిరింది.

పిల్లవాడి సున్నిత స్వభావం దాని అందాన్ని పెంచింది. విగ్రహాలను చెక్కేందుకు నాలుగైదు నెలలు పట్టిందని వాటిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# బాబ్రి మసీదు నుంచి.. రామమందిర్ దాకా

**అయోధ్య, జనవరి 21:** అయోధ్యలో రామమందిర నిర్మాణం వెనుక సుదీర్ఘపోరాటం ఉంది. శతాబ్దాల క్రితం నాటి రామాలయాన్ని దక్కించుకునేందుకు కరసేవకులు ప్రాణత్యాగాలే చేసారు. బాబర్ కాలం నాటి ఈ మసీదు నిర్మాణా నికి సంబంధించిన చరిత్రను మరోసారి పునరావలోకనంచేస్తే ఆసక్తికరమైన విషయాలు దాగి ఉన్నాయి.

మొఘల్ చక్రవర్తి బాబర్ హయాంలో 1528వ సంవత్సరంలో ఆయన జనరల్ మీర్‌బాఖీ ఈ మసీదును నిర్మించారు. అప్పట్లో ఈస్థలంలో ఉన్న రామమందిరాన్ని కూల్చివేసి మసీదునిర్మించారని చరిత్రచెపుతోంది.


దీనితో అప్పటినుంచి పోరాటాలుప్రారంభం అయ్యాయి. 1843లో వివాదాల కారణంగా అప్పటి బ్రిటిష్ పాలకులు రామ్‌కోట్‌లోని ఈ మసీదుచుట్టూ కంచెను నిర్మించారు.

అప్పటి మొఘల్ రాజ్యంలోని అవధ్ పాలకుడు నవాబ్ వాజిద్‌షా ఆధ్వర్యంలో హిందుముస్లింల మధ్య పెద్ద పోరాటమే నడిచింది. ఆరేళ్ల తర్వాత కంచె రావడంతో కొంత సద్దుమణిగింది

అయితే ముస్లింలకు మసీదులోకి అనుమతించి హిందువులకు మసీదు బయట స్థలంలో ప్రార్థనలకు కోర్టు అనుమతించింది

1885 జనవరిలో మహంత్ రఘుబీర్‌దాస్ ఫజియాబాద్ జిల్లాకోర్టులో పిటిషన్‌వేసి రామ మందిరం నిరినమంచేందుకు అనుమతించాలని కోరారు. ఆయన విజ్ఞప్తిని తిరస్కరించారు.

ఆ తర్వాత 1949లో గోపాల్‌సింగ్ విశారద్ ఫైజాబాద్‌కోర్టులో పిటిషన్ దాఖలుచేసి మసీదులో శ్రీరాముని విగ్రహాలున్నాయని వాదించారు. తమకు పూజలుచేసేందుక అనుమతించాలని సూచించారు.



అదే సమయంలో హసీమ్ అన్సారి విగ్రహాలను తొలగించి మసీదును ముస్లింకే కేటాయించాలని వాదించారు. అయితే ప్రభుత్వం ఈప్రాంతాన్ని తాళం వేసి రోజువారి పూజలకు అనుమతించింది. 1986వరకూ కొనసాగుతున్న ఈ వివాదంలో చివరకు హిందువులకు పూజలు చేసేందు అనుతించింది.

ఆ తర్వాత డిసెంబరు ఆరవ తేదీ 1992లో జరిగిన అతిపెద్ద రథయాత్రలో బాబ్రి మసీదును కర్‌సేవక్‌లు కూల్చివేసారు. విహెచ్‌పి, శివసేన, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

1990లో అద్వాని ఆధ్వర్యంలో సోమ్‌నాథ్‌నుంచి అయోధ్యవరకూ రథయాత్ర నిర్వహించారు. 300 కిలోమీటర్లమేర ఈ యాత్ర సాగింది.

1990 అక్టోబరు 23న ఆనాటి ప్రధాని విపిసింగ్ అప్పటి బీహార్‌సీఎం లాలూప్రసాద్ యాదవ్‌కు అద్వానిని అరెస్టుచేసేందుకు అనుమతినిచ్చారు

అప్పటినుంచి కొనసాగుతూ వచ్చిన హిందూ ముస్లింలమధ్య హింస చివరకు 2వేల మందిప్రాణాలను బలిగొంది. గుజరాత్‌లోని సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో ఎస్6 బోగీ మొత్తం తగుల బెట్టారు.

అయోధ్యనుంచి వస్తున్న కరసేవకులు ఎనిమిది మంది సజీవదహనమయ్యారు. తదనంతరం గుజరాత్‌లోని అల్లర్లలో వెయ్యిమందికిపైగా చనిపోయారు.

2003లో పురవాస్తుపరిశోధన శాఖ వివాదస్పద స్థలంలో సర్వేనిర్వ హించింది.

2010లో అలహాబాద్ హైకోర్టు మూడు భాగాలుగా తీర్పుచెప్పింది.

2011లో ముగ్గురు పార్టీలు నిర్మోహి అఖారా, రామ్‌లల్లా విరాజ్‌మాన్, సున్నీ వక్ఫ్‌బోర్డు హైకోర్టు తీర్పుపై సుప్రీంలో అప్పీలుచేసాయి. ముందుస్టే విధించిన సుప్రీం ఆ తర్వాత

2019 నవంబరు తొమ్మిదవ తేదీన వివాదస్పద స్థలం 2.77 ఏకరాలనున ట్రస్టుకు బదలాయిస్తున్నట్లు తీర్పు వెలువరించింది. అదనంగా ప్రభుత్వం ఐదెకరాల భూమిని సున్నీ వక్ఫ్‌బోర్డుకు ఇవ్వాలని మసీదునిర్మాణానికి కేటాయించాలని తీర్పుచెప్పింది. నాడు చీఫ్‌జస్టిస్ రంజన్‌గగోయ్ పదవీ విరమణకు ఏడురోజుల ముందు ఈ తీర్పు చెప్పారు.

2020 ఆగస్టు ఐదవ తేదీ రామమందిర నిర్మాణానికి ప్రధానిమోడీ భూమి పూజ నిర్వహించారు.

అప్పటినుంచి నిరాఘాటంగా నిర్మాణం జరుగుతూ 2024 జనవరి 22వ తేదీ విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగుతోంది.

# ప్రాణప్రతిష్ఠ వివరాలు ఇలా..

**అయోధ్య, జనవరి 21:** ప్రపంచం యావత్తూ ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కళ్లకు పవిత్ర వస్త్రాన్ని చుట్టిన బాలరాముడి విగ్రహానికి ఉన్న ఆ వస్త్రాలను తొలగించడంద్వారా ప్రధానిమోడీ ఈ విగ్రహ ప్రాణప్రతిష్టను పూర్తిచేసినట్లవుతుంది. ఇందుకోసం ప్రధానితోపాటు అతిరథ మహారథులందరూ అయోధ్యకు విచ్చేస్తున్నారు. ఇప్పటికే బాలివుడ్, టాలివుడ్, కోలివుడ్‌ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలు వంటి వారు అయోధ్యకు చేరుకున్నారు. లక్షలాదిగా భక్తులు ఈ పవిత్రకార్యక్రమం వీక్షించేందుకు తరలివచ్చారు. 22వ తేదీ కూడా మరింతగా భక్తులు వస్తారని ట్రస్టుప్రతినిధులు చెపుతున్నారు. తెల్లవారు ఝామునుంచే విగ్రహప్రాణప్రతిష్ఠకార్యక్రమాలు, యాగశాలలో ప్రత్యేక యజ్ఞాలు, గర్భగుడిలో పవిత్రపూజాకార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.

- సోమవారం తెల్లవారుఝామున బ్రహ్మముహూర్తంలో బాలరాముడికి సరయూనదిలో పుణ్యస్నానం ఆచరింపచేస్తారు.
- అక్కడినుంచి బాలరాముడి విగ్రహంతో శోభాయాత్ర మొదలవుతుంది.
- అయోధ్యకు అనుసంధానంగా మార్గం వెంబడి ఉన్న ఆలయాలన్నింటినీ బాలరాముడు సందర్శిస్తాడు.
- ఇవన్నీ పూర్తయిన తర్వాత గర్భాలయంలోప్రాణప్రతిష్టకు తరలిస్తారు.
- బాలరాముడు అయోధ్యలో స్నానపానాదులు చేస్తూ సంచరించినతరహాలో ఈ వేడుక నిర్వహిస్తారు.
- 6.30 గంటలకు శృంగార్, జాగరణ్ ఆర్తి ఉంటుంది
- 12 గంటలకు భోగ్ ఆర్తికూడా ఇస్తారు
- రాత్రి 7.30 గంటలకు సంధ్యా ఆర్తి షెడ్యూలులో చేర్చారు.
- ఉదయం పది గంటలకల్లా ప్రధానిమోడీ ఇతర కేంద్ర మంత్రులు అయోధ్యకు చేరుకుంటారు.
- అప్పటికే ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌లు ఉంటారు.
- మధ్యాహ్నం 12.15 గంటలకు రామాలయం గర్భగుడిలోపూజలునిర్వహిస్తారు.
- మధ్యాహ్నం 12.30 గంటలకు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయి.
- విగ్రహానికి ఉన్న పవిత్ర వస్త్రాలను మోడీ స్వయంగా తొలగించడంతో ప్రతిష్టాపన ముగుస్తుంది.
- 22వ తేదీ భక్తులకు అనుమతి ఉండదు. 23వ తేదీనుంచి భక్తులందరికీ బాలరాముడి దర్శనం ఉంటుంది
- విగ్రహ ప్రతిష్టాపన ముగిసిన అనంతరం అయోధ్య ఆవరణలోనే ప్రధానిమోడీ ప్రసంగిస్తారు
- ఇదే సభలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్‌కూడా జాతినుద్దేశించి ఉపన్యసిస్తారు.
- ఇదే వేదికపైనుంచి యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్, ఇతర కేంద్రమంత్రుల ప్రసంగాలుంటాయి.

# అయోధ్యలో భక్తులకు ఉచిత ఆహారం



**అయోధ్య, జనవరి 21:** రామ మందిర ప్రారంభోత్సవానికి, ఆ తర్వాత దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత ఆహారాన్ని అందించేందుకు వీలుగా సామాజిక వంటశాలలు ఏర్పాటయ్యాయి. నిహాంగ్ సింగ్స్, ఇస్కాన్ వంటి సంస్థలు ఈ ఏర్పాట్లను చేశాయి. రాం కీ రసోయ్ నుంచి లంగర్ వరకూ వంటశాలలను ఏర్పాటు చేశాయి. అయోధ్యలోని ప్రతి వీధిలో ఇవి ఏర్పాటయ్యాయి. కిచిడీ, ఆలూ పూరీ, కఢీ చావల్, ఆచార్, పాపడ్‌లను భక్తులకు అందించనున్నారు. ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండటంతో వేడి టీని భక్తులకు ఇస్తారు. బాబా హర్జీత్‌సింగ్ రసూల్‌పుర్ నేతృత్వంలో నిహాంగ్ సిక్కుల గ్రూపు శుక్రవారం అయోధ్య చేరుకుంది. ఛార్‌ధామ్ మఠలో వారు 2 నెలలపాటు లంగర్‌ను ఏర్పాటు చేసి ఆహారాన్ని అందించనున్నారు. పట్నాకు చెందిన మహావీర్ ఆలయ ట్రస్టు రోజుకు 10,000 మందికి ఆహారాన్ని అందించేలా రాం కీ రసోయ్ వంట గదిని సిద్ధం చేసింది. ఇస్కాన్ మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. రోజుకు 5,000 మందికి ఆహారాన్ని అందించనుంది.



శివాజీపాలెంనందు 1983-1984 ఆంధ్రాయూనివర్సిటీ హైస్కూల్ బ్యాచ్ సుమారు 150మంది కలిశారు. ముఖ్య అతిథులు స్కూలు మాస్టారు సర్వేంగారావు, గవర్రాజు, వారి పాత అనుభవాలతో ఆనంద డోలికలలో తేలియాడారు. వారి అమూల్యమైన సందేశాలు మనసుకి హత్తుకునేలా పంచుకున్నారు. పూర్వవిద్యార్థులతో ఈకార్యక్రమానికి దూర సుదూరప్రాంతాల నుంచి వచ్చారు. ఈ కార్యక్రమానికి జెడ్పి సభ్యులు పాల్గొన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# అనారోగ్యంతో ఐదేళ్ల చిన్నారి మృతి!



## చింతలపూడి 'అంగన్వాడి వర్కరు' ఇంట్లో విషాదం

కొయ్యూరు, జనవరి21, ప్రభాతవార్త

గత రెండు,మూడురోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఓ ఐదేళ్ల చిన్నారి మృతిచెందిన విషాదసంఘటన మండలంలోని రోడ్డుచింతలపూడి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మినీఅంగన్వాడి కార్యకర్త పోలోజులవకుమారి, భర్త పోలోజు మరియయ్య దంపతులకు చెందిన ఐదేళ్ల చిన్నారి పోలోజు కావ్య గత రెండుమూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. అయితే ఆదివారం చిన్నారి ఆరోగ్యపరిస్థితి మరింత విషమించడంతో ఇంట్లో ఉండలేకపోవడంతో చిన్నారిని కేడిపేట పిహెచ్సికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితంలేక చిన్నారి మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలుస్తోంది. దీనితో చింతలపూడి మినీఅంగన్వాడి కార్యకర్త ఇంట్లో విషాదం చోటుచేసుకుంది.

# ఘనంగా బుడుమూరి జన్మదిన వేడుక

ఆరిలోవ, జనవరి 21, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, 9వ వార్డు ఇంచార్జ్ బుడు మూరి గోవింద్ జన్మదిన సందర్భంగా స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్‌లో జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య బర్త్‌డే కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. పార్టీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, గాడి సత్యం, మజ్జి రమణి, ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని శోభాయాత్ర

## పాల్గొన్న రాజకీయపార్టీ నాయకులు -జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో హోరెత్తిన బీచ్‌రోడ్డు



విశాఖసిటీ, జనవరి 21 ప్రభాతవార్త

అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా ఆదివారం బీచ్‌రోడ్డులో శ్రీరాముని శోభాయాత్రను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రామకృష్ణబీచ్ రోడ్డునుండి పామ్‌బీచ్ వరకూ జరిగిన యాత్రలో రాజకీయ నాయకులతో పాటు ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గారడీ, కోలాటం, కేరళ వాయిధ్యాలు. నాధస్వరం తోపాటు యాత్రలో పాల్గొన్నా అందరూ జై శ్రీరామ్ అని నినాధాలతో మారుమ్రోగించారు.

# అమ్మవారికి సారెను సమర్పించిన కాపు సంక్షేమ సేవా సంఘం

## వందలాదిగా తరలివచ్చిన కాపు మహిళలు -సారె ఊరేగింపులో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు,జనవరి 21,ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సంక్రాంతి తీర్ధం మహోత్సవం పురస్కరించుకుని కాపు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి సారె సమర్పించారు. ముందుగా అమ్మవారికి అన్ని రకాల పిండి వంటలు. పసుపు కుంకుమతో సారెను స్థానిక సాయిబాబా ఆలయం నుంచి మందు గుండు సామాగ్రి కాల్చుతూ డప్పువాయిద్యాలతో అమ్మవారి ఆలయం వరకూ కాపు మహిళలు భారీ ఊరేగింపుగా వచ్చారు. అమ్మవారికి తీసుకువచ్చిన సారెను ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ సారె ఊరేగింపు కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్భ నరసింగరావు, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అమ్మవారికి సమరి ్పంచే సారిని ఊరేగింపుగా ఆలయం వరకూ తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, కాపుసంక్షేమసేవా సంఘం ప్రతినిధులు సాధనాల గోపీ నాయుడు, సాధనాల ఈశ్వరమ్మ, మాదాసు నాగేశ్వరరావు, యాదగిరి శ్రీనివాస్, మాగాపు మోహన్, గోవింద్, ధర్మారావు, పూసర్లగోపి, కొండబాబు, శ్రీను, డి. జగన్, అధిక సంఖ్యలో కాపు సేవా సంఘం నాయకులు, యువకులు, మహిళలు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాపు సంక్షేమ సేవా సంఘం ప్రతినిధి సాధనాల గోపి, ఈశ్వరమ్మ దంపతులు గత ఆరు సంవత్సరాలుగా అందరినీ కాపులను సమన్వయం చేస్తూ ప్రతీ ఏడాది అమ్మవారికి సారె సమర్పించే కార్యక్రమం చేస్తూ వస్తున్నారు. అమ్మవారికి సారె సమర్పణతో కాపు సామాజిక వర్గం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, ఉప్పల వెంకటరత్నం, బాలన్నమాస్టార్, బాబురావు, శ్రీనివాసరావు, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, మాజీ సర్పంచ్ మినుములు కన్నాపాత్రుడు, ఎంపిటిసి గిడ్డి విజయలక్ష్మి, సిద్దినాతి కొండలరావు, కాపు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగన్‌వాడీలు సమస్యలు తీర్చమంటే అరెస్టులు .. నిర్భందాలా : సిఐటియు నాయకులు పి.రామరాజు

రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త




అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ 41 రోజులుగా దీక్షలు చేపడితే వారి సమస్యలు పరిష్కరించకుండా నోటీసులు, అరెస్టులు, నిర్బందాలు చేయడం ఎంతవరకూ న్యాయమని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజు ద్వజమెత్తారు. ఆదివారం రాజవొమ్మంగిలో మండల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో 41 రోజు కొనసాగింది, ఈసందర్భంగా చిన్ని కుమారి , వెంకటలక్ష్మి మాట్లాడుతూ చాలీచాలని జీతాలుతో తమ కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని, మాసమస్యలను పరిష్కరించమని కోరితే క్షక్ష్యపూరిత దోరణితో ప్రభుత్వం వ్యవహరించడం తగదని అన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని అంగన్వాడీలు విజ్ఞప్తి చేసారు. ఈకార్యక్రమంలో చిన్ని కుమారి, పుట్టా రామరాజు, కలింకోట వెంకటలక్ష్మి, ఎల్.సత్యవతి, రాజేశ్వరి, వీరయ్యమ్మ, రమణి, రమణ, వీరలక్ష్మి, మంగ, లక్ష్మి, చిన్నమ్ములు, రాధ, భవాని, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# ఎజి కొడేరు సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం

## ముఖ్యఅతిధిగా పాల్గొన్న యంయల్ఎ ధనలక్ష్మి

చింతూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చింతూరు మండలంలోని ఎజి కొడేరు సచివాలయం పరిధిలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యంయల్ఎ ధనలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో చేపట్టి అభివృద్ధి ,సంక్షేమ పధకాలను వివరించారు. అడప గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్దిని వివరించారు. ఎజి కొడేరు, మల్లెతోట గ్రామాలతో పాటు చట్టి సచివాలయం పరిధిలోని వీరాపురం గ్రామాల్లో ఆమె పర్యటించారు. రానున్న కాలంలో కూడా మరిన్ని సంక్షేమ పధకాలతో మరింత పకడ్బందిగా సంక్షేమ పధకాలను అందజేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమములో మండల కన్వీనర్, ఎంపిపి, జెడ్పిటిసి, వైస్ యంపిపి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# దూసరపాములో సీతారాములు ఉత్సవమూర్తులు ఊరేగింపు

## కలశాలు, భజనలు కోలాటాలుతో సాగిన కార్యక్రమం

రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త



అయోధ్యలో సీతారామలక్ష్మణ హనుమత్ సమేత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం 22 తేదీన జరుగుతున్న నేపద్యంలో ఆదివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో సర్పంచ్ చీడి శివ, గ్రామస్తులు ఐక్యంగా చేపట్టిన సీతారాముల ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. కోలాటం, భజనలు, కలశాలు, శ్రీరామనామస్మరణతో ఇంటింటా ఊరేగింపు సాగింది. పంచామృతాలు, జలాభిషేకాలతో ఉత్సవ మూర్తుల విగ్రహాలకు పండితులు పుల్లాబట్ల రమణమూర్తి, పుల్లాబట్ల ఆంజనేయశర్మలు పూజలను చేసి అభిషేక జలాలను ప్రతీ ఇంటివారికి ఇచ్చి వాటితో ఇంటిలో జల్లుకోవాలని సూచించారు. గ్రామమంతా సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఈపూజలను పెద్దలు, గ్రామస్తులు ఐక్యంగా నిర్వహించినట్లు పండితులు రమణమూర్తి తెలిపారు. గ్రామానికి చెందిన పలకా సత్యనారాయణ భక్తులకు పులిహోర ప్రసాదానికి అందించారు. 22 తేదీన రామాలయం పూజలు, అన్నదాన కార్యక్రమం ఉంటుందని సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, యంపిటిసి నల్లా సత్యనారాయణ, అధికారి సత్యనారాయణ, కనిగిరి రాజబాబు, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, తోలాటి నాగేశ్వరరావు, పాశెం నూకరాజు, విశ్వహిందూపరిషత్ వీరంరెడ్డి పాలుబాబు, తూము కళ్యాణదొర, పట్టెం నూకరాజు, జోగా పెదకాపు దంపతులు, పలకా సత్యనారాయణ, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు. 22 తేదీన జెడ్డంగి పోలీస్‌స్టేషన్ ప్రక్కనే ఉన్న ఏడూళ్ళమ్మ తల్లి ఆలయం వద్ధ అయోధ్య విగ్రహ ప్రతిష్ట నేపద్యంలో అన్నదానం జరుగుతుందని కమిటీ తెలిపారు. జెడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెం గ్రామంలో 22 తేదీన అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

# 27న వాతంగిలో జగన్నన ఆరోగ్య సురక్ష కార్యక్రమం

రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త

ఈనెల 27 తేదీ శనివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరుగుతుందని జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ తెలిపారు. అన్ని రకాల వైద్యపరీక్షలు, మందులను అందించడం జరుగుతుందని రోగులు ఈవైద్యశిబిరానికి వచ్చి సేవలను వినియోగించుకోవాలని డా.నాగార్జున కోరుతున్నారు.

# అగ్ని బాధిత కుటుంబానికి అండగా నిలిచిన జమాల్‌ఖాన్ ట్రస్ట్

చింతూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త



చింతూరు మండలం పేగ పంచాయితీ పరిధిలోని అల్లిగూడెం గ్రామములో ఈనెల 11వ తేదిన మడకం సీతయ్య అనే గిరిజనుడి ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యింది. దాంతో భాధిత కుటుంబం కట్టు బట్టలతో మిగిలింది. విషయం తెల్సుకున్న చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ కాలీబూడిదైన ఇంటిని పరిశీలించి భాధిత కుటుంబం కోసం రూ.32వేలు వెచ్చించి రేకుల షెడ్డు నిర్మాణానికి అవసరమైన రేకులు, పైపులను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఆయనతో పాటు సుభాని పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం



పాడేరు,జనవరి21,ప్రభాతవార్త

పాడేరు శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్ధ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం ఉదయం నుంచే బారులు తీరారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. ఉదయాన్నే పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డా.నరసింగరావు కుటుంబ సభ్యులతో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిం చి తీర్ధప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని ఆలయ కమిటీ అందజేసింది. తీర్థం సందర్భంగా అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు వచ్చారు. అమ్మవారిని జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు, కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

# విధులకు హాజరు కాని వారిని తొలగింపు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జనవరి 21, ప్రభాతవార్త

గత కొద్ది రోజులుగా విధులకు గైరుహాజరు అయ్యి విధులకు దుమ్మా కొడుతున్న మెయిన్, మినీ అంగన్వాడీ కార్యకర్తలు, టీచర్లు ఈ నెల 22వ తేదీ సోమవారం ఉదయం 9గంటల లోగా విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని, లేకుంటే వారందరినీ తొలగించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వారికి చివరి అవకాశంగా రేపటి వరకూ (22వ తేదీ సోమవారం) ప్రభుత్వం అవకాశం కల్పించిందని, తదుపరి వారిని ఉద్యోగం నుంచి తొలగించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అల్లూరి జిల్లాలో సుమారు 4,600 మంది అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు పనిచేస్తున్నారని, గత కొద్ది రోజులుగా వారు ధర్నాలు చేస్తూ విధులకు గైరుహాజరు అవుతున్న వారిని గుర్తించి ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, వారిపై క్రమశిక్షణ చర్యలలో భాగంగా ఉద్యోగం నుంచి తొలగించడం జరుగుతుందని ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి స్పష్టం చేశారు.



# రాముడు అందరివాడు

పాడేరు,జనవరి21,ప్రభాతవార్త

రాముడు అందరి వాడు అని బీజేపీ నేతలు కురుస ఉమా మహేశ్వరరావు, కురుస పార్వతమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఆర్.ఎస్.ఎస్( రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) ఆధ్వర్యంలో పాడేరు పట్టణంలో నిర్వహించిన శ్రీ రామ శోభయాత్ర కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. 500 ఏళ్ళ భారతీయల పోరాటానికి, ప్రాణత్యాగలకు ఫలితంగా ఎట్టకేలకు రేపు అయోధ్యలో శ్రీ రామ జన్మ భూమిలో భవ్య మైన ఆలయం నిర్మించి ప్రాణ ప్రతిష్ట జరుగుతుండటం ఆనందించదగ్గ పరిణామం అన్నారు. దేశం మొత్తం రామ నామంతో రామమయంగా మారిందన్నారు. కాగా జూనియర్ కళాశాల నుంచీ అంబేద్కర్ సెంటర్ మీదుగా కింద బజారు నుంచీ ఆర్.టీ.సి.బస్ స్టాండ్ వరకు రామనామస్మరణతో, సీతారాముల వేసాధారులతో అంగరంగ వైభవంగా శోభయాత్ర నిర్వహించారు. సోమవారం అందరూ ఉదయం 11 గంటల నుంచీ 1గంట వరకు ప్రత్యేక పూజలు ఇళ్లల్లో కానీ సమీపంలోనీ దేవాలయాల్లో కానీ పూజలు నిర్వహించు కోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్ఎస్ ప్రతినిధులు పాంగి రామయ్య, శివ రామకృష్ణ, బీజేపీ నాయకులు కూడా కృష్ణరావు, పాంగి మత్స్య కొండ బాబు, గోపాల పాత్రుడు, శివకృష్ణ, వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ప్రతినిధులు శ్రీనివాస్ నాయుడు, రమేష్ నాయుడు, అచ్చమ్మ, మచ్చమ్మ, నారాయణమ్మ, ఎస్.ఎస్.ఎఫ్ ప్రతినిధులు రామకృష్ణ పరమ హంస, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# ఉత్సహంగా అమ్మవారి తీర్ధంలో ముగ్గుల పోటీలు

పాడేరు. జనవరి 21,ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సంక్రాంతి తీర్ధం మహోత్సవం సందర్భంగా ఆలయం ప్రాంగణంలో ఆలయకమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాముడు పర్యవేక్షణలో సంతూరు ప్రోడక్ట్స్ ఆధ్వర్యంలో బూరెడ్డి డిపార్ట్‌మెంటల్ స్టోర్ యజమాని, ఉప సర్పంచ్ బూరెడ్డి రాము నాయుడు సౌజన్యంతో సంతూర్ డిస్ట్రిబ్యూటర్ కొల్లూరు నాగేశ్వరరావు రావికమతం, సంతూర్ కంపెనీ జెఎస్ఒ శివకుమార్, ఐఎస్ఆర్ రాజు నాయుడు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు పోటీల్లో విజేతలకు ప్రధమ బహుమతి రూ6వేలు, ద్వీతీయ బహుమతి రూ. 4వేలు, తృతీయ బహుమతి రూ. 2వేల కన్సోలేషన్ బహుమతులను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్భ నరసింగరావు, కొట్టగుల్లి సింహాచలంనాయుడు, బూరెడ్డి రామునాయుడు చేతుల మీదుగా అందజేసారు. ముగ్గుల పోటీల్లో విజేతలు ఎంపికకు జడ్జిగా పాడేరు జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవీ, లకే నానిపాత్రుడు తదితరులు వ్యవహిరాంచారు. ఈ కార్యక్రమంలో ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ టి. నర్సింగరావు, కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, జూనియర్ కాలేజీ ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమావేవి, ఆలయ కమిటీ సభ్యులు డి. బాబురావు, బాలన్న మాస్టార్, కొట్టగుల్లి రామారావు, ఉప్పల వెంకటరత్నం, లాయర్ తమర్భ ప్రసాద నాయుడు, శివరాత్రి శ్రీనివాసకుమార్, ధర్మారావు, వెయ్యాకులు సత్యనారాయణ, కురుసా ఉమామహేశ్వరరావు, పాంగి మత్స్యకొండబాబు, గౌరీ శంకర్‌రావు, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన యువత ఉన్నతస్థాయికి ఎదగాలి : జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు

రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త

గిరిజన యువత చెడు వ్యసనాలకు అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్ళకుండా పోటీపరీక్షలులో శిక్షణ పొంది ఉన్నతస్థాయికి చేరాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ఎస్ఐ టి. రఘునాధరావు అన్నారు. ఆదివారం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో పోలీసు జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సారా, గంజాయి, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాల వలన కుటుంబాలు చిన్నాబిన్నం అవుతున్నాయని వాటికి స్వస్తి చెప్పాలన్నారు. ప్రజల్లో పోలీసులు ఒక భాగమని అన్నారు. చట్టాలుపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ టి. రఘునాధరావు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు,

# అంగరంగవైభవంగా అమ్మవారి తీర్ధమహోత్సవం

## తీర్ధమహోత్సవాలకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు -భారీ మందుగుండు కాల్చుతూ పల్లకి ఊరేగింపు

పాడేరు,జనవరి21,ప్రభాతవార్త



ఉత్తరాంధ్రజిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సంక్రాంతి తీర్ధ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయకమిటీ చైర్‌పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో అమ్మవారి తీర్ధమహోత్సవం ఘనంగా జరిగాయి. అమ్మవారి తీర్ధ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి తెల్లవారు జామునుండే వేలాది మంది భక్తులు పోటెత్తి అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించు కోవడానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎపి మెడికల్‌కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు ఆలయానికి వచ్చి అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్ధమహోత్సవం సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ అన్నసమరాధనతో పాటు దర్శనానికి వచ్చే భక్తులకు ప్రసాదాన్ని అందజేసారు. ఆదివారం సాయంత్రం ఆలయంలో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డాక్టర్ నరసింగరావు, కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ప్రత్యేక పూజలు నిర్వహించి డబ్బు వాయిద్యాలతో ఉత్సవ విగ్రహాన్ని బయటకు తీసుకు వచ్చి గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచారు, భారీ మందుగుండు సామాగ్రి కాల్చుతూ నేల వేషాలుతో అమ్మవారి పల్లకీ ఊరేగింపులో నిర్వహించగా ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు హాజరై విజయవంతం చేసారు. అనంతరం పల్లికీలో ఉన్న ఉత్సవ విగ్రహాన్ని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డాక్టర్ నరసింగరావు, కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రొబ్బా నాగభూషణంరాజు, పాడేరు ఉపసర్పంచ్ బూరెడ్డి రాము నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, డి. బాబురావు, బాలన్నమాస్టార్, ఉప్పల వెంకటరత్నం, కురుసా ఉమా మహేశ్వరరావు, తమర్భ ప్రసాదనాయుడు, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, బాబురావు, బాలన్న, సిద్దినాతి కొండలరావు, దాసరి నాగు, కొట్టగుల్లి కొండాజీ, కొట్టగుల్లి నాగేంద్ర, బోనంగిరమణతదితరులు ఊరేగింపుగా పల్లకీని మోసారు. పల్లకీ ఊరేగింపులో భారీ మందు గుండుసామాగ్రిని కాల్చారు. పాంగి మత్స్య కొండబాబు, గౌరీశంకర్, ధర్మారావు, జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి, వెయ్యాకుల సత్య నారాయణ, డివిఎం అప్పలరాజు, (మూర్తి) శ్రీనాధు శ్రీను, బిజెపి సీనియర్ నాయకురాలు కురుసా పార్వతమ్మ, గిడ్డి వరలక్ష్మి, పూసర్లగోపి, కారందేముడు, అల్లాడ నాగేష్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వేలాది మంది భక్తులు అమ్మవారి పల్లకీ ఊరేగింపులో పాల్గొన్నారు. అమ్మవారి పల్లకీ ఊరేగింపుతో పాడేరు పట్టణంలో సందడిగా మారింది. పల్లకీ ఊరేగింపులో మందు గుండు సామాగ్రికాల్చుతూ పెద్ద ఎత్తున పల్లకీ ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసారు.



# ఐటిడిఎపిఓ అభిషేక్ చేతులమీదుగా..

## 29న అల్లూరి, మల్లుదొర విగ్రహాల ఆవిష్కరణ

కొయ్యూరు, జనవరి21, ప్రభాతవార్త



ఈనెల29న మండలంలోని కాకరపాడు జంక్షన్‌లో అల్లూరిసీతారామరాజు, మల్లు దొర విగ్రహాలను పాడేరు ఐటిడిఎపిఒ అభిషేక్ చేతులమీదుగా ఆవిష్కరణ చేయనున్నట్టు జాతీయ అల్లూరిసీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలిపారు. ఈమేరకు కాకరపాడులో విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం కేటాయించిన మూడు సెంట్ల స్థలంలో స్థూపాలను నిర్మిస్తున్నారు. ఈ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి అభిమానులు విధిగా హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ అల్లూరిసీతారామరాజు యువజన సంఘం కార్యదర్శులు శ్యామలవరలక్ష్మి. అంబటి వరహాలరాజు, లకాక్కులబాబ్జీ, కార్యవర్గసభ్యులు పల్లా భాస్కరమణి, పంచాడవెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైక్‌లు ఢీ..యువకుడు మృతి



కొయ్యూరు, జనవరి21, ప్రభాతవార్త

రెండుబైక్‌లు ఢీకొన్న సంఘనటలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరోఇద్దరు గాయాలపాలై విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న సంఘటనపై కొయ్యూరు ఇన్‌ఛార్జి ఎస్ఐ లోకేష్‌కుమార్ అందించిన వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లిజిల్లా, గొలుగొండ మండలం, కొంగశింగి గ్రామానికి చెందిన కె.రవితేజ(20) తన ద్విచక్రవాహనంపై ఈ శనివారం అర్ధరాత్రి సుమారు 1గంట(తెల్లారితే ఆదివారం) సమయంలో తన స్నేహితుడ్ని చోద్యం దింపి, తిరిగి స్వగ్రామం వస్తుండగా, అదేసమయంలో గొలుగొండకు చెందిన సప్పా సూర్యకుమార్, సీమవరపుమధు అనే ఇద్దరు యువకులు తమ బైక్‌పై కేడిపేటనుండి గొలుగొండ వెళ్తుండగా, మండలంలోని కొండగోకిరి పంచాయితీ, గుజ్జుమానుపాకలు వద్ద రెండుబైక్‌లు బలంగా ఢీకొట్టుకోవడంతో రవితేజ అక్కడికక్కడే మృతిచెందగా, సూర్యకుమార్, మధు తీవ్రంగా గాయాలపాలవడంతో వారిని విశాఖ కెజిహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టుఎస్ఐ లోకేష్‌కుమార్ తెలిపారు.

# అంగన్‌వాడీలకు నోటీసులు జారీ చేసిన పోలీసులు : ఎస్ఐ వెంకయ్య, టి.రఘునాధరావు

రాజవొమ్మంగి, జనవరి 21, ప్రభాతవార్త

అంగన్‌వాడీలు 22 తేదీన తలపెట్టిన చలో విజయవాడకు వెళ్ళడానికి అనుమతులు లేవని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్ఐలు వెంకయ్య, టి. రఘునాధరావు తెలిపారు. ఉన్నతస్థాయి అధికారులు నుండి ఆదేశాలు వచ్చిన నేపద్యంలో నోటీసులకు అంగన్‌వాడీల నాయకులు, అంగన్‌వాడీవర్కర్లు, హెల్పర్లుకు నోటీసులు ఇవ్వడంజరిగిందన్నారు. మండలంలో పలు ప్రాంతాల్లో పోలీసు చెక్ పోస్టులను ఏర్పాటు చేసామన్నారు.


CLASSIFIEDS


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, undersigned Anish Pasila (old name), s/o Kondabbai Pasila, 31-10-1/1/8, F.No.401, KSR Paradise Apt, Satavahana Nagar, Kurmannapalem, Visakhapatnam, 530046. changing my name from Anish pasila (Old name) to Enosh Robinson Pasila (New name). Henceforth, I am being called as Enosh Robinson Pasila for all future purposes.
(Ro.No.45872)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# మరణించిన జీవించే ఉండే వ్యక్తి ఆడారి తులసిరావు

## యలమంచిలిలో తులసిరావు స్వర్గభూమి వద్ద ఆడారి తులసీరావు విగ్రహం ఏర్పాటు

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

యలమంచిలిలోని స్వర్గీయ ఆడారి తులసిరావు స్వర్గభూమి నందు తులసిరావు విగ్రహా ప్రతిష్ట మహోత్సవం ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్ పిల్లా రమాకుమారి, వేద పండితుల మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు చేసి స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ మరణించిన జీవించి ఉండే వ్యక్తి స్వర్గీయ ఆడారి తులసిరావు అని వివరించారు. రైతుల సంక్షేమం కోసం వారి ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం మిగతా 8లో



# ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌లోనూ చంద్రబాబు అవినీతి మార్క్



## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

కేంద్ర ప్రాజెక్టులోనూ చంద్రబాబు దోపిడీకి పాల్పడ్డాడని, బాబు బినామీ సంస్థ టెరాసాఫ్ట్‌కు బ్లాక్ లిస్ట్ నుంచి తొలగించి మరీ ప్రాజెక్ట్ అప్పగించారని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తెలిపారు. సోషల్ మీడియా లో ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. నాసిరకం పనులతో నిధులు దోపిడీ చేశారని చివరకు సీఐడీ దర్యాప్తులో బాబు ముఠా అవినీతి బట్టయబలయ్యిందని విజయసాయిరెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ఏపీ ప్రజలు ఎప్పటికీ నమ్మరు 2004, 2009లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు మిగతా 8లో

# గాజువాక వైసీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం




8లో

# భీమిలి నియోజకవర్గంలో జరగనున్న భారీ బహిరంగ సభ పరిశీలన

## రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి




8లో

# ఏయూలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

## రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు



8లో

# కొణతాల రామకృష్ణ జనసేనలో చేరుతున్నట్లు ప్రకటన



8లో

# శ్రీరామ రథయాత్రలో పాల్గొన్న జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ



8లో

## విజనరీ లీడర్ ఏపీ సీఎం

# జగన్మోహన్‌రెడ్డితోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

10వ వార్డులో జనంలో జనం కోసం 23వ రోజుకు -23వ రోజు 9కిలోమీటర్ల మేర కొనసాగిన పాదయాత్ర : తూర్పునియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి



8లో

# పట్టుబడిన నగదు సీజ్

## దర్యాప్తు చేస్తున్న పోలీసులు



9లో

# ఆలయాలలో అపార్ట్‌మెంట్లలో, గృహాలలో, పార్కుల్లో విశేష కార్యక్రమాలు



8లో

# వైసీపీ ప్రభుత్వం ఇంటికి వెళ్తే తప్ప రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడదు



## టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని నిలువుదోపిడి చేయడానికే వైసీపీ అధికారంలోకి వచ్చిందని టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఏద్దేవా చేశారు. ఈసందర్భంగా ఆయన జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ తాడేపల్లికి పరిమితమై రాష్ట్ర పరిపాలన గాలికి వదిలేశారు అని అన్నారు. ప్రజలను జగన్ మభ్యపెట్టి మరల అధికారంలోకి రావాలని చూస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానిన కాలరాస్తూ దళితులు పై దాడులు చేసి సిగ్గులేకుండా జగన్ అంబెద్కర్ విగ్రహం ఆవిష్కరించారు అని అన్నారు.అంబేద్కర్ మిగతా 8లో

# చిరుధాన్యాలతో ఆయోధ్య రామమందిర రూపం



## శ్రీరాముని ప్రతిష్ట పురస్కరించుకుని తీర్చిదిద్దిన విశాఖ చిత్రకారుడు

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

దేశ ప్రజలంతా శతాబ్ధాలుగా ఎదురుచూస్తున్న ఆయోధ్య రామమందిరం ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో విశాఖ నగరానికి చెందిన చిత్రకారుడు మోకా విజయకుమార్ ఒక ప్రత్యేకమైన అంశంతో ఆయోధ్య రామమందిరం , శ్రీరామచంద్రుడి చిత్రాన్ని తీర్చిదిద్దారు. చిరుధ్యాన్యాలనున (మిల్లెట్స్) మిగతా 8లో

# చంద్రబాబు ఓ పెద్ద మోసగాడు

## ఆయన మాటలను గిరిజనులు నమ్మరు -పాడేరు శాసనసభ్యులు, అరుకు పార్లమెంటు సమన్వయకర్త కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



9లో

# కరాస పోలీస్ క్వార్టర్స్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్



9లో




## మరణించిన జీవించే ఉండే వ్యక్తి ఆడారి తులసిరావు

7వ పేజీ తరువాయి..

ఆలోచించే వ్యక్తి స్వర్గీయ తులసిరావుని ఆయన కొనియాడారు. పాడి..పాల ఉత్పత్తుల్లో నూతన ఒరవడని సృష్టించిన రైతుల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి అని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో విద్య...వైద్య ఆరోగ్యానికి ఎంతో కృషి చేసిన ఘనత తులసిరావుకి చెందుతుందని అన్నారు. నాన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రాజకీయాలతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా విస్మరించకుండా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్లు విశాఖ డైరీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వివిధ వార్డుల కార్పొరేటర్లు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో ఆయోధ్య రామమందిరం రూపం

7వ పేజీ తరువాయి..

వినియెగాంచి వారం రోజులుగా దాదాపు నిత్యం 8గంటలకు పైగా శ్రమించి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారు. ఆయోధ్యలోని రామమందిరం నమూనా శ్రీరామ చంద్రుని రూపాలను ఒకే చిత్రంలో తీర్చిదిద్దారు. సహజత్వం ఉట్టిపడే విధంగా ఈ చిత్రాన్ని ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దారు. 2023ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సిరిధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. దీనిని పురస్కరించుకుని ప్రజల్లో సిరిధాన్యాదలపట్ల అవగాహన పెంచాలనే ఉద్దేశంతో విజయ్‌కుమార్ పనిచేస్తున్నారు. సామాజిక సందేశాన్ని కళకు జోడిస్తూ విధంగా వివిధ ఉత్సవాలు పండుగలు, ప్రత్యేక రోజులను ప్రతిబింబిస్తూ అనేక చిత్రాలలను చిరుధాన్యాలతో తీర్చిదిద్ది ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల విశాఖపట్నం, హైదరాబాద్, న్యూఢిల్లీకి నగరాలలో జరిగిన జి 20 సదస్సుల్లో సైతం తనాఉ తయారుచేసిన చిరిధాన్యాల చిత్రాలను ప్రదర్శించి రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రముఖుల నేతల ప్రశంసలు అందుకున్నారు.

## ఆలయాలలో అపార్ట్మెంట్‌లో గృహలలో పార్క్‌లలో విశేష కార్యక్రమాలు

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

జగదభిరాముని ఆయోధ్యలో ప్రాణప్రతిష్ట సందర్భంగా సీతమ్మధార నగరంలో విస్తృతంగా అనేక ఆలయాలలో ఆపార్ట్మెంట్‌లో, గృహాలలో, పార్కులలో విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భజనలు, కీర్తనలు, సందరకాండ పారాయణ, హనుమాన్ చాలీసా పారాయణము జరుగుతునాన్నయి. కార్యకర్లఉ కుటుంబాలతో సహా పాల్గొని విజయవంతం చేయాలని మా మనవి కార్యక్రమాలు జరిగే స్థలాలు గురువాయూర్ కృష్ణ మందిరం, నార్త్ ఎక్స్‌టెన్సన్, సీతమ్మధార, బృందావన్ పార్క్ టిపిటి కోలనీ, రామమందిరం పాతవెంకోజీ పాలెం, శివాలయం జ్ఞానానంద ఆశ్రమం, వెంకోజీ పాలెం, ను రామాలయం, చైతన్యనగర్, మద్దిలపాలెం, రామాలయం సింహాద్రిపురం కృష్ణ మందిరం, ఇసుకతోట అభయాంజనేయ ఆలయం సీతమ్మధార, పంచాచతన ఆలయం హెచ్‌బి కాలనీ, శివాలయం, కెఆర్‌ఎం కోలనీ, ఇంకా అనేక ప్రదేశాలలో జరుగుచున్నాయని తెలిపారు.

## ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌లోనూ చంద్రబాబు అవినీతి మార్క్

7వ పేజీ తరువాయి..

చేయడంలో కాంగ్రెస ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఏపీ కీలక పాత్ర పోషించిందని అయితే ఏపీ అవసరాలు తీర్చాల్సిన సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ వ్యవహరించిన తీరు నుంచి ఏపీ ప్రజలు పెద్ద గుణపాఠం నేర్చుకున్నారని, రాష్ట్ర ప్రజలు పామునైనా నమ్ముతారేమో గానీ కాంగ్రెసను మాత్రం నమ్మరని అన్నారు. 79లక్షల మందికి ఆసరా పంపిణీ రాష్ట్రంలో మంగళవారం నాలుగో విడత ఆసరా పంపిణీ చేయనుండడంతో పొదుపు మహిళల జీవితాల్లో వెలుగులు నింపడనున్నాయని విజయసాయిరెడ్డి అన్నారు. చేయూత ఆసరా, సున్నా వడ్డీ పథకాలతో అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబన ఏర్పడిందని అన్నారు. పాడి పశువులు కిరాణ, వస్త్ర దుకాణాలతో స్వయం ఉపాధిలో మహిళలు దూసుకుపోతున్నారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పేద మహిళల ఆత్మగౌరవం మరింత పెరిగిందని అలాగే ఆర్థిక వ్యవస్థకూ ఊతం లభించిందని అన్నారు. రాష్ట్రంలో 79లక్షల మంది మహిళల జీవితాల్లో సమూల మార్పులు చోటుచేసుకున్నాయని, గత 56నెలల్లో రూ. 1,54,929.92 కోట్ల రుణాలు అందించారని ఈ రుణాలపై వడ్డీ భారం కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో గణనీయంగా తగ్గిన పేదరికం తాజా మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఆశాజనకమైన అభివృద్ధిని సూచించిందని రాష్ట్ర జనాభాలో కేవలం 6శాతం మంది మాత్రమే పేదరికంలో ఉన్నారని నివేదిక వెల్లడించిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో లబ్ధిదారులకు ఆహార పంపిణీ గృహహ నిర్మాణం, డీబీటీ ద్వారా నగదు బదిలీ జరగడం పేదరికం నిర్మూలనకు బాటులు వేశాయని అన్నారు. అయితే తదుపరి సర్వే నాటికి పేదరికం 1శాతం మాత్రమే ఉంటుందని అంచనా వేస్తున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వం ఇంటికి వెళ్తే తప్ప రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడదు

7వ పేజీ తరువాయి..

విగ్రహాన్ని తాకే అర్హత సీఎం జగన్‌కు లేదు అని, అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే ఎస్మా ప్రయోగించారు. జగన్ రాష్ట్రంలో మహిళలు కు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో వైసీపీకి రాష్ట్ర ప్రజలు రాజకీయ సమాధి కట్టనున్నారు. వైసీపీ ప్రభుత్వానికి కేవలం 80రోజులు మాత్రమే సమయం ఉందనన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి విశాఖలో భూకబ్జాలు, దోపిడీలు పెరిగాయన్నారు. రామానాయుడు స్టూడియోను కొట్టేయాలని వైసీపీ నాయకులు చూస్తున్నారని తెలిపారు. రామానాయుడు స్టూడియో దోపిడీ పై మా ఎమ్మెల్యే వెలగపూడి సుప్రీంకోర్టులో కేసు వేశారు. రామానాయుడు స్టూడియో విషయంలో సుప్రీంకోర్టు వైసీపీకి మొట్టికాయలు వేసిందన్నారు. రామానాయుడు స్టూడియోను దోచుకోవడం కోసం వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌ను మార్చారు. వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్ మార్పుకున్నారు అని తెలిపారు. మా ప్రభుత్వం రాగానే మాస్టర్ ప్లాన్‌ను మార్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి అని తెలిపారు. జగన్ విశాఖను గంజాయికి దోపిడీలకు రాజధాని చేశారు. రామానాయుడు స్టూడియో వ్యవహారంలో సీఎం జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలి అమరావతి టీడీఆర్‌లు పొందినవారు రానున్న రోజులలో జైలుకు వెళ్లడం ఖాయం వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ మార్పులు పై న్యాయపోరాటం చేస్తాం అని అన్నారు.ప్రభుత్వ డబ్బులతో వైసీపీ నేతలు వారి సొంత స్థలాలకు రోడ్లు వేసుకుంటున్నారు. ఎన్నికల కమిషన్ అవకతవకలకు పాల్పడ్డారని కలెక్టర్‌ను సస్పెండ్ చేయడం శుభపరిణామం అని అన్నారు. అధికారులు ఇప్పటికైనా వైసీపీ నాయకులకు ఉతుంగా కాకుండా నిజాయితీగా పని చేయాలని కోరారు.

## ఏయూలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త



ఆంధ్రయూనివర్సిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్స్ నందు జరిగిన సంక్రాంతి సంబరాలను నిర్వహించిన ప్రదేశంలో బీజేపీ విశాఖపట్నం, పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో సంక్రాంతి సంబరాలను ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించిన నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సంబరాలలో పాల్గొని పండుగ జరుపుకున్నారు. కానీ ఆ తరువాత జరగాల్సిన శుభ్రత కార్యక్రమం మాత్రం ఇక్కడ జరగలేదని మా దృష్టికి వచ్చినందువల్ల మానవతా బాధ్యతగా మేమే స్వయంగా 50మంది కార్యకర్తలతో కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టి చెత్తను మొత్తాన్ని గోనె సంచులలో కట్టి పారిశుద్ధ్య కార్మికులకు అందించి ఈ యొర్డ్ మైదానాన్ని శుభ్రం చేశామని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అంటే ఏచేసినా బాధ్యతగా చేస్తుందని ఏ తప్పులు దొర్లినా వాటిని తామే స్వయంగా రంగంలోకి దిగి ఎవరి నిర్లక్ష్యం వల్లనో ప్రజలకు ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగినా వెంటనే పరిష్కరిస్తుందని బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు ఆనందాన్ని అందించడమే కాకుండా చెత్తను శుభ్రం చేయడంలో కూడా ముందుంటారని దానికి నిదర్శనం శుభ్రం చేయకముందు శుభ్రం చేసిన తరువాత ఉన్న ఈ మైదానమేనని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈకార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాణి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వరరావు బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు టి భాషా, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధోని నాగరాజు, కురాడ పావని, చెప్పెటి లీలావతి, రామకృష్ణ కె వి రమణ, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాజువాక వైసీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

గాజువాక బీసీ రోడ్డు బీఎస్ఆర్ కళ్యాణమండపంలో వైసీపీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి నియోజక వర్గం ఇంచార్జి ఉరుకూటి రామ చంద్రరావు పాల్గొని ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన భీమిలి నియోజకవర్గంలో నిర్వహించే ఎన్నికల శంఖారావం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ఇతర పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, వివిధ వార్డుల కార్పొరేటర్లు, తిప్పల వంశీరెడ్డి, బొడ్డు నరసింహపాత్రుడు, భూపతిరాజు సుజాత, ఇమామ్, రాజాన రామారావు, జిల్లా రాష్ట్ర నాయకులు, వివిధ శాఖల డైరెక్టర్లు, వివిధ వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు ఇంచార్జిలు పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొణతాల రామకృష్ణ జనసేనలో చేరుతున్నట్లు ప్రకటన

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

అనకాపల్లిలో జరిగిన ఆదివారం నాడు జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జనసేన పార్టీలో చేరుతున్నట్లు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అతి త్వరలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కలవ నున్నట్లు తమ అభిప్రాయాన్ని తెలియజేసి పార్టీలో చేరుతానని చెప్పారు. కొణతాల రామకృష్ణ నిర్ణయాన్ని అభిమానులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఆయన నిర్ణయాన్ని స్వాగతించి నట్లు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రామకృష్ణని గజమాలలుతో అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమ సేవలను జనసేన పార్టీ తరుపున చేస్తానని వివరించారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలు అలోచనలు పేదల పట్ల ఆయనకు వున్న ప్రేమ నన్ను ఆకర్షించిందని తెలిపారు.

## భీమిలి నియోజకవర్గం జరగనున్న భారీ బహిరంగ సభ పరిశీలన

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఈనెల 27న భీమిలి నియోజకవర్గంలో జరగనున్న భారీ బహిరంగ సభ జరగనుంది ఈ బహిరంగ సభకు అవసరమైన స్థలం పరిశీలన కోసం రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ఇతర ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు.

## శ్రీరామ రథయాత్రలో పాల్గొన్న ...

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

బీచ్ రోడ్డులో కాళీమాత ఆలయం నుంచి శ్రీరామ రథయాత్ర ను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు ఇతర ప్రజా ప్రతినిధులతో విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ స్వామివారి రథయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు అతే విధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అయోధ్యలో శ్రీరామల వారి సేవలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## విజనరీ లీడర్ ఏపీ సీఎం..

విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

ప్రతి గడపగడపకు సంక్షేమం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు 23వ రోజు ఆదివారం స్థానిక జీవీఎంసీ 10వ వార్డు 24, 25వసచివాలయం పరిధి సుందర్ నగర్, ఆదర్శనగర్ కొండవాలు ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించామని ప్రతి గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సంక్షేమం అభివృద్ధి రెండు వారదులుగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసికుంటున్న పారిశ్రామిక ప్రోత్సాహక నిర్ణయాలతో గతంలో ఎన్నడూలేని విధంగా ముఖేష్ అంబాని, టాటా, బిర్లా, ఆదానీ, అర్సెలర్ మిట్టల్, సంఘ్వీ, భజాంకా, భంగర వంటి పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నారని ఎన్ఫొసిస్ విప్రో, అమెజాన్ బీఈఎల్ రాడ్ స్టాండ్, తదితర దిగ్గజ ఐటీ కంపెనీలు విశాఖలో కార్యకలాపాలను ఇప్పటికే ప్రారంభించాయన్నారు. బ్లూస్టార్ డైకిన్, డిక్సన్, టీసీఎల్, మునోత తదితర అనేక ఎలక్ట్రానిక్ కంపెనీలు ఏపీలో తమ కార్యకాలాపాలను ప్రారంభించడమే కాకుండా విస్తరణ కార్యక్రమాలను ప్రారంభించడమే కాకుండా విస్తరణ కార్యక్రమాలను చేపట్టాయి అలాగే 2022-23లో రాష్ట్ర ప్రభుత్వం 3లక్షల 32వేల కోట్లను ఆకర్షించిందని ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ చెప్పింది అంతేకాదు 2019నుంచి చూసుకుంటే ఏకంగా ఎనిమిది లక్షల 41వేల కోట్ల పెట్టుబడులను ఏపీ ప్రభుత్వం ఆకర్షించిందని ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ చెప్పుకొచ్చారు. ఇది పారిశ్రామిక రంగంలో జరిగిన అభివృద్ధికి చిన్న టీజర్ లాంటిదన్నారు. కావున వచ్చే ఎన్నికలలో మీ అందరి దీవెనలు మీ అందరి మద్దతు అందజేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మత్స్యకార చైర్మన పేర్ల విజయ్‌చందర్, ఎస్‌సి జోనల్ ఇంచార్జి ఆల్లంపల్లి రాజబాబు, బొండా శ్రీను, చొక్కర శేఖరరావు, రామన్న పాత్రుడు, పతివాడ వెంకటలక్ష్మి, కారి శ్రీలక్ష్మి, మందా రెడ్డి, నారాయణ, కర్రి ప్రసాద్, ముద్దాడ కృష్ణ, రామారావు, కనకల కృష్ణ గురువులు రామకృష్ణ, చలం మొల్లి హేమంత్ సాయి, శిరీష, సకీనా గ్రామ పెద్దలు కన్వీనర్లు, అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## విసి ఆచార్య ప్రసాదరెడ్డికి న్యాయవాదుల అభినందనలు

జగదాంబ, జనవరి 21, ప్రభాతవార్త



ఆంధ్రా యూనివర్సిటీ అభివృద్ధికి ఎంతో విశేష కృషిచేసి రెండోసారి ఎయు వైస్‌చాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డికి శనివారం పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.దీనిలో భాగంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్, విశాఖజిల్లాకోర్టు సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్, స్పెషల్ జడ్జి టి.వి.రమణా రావు, ఎఎఫ్ అధ్యక్షుడు వాగుపల్లి ఎఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు చిన్నారావు, ఎఎఫ్ నగర కన్వీనర్ బంటు కృష్ణారావు తదితరులు ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన చాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

## కొణతాల రామకృష్ణ ఎంపీగా పోటి చేయాలి

### రాబోయే ఎన్నికలలో వైసీపీకి అభ్యర్ధులే కరువవుతారు -వారందరూ

### తక్షణమే వైసీపీని వీడి బయటకురావాలి : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖసిటీ, జనవరి 21 ప్రభాతవార్త



రాష్ట్రంలో సీనియర్ నాయకుడిగా ఉన్న కొణతల రామకృష్ణజనసేన పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆకాంక్షించారు. కొణతాల రామకృష్ణను తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలుసుకొని అభినందనలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం రామ్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలోకి ముందుగా చేరిన వారిలో కొణతల రామకృష్ణ ఒకరు అన్నారు. ఆ తరువాత జనన్ వైఖరీ నచ్చకపోవడంతో పార్టీ నుంచి దూరమైన రామకృష్ణ సదీర్ఘకాలం తటస్థంగా ఉన్నప్పటికీ ఎట్టకేలకు జనసేన ద్వారా ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షను మరింత బలోపేతం చేసుకున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఖరితో రాబోయే ఎన్నికలో పోటీ చేసేందుకు కనీసం అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుందని రామ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే వైసీపీకి చెందిన అనేక మంది సీనియర్ నేతలు రాజీనామా చేసి బయటికి వచ్చారని మరికొద్ది రోజులలో వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుందన్నారు. అయితే ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు నేతలు వైయస్ జగన్‌కు తొత్తులుగా మరి తమ సొంత ప్రాంతాన్నేభ్రష్టు పట్టిస్తున్నారని తీవ్రంగా వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం - జనసేన కూటమి ఘన విజయం సాధించడం ద్వారా వైసీపీ భూస్థాపితం అవుతుందన్నారు.

## ఆర్టీసి ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలి

విశాఖసిటీ, జనవరి 21 ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ జోనల్ అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ డిమాండ్‌చేసారు. ఆదివారం మద్దిలపాలెం డిపో వద్ద తమ యూనియన్ ఆధ్వర్యంలో చేసిన ఆందోళన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సీనియారిటీ ప్రకారం దార్టులు వేయాలన్నారు. తమకోసం ఇచ్చిన 1-2019 సర్క్యులర్‌ను యధాతథంగా అమలు చేయాలన్నారు. రద్దు చేసిన షెడ్యూల్స్ పునరుద్ధరించాలన్నారు. తాము పెట్టిన సిక్‌లకు జీతాలు ఇవ్వాలన్నారు. ఏఏఏస్ ,వార్షిక ఇంక్రిమెంట్ వెంటనే అమలు చేయాలన్నారు. అక్రమ ట్రాన్స్‌ఫర్‌లను రద్దు చేయాలన్నారు. అన్ని కేటగిరిల్లో గ్రేడ్ 1 ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. సిబ్బందిపై కక్ష్య సాధింపు చర్యలు విడనాడాలన్నారు. స్పేర్స్, టూల్స్ సకాలంలో సక్రమంగా ఇచ్చి సంస్థ వెహకల్స్ కండిషన్స్ ను మెరుగుపరచాలన్నారు. మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్క్రమంలో డిపో ఉద్యోగులు అధ్యక్షుడు ఎం.ఇ.రావు. కార్యదర్శి పాలపర్తి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బాబు ష్యూరిటీ

అగనంపూడి, జనవరి 21, ప్రభాతవార్త



విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో అగనంపూడి దొంకాడ గ్రామంలో బూతు నెంబరు 16లో ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమమును టెలిగ్రామ్ బాట్ ద్వారా ఆన్లైన్ చేసి బాండ్లను అందించడం జరిగింది. ఈసందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ టిడిపి పార్టీ రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజలకు వివరించడం జరిగింది ఈకార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, 16నెంబర్ బూత్ ఇంచార్జ్ గొల్లవిల్లి నూకరాజు, కత్తి తిలక్, బొబ్బరి పెంటారావు అండిబోయిన మంగరాజు, గురుమూర్తి, మేడిశెట్టి వెంకటేశ్ సంద్రపాటి జోగారావు పాల్గొన్నారు.

## పార్టీల్లో ఐక్యతను తీసుకురావలసిన అవసరం ఉంది: సిపిఐ



విశాఖసిటీ, జనవరి 21 ప్రభాతవార్త

దేశంలోని కమ్యూనిస్టు పార్టీల్లో బలమైన ఐఖ్యతను తీసుకురావలసిన అవసరం ఉందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని రాఘవేంద్రరావు అభిప్రాయపడ్డారు. విశాలంధ్ర బుక్ హౌస్, ప్రజాశక్తి బుక్ హౌస్ ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి సభ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మాజీ శాసన మండలి సభ్యులు ఎం.వి.ఎస్ శర్మ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రాఘవేంద్రరావు మాట్లాడుతూ దేశంలోని కమ్యూనిస్టు పార్టీలు రాబోయే కాలంలో ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని అన్నారు. కమ్యూనిస్టే పార్టీలు తమ బలహీనతలను గుర్తించి ఐక్యతలను సాధించాలని అభిప్రాయపడ్డారు. రష్యా విప్లవ స్ఫూర్తితో మనదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైనతరువాత కమ్యూనిస్టులు ఎన్నో త్యాగాలు చేశారని చెప్పారు. రష్యాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని విజయవంతం చేయడం కోసం ఎత్తుగడలతో కూడిన విప్లవ కార్యాచరణను లెనిస్ అనుసరించారని చెప్పారు. 17 ఏళ్ల వయస్సులోనే జార్ చక్రవర్తి నిర్బంధాన్ని లెనిన్ ఎదుర్కొన్నారని తెలిపారు. దేశం నుంచి బహిష్కరణకు గురై ప్రవాసంలో ఉన్నప్పుడు రష్యాలో విప్లవ పరిస్థితులు పరిపరిపక్వమయ్యాయని భావించి తిరిగి వచ్చి విప్లవాన్ని సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిఎన్ క్షేత్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు భరోసా రాష్ట్రానికి భవిష్యత్తు పవన్‌కళ్యాణ్‌కే సాధ్యం

### పిఏసి సభ్యులు గాజువాక ఇంచార్జి కోనతాతారావు

అగనంపూడి, జనవరి 21, ప్రభాతవార్త



ఈ ర్యాలీలో వివిధవార్డుల్లో వున్న గ్రామాలు సందర్శించి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలెందుర్కొంటున్న ఇబ్బందులు కొత్త పరిశ్రమలు రాక ఉపాది లేక యువత ఎదుర్కొంటున్నా కష్టాలతో పాటు వైసీపీ నాయకులు చేస్తున్న భూఆక్రమణలు ఆరాసాకాలు దౌర్జన్యాలు గూర్చి తెలుసుకున్నారు. ఈరోజు ప్రజల తెలియచేసిన వాటిలో ప్రధాన సమస్యలు ఉక్కు ప్రైవేటీకరణ ఉక్కు నిర్వాసితుల ఉపాధి, ఫార్మ నిర్వాసితుల సమస్య స్థానికులకు ఉపాధి కల్పన మౌలిక వసతులులేమి ధరలు పెరుగుదల మొదలగు సమస్యలు తెలియజేశారు. ఇక్కడ సమస్యలు పరిష్కారంకావాలన్నా యువతకు భరోసా, రాష్ట్రానికి మంచి భవిషయత్తు కూడా పవన్ కళ్యాణ తోటే సాధ్యమని కోన తాతారావు అన్నారు. జనసేన టిడిపి ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అందుకు ప్రజలతో జనసేన పార్టీ శ్రేణులు మమేకమై వారికి అండగా ఉండాలనేది ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ బైక్ ర్యాలీలో 2500పైగా బైక్‌లు వేల సంఖ్యలో జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గగడశాల అప్పారావు తిప్పల రమణారెడ్డి వార్డు ఇంచార్జి గవర సోమశేఖర్ రావు కాదా శ్రీను, మేడిశెట్టి విజయ్, సిరసపల్లి కనకరాజు, వచ్చిన జనార్ధన్ శ్రీకాంత్, ఇందల వెంకటరమణ, కరణం కనకరావు దుల్ల రామనాయుడు, బలిరెడ్డి నాగేశ్వరరావు, రౌతు గోవింద్ కోన చిన అప్పారావు, గంధం వెంకటరావు, గొలగాని గోపిచంద్, కొల్లి శివాజీ, గొలకొటి సోమన్న, సంరన భాస్కర్ దాసరి త్రినాథ్, బలిరెడ్డి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కార్యకర్తల ఛలో విజయవాడ,

## తాడేపల్లి క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాలకు అనుమతులు లేవు

### జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ



విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ అంగన్వాడీ కార్యకర్తలు తలపెట్టిన ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి, ఛలో విజయవాడకు అనుమతులు లేనందున అంగన్వాడీ కార్యకర్తలు సమూహాలుగా విజయవాడ వెళదామనే ఆలోచనను విరమించుకుని పోలీసులకు సహకరించాలని, పలువురు రెచ్చగొట్టే మాటలకు స్పందించి ఎటువంటి హింసాత్మకమైన నిరసన కార్యక్రమాలలో పాల్గొని రాదని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనరాదని పోలీసులకు సహకరించి సమయమనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ ఈసందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు , నాయకులకు విజ్ఞప్తి చేశారు.

## అయోధ్య బాల రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా భారీ ఊరేగింపు



ఆరిలోవ, జనవరి 21, ప్రభాతవార్త

అయోధ్యలో బాల రాముని (రామ్ లల్లా) విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నిర్వహిస్తున్న సందర్భంగా ఇది హిందువులకు ఒక సుదినం అని ఆర్ కె స్టోర్స్ దినేష్ మోది అన్నారు. ఈ మేరకు ఆదివారం నగరంలో ఒక భారీ ఊరేగింపును నిర్వహించారు. 2000 మందికి పైగా ఈ ఊరేగింపులో పాల్గొని జై శ్రీరామ్ ... జై జై శ్రీరామ్ అంటూ బాల రాముని రాకను స్వాగతిస్తూ భక్తి పారవశ్యంతో చేసిన నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. ఊరేగింపులో పాల్గొన్న చాలమంది ఇంతమంచి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించినందుకు నిర్వాహకులను ప్రశంసించారు.

## ఆనందంగా సాగిన ఆత్మీయ కలయిక

ఆరిలోవ, జనవరి 21, ప్రభాతవార్త




శ్రీకృష్ణాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ముడసర్లోవ పార్కులో ఆత్మీయ కలయిక ఆనందంగా సాగింది. మూడు దశాబ్ధాల వెనక్కి ఆలోచనలు మళ్ళించి ఆనాడు వారు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన రోజులను గుర్తు చేసుకున్నారు. 1988-1994 మధ్యలో కృష్ణాపురం పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఉదయం నుండి సాయత్రం వరకు పాత రోజులు గుర్తు చేసుకుని ఆటపాటలతో ఆహ్లాదంగా గడిపారు. తమకు విద్య నేర్పించిన ఉపాధ్యాయులు గురువులు రోజా పుష్పం, దీనవల్లి, పోతిరాజు, అప్పలనాయుడు, నాగేశ్వరరావు, జోగారావు, లక్ష్మి, ప్రమీల, రామకృష్ణను ఘనంగా సన్మానించారు. చానాళ్ల తరువాత కలుసుకోవడంతో వీరందరిలోనూ సంతోషం వెల్లివిరిసింది. ప్రతి ఏడాది ఇదే విధంగా అందరూ కలుద్దామని, సమాజ సేవకు కొంత సమయాన్ని కేటాయించాలి తీర్మానించుకున్నారు. ఈ పూర్వ విద్య సమ్మేళన నిర్వహణకు ఎన్ పైడిరాజు, సిహెచ్‌వి అప్పారావు, ఎద్దు అప్పారావు, ఎర్రాజి, వరాహ నరసింహం, అలమండ రమణ, ఈగల అప్పలరాజు, వెంగల పైడిరాజు, ఈగల మురళి తదితరులు ప్రత్యేకంగా కృషి చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ఆరిలోవ, జనవరి 21, ప్రభాతవార్త

జిమ్సర్ ఆసుపత్రి, గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి సౌజన్యంతో 9వ వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి వివిధ వార్డుల ప్రజల నుండి అనూహ్యమైన స్పందన లబించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఆయన చేతుల మీదుగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అన్ని రకాల దంత పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహం పరీక్షలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసీజీ తదితర పరీక్షలు వైద్యశిబిరంలో నిర్వహించారు. అనంతరం రోగికి వ్యాధికి తగ్గట్టుగా ఉచితంగా మందులు అందజేసి సలహాలు, సూచనలు డాక్టర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, మజ్జి రమణి, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, జనసేన నాయకులు దూళి రఘు తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



మద్దిలపాలెం, జనవరి 21, ప్రభాతవార్త

రెండవ రోజు అనగా 21న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రధాన జంక్షన్ అయిన మద్దిలపాలెం వద్ద రవాణా శాఖ, పోలీసు సిబ్బందితో కలిసి రహదారి భద్రతకు సంబంధించిన ప్లే కార్డులతో వాహన చోదకులకు ప్రతి ఒక్కరు రహదారి భద్రతను పాటించాలని అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడిపిన వారికి, సీటు బెల్టు ధరించి నాలుగు చక్రముల వాహనం నడిపిన వాహన చోదకులకు, వారిని అభినందిస్తూ, వారితో పాటు ఉన్న ఇతరులు కూడా స్ఫూర్తిదాయకంగా ఉండేటట్లు పువ్వులు, చాక్లెట్లను వారికి బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్.టి.ఓ బి.వేణు గోపాలరావు, మోటారు వాహనముల తనిఖీదారులు గణేష్ రెడ్డి, మన్మోహన్, సహాయక మోటారు వాహనముల తనిఖీదారులు కె.సుమన్ కుమార్, శ్రీనివాస యాదవ్, పాల్గొన్నారు.

## వారాది సేవలు మరువలేనివి : వైకాపా కార్పొరేటర్లు



గాజువాక, జనవరి 21,ప్రభాతవార్త

ప్రముఖ సంఘసేవకులు, మానవతావాది జన హృదయ నేత స్వర్గీయ వారాది నారాయణరావు సేవలు మరువలేనివని జీవీఎంసీ 40వ వార్డు వైకాపా కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు అన్నారు. ఆదివారం 63వ వార్డు కాకరలోవలో జరిగిన వారాది నారాయణరావు సంస్మరణ సభలో వారు పాల్గొని వారాది చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి వారాది చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## సామాజిక సేవ అన్నింటికన్నా గొప్పది

### -సౌత్ ఏసీపీ త్రినాథ్, భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక, జనవరి 21,ప్రభాతవార్త

సమాజానికి మేలు చేకూర్చేలా చేపట్టే సేవలు చిర స్థాయిగా నిలుస్తాయని సౌత్ ఏసీపీ టి.త్రినాథ్, గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగ రావులు అన్నారు. అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ చేపడు తోన్న 208వ సామాజిక సేవలో భాగంగా కొత్త గాజువాక హైస్కూలు రోడ్డులో ఆదివారం పేదలకు నిత్యవసర సరకులు, వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా వీరు పాల్గొని మాట్లాడారు. పేద వర్గాలు, దివ్యాంగులు, రైతులు ఇలా ఆయా రంగాలను గుర్తించి ఇతోధికంగా సాయమందించడం గొప్ప విషయమని అన్నారు. అమ్మపేరుతో ట్రస్టుని నెలకొల్పి రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తుండడం శుభపరిణామం అన్నారు. ప్రచారం కన్నా ప్రజా సేవే గొప్పదని నమ్మిన ట్రస్టు సభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ట్రస్టు అధ్యక్షుడు భాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాటా శ్రీనివాస్, డా.హేమలత, పల్లా చినతల్లి, యువశ్రీ, అయ్యలనాయుడు, మెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చినహామీలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి

### గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక, జనవరి 21,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఇచ్చినహామీలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని గాజు వాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గాజు వాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో గాజువాక బిసి రోడ్డులోని టీఎన్ఆర్‌లో ఆది వారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న భీమిలిలో జరుగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎన్నికల శంఖారావాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు. 2024లో మళ్లీ వైఎస్ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రి చెయ్యాలని అన్నారు. 2019 అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ది అని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలవారికి అమ్మఒడి, విద్యాదీవెన, రైతు భరోసా, ద్వాక్రా రుణాలు, నాడు నేడు ద్వారా పాఠశాల భవనాలు పునర్నిర్మిస్తూ ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, నాటికి నూరుశాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిదే అని అన్నారు. సమావేశంలో గాజువాక ఇంచార్జ్ ఉరుకుటి రామచంద్రరావు (చందు) మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, కార్పొరేటర్లు, తిప్పల వంశి రెడ్డి, కేబుల్ మూర్తి, రాజాన రామారావు, భూపతి సుజాత, ఇమ్రాన్, గుడివాడ అతీను, ఇల్లపు ప్రసాదు, పరదేశీ, దొడ్డి రమణ, పల్లా చిన్న తల్లి, ధర్మాల శ్రీనివాసరావు, యువశ్రీ, మంజుల వార్డు అధ్యక్షులు ఇన్చార్జిలు డైరెక్టర్లు, కన్వీనర్లు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా కాకి అప్పన్న పరస మహోత్సవం



గాజువాక జనవరి 21, ప్రభాతవార్త

మల్కాపురంలో శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ మహోత్సవమను కీ.శే.కాకి అప్పలరెడ్డి (అప్పన్న) జ్ఞాపకార్థమై బ్రహ్మాండమైన పరస జరుపబడునని తెదేపా జిల్లా నాయకులు, జీఎస్ అనసేయస్వామి ఆలయ మాజీ ట్రస్ట్, పరస నిర్వాహకులు కాకి పోలిరెడ్డి ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మల్కాపురంలో శ్రీ మరిడిమాంబ గుడి వద్ద ఈ నెల 22న సోమవారం మధ్యాహ్నం 3గం.ల నుండి 9గం.ల వరకు చిడతలు, సేవనాటకలు, కోలాటాలు, సాముగరిడీలు, తప్పెట గుళ్ళు, మందుగుండు సామాన్లు వివిధ రకాలైన వినోద కార్యక్రమాలతో పరస అత్యంత ఘనంగా జరుపబడునని తెలిపారు. పురప్రజలందరూ విచ్చేసి ఫల పుష్పములను అమ్మవారికి అర్పించి దేవి కటాక్షమును పొందాలని పోలిరెడ్డి కోరారు.

## మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సుకు తరలివెళ్లిన తెదేపా బీసీ శ్రేణులు



గాజువాక, జనవరి 21,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం కోరమండల్ గేటు వద్ద పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న జయహో బీసీ సదస్సుకు జీవీఎంసీ 62వ వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో ఆదివారం బీసీ నాయకులు, బీసీ కులపెద్దలు, బీసీ కమిటీ సభ్యులు బయలుదేరి ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ ర్యాలీని మాలినాయుడు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ తెదేపాతోనే బీసీలకు న్యాయం అని అన్నారు.

## మల్కాపురం సీఐగా సన్యాసినాయుడు బాధ్యతలు



గాజువాక జనవరి 21,ప్రభాతవార్త

మల్కాపురం శాంతి భద్రతల విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సన్యాసినాయుడు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గత కొద్ది రోజులుగా ఖాళీగా ఉన్న మల్కాపురం సిఐ పోస్టుకు విశాఖ రేంజ్ కమిషనర్ రవిశంకర్ నూతన సిఐ సన్యాసి నాయుడిని నియమించడంతో మల్కాపురం సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన నియామకాన్ని సిబ్బందితో పాటు పలువురు అభినందించారు.

## సీఎం వైఎస్ జగన్ సభను విజయవంతం చేద్దాం

### రానున్న ఎన్నికల్లో అరకు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ భారీ మెజారిటీతో గెలుపే లక్ష్యంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయ్యేందుకు అందరూ సైనికుల్లా పని చేద్దాం -అరకు నియోజకవర్గ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పాంగి చిన్నారావు



ముంచంగిపుట్టు, జనవరి 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 27న విశాఖపట్నం జిల్లా భీమిలి నుంచి ఎన్నికల శంఖారావం పూరించే దుకు భారీ బహిరంగ సభకు అరకు నియోజ వర్గం నుంచి వేలాదిగా తరలివెళ్లి సభను విజయవంతం చేసేందుకు, మనందరం.. అరకు నియోజకవర్గ పరిధిలోని తాజా మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సీఎం వైఎస్ జగన్ సభను విజయవంతం చేయాలని అరకు నియోజకవర్గ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పాంగి చిన్నారావు పిలుపునిచ్చారు. ముంచంగిపుట్టు మండలంలోని తాజా మాజీ జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు.

## సకాలంలో రక్త మందించి ప్రాణాలు కాపాడిన హెల్పింగ్ హ్యాండ్స్



నర్సీపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఇద్దరు మహిళలకు హెల్పింగ్ హాండ్స్ సకాలంలో రక్తం ఏర్పాటు చేసి ఆదుకోవడం జరిగింది. వివరాలు ప్రకారం జి.మాడుగుల మండలం గెమ్మెలికి చెందిన వనుము చిన్నమ్మి, అలాగే కొయ్యూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సెగ్గె రాజులమ్మకు రక్త నిల్వలు తక్కువగా ఉండటంతో రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. దీంతో రక్తం కోసం ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో బాధితులకు చెందిన కొంతమంది వ్యక్తులు హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు బి.మల్లేష్ కు ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేశారు. దీనిపై స్పందించిన మల్లేష్ సకాలంలో రక్తాన్ని ఏర్పాటు ఏర్పాటు చేసి విషమ పరిస్థితి నుంచి బాధితులు బయటపడేలా చేశారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ హెల్పింగ్ హాండ్స్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబు ఓ పెద్ద మోసగాడు

పాడేరు, జనవరి21, ప్రభాతవార్త

14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడని వ్యక్తి తనను మళ్లీ గెలిపిస్తే ఆదివాసీలను ఉద్ధరిస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పిన చంద్రబాబును గిరిజనలెవ్వరూ నమ్మబోరని పాడేరు శాసనసభ్యులు, అరకు పార్లమెంటు సమన్వయకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చంద్రబాబు అనే వ్యక్తి మోసగాడనే విషయం అందరికీ తెలుసునని గిరిజనులు ఎట్టి పరిస్థితుల్లోనూ మోసగాళ్లను వాళ్ళ దరికి కూడా చేరినివ్వరని ఆమె స్పష్టం చేశారు. అరకులోని రా కదలిరా బహిరంగ సభలో ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేసిన నేపథ్యంలో భాగ్యలక్ష్మి తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఆయన రాజకీయ ప్రయోజనాల కోసం గిరిజనులను మోసం చేయడం కోసం మరో కొత్త అవతారం ఎత్తారని విమర్శించారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలను అమాయక గిరిజనులు నమ్మి మోసపోవద్దని సూచించారు. 40 అబద్ధాలు చెప్తూ జనాల్ని మోసం రాజకీయ ప్రయోజనాలకు ప్రజలను ఎరగా వాడుకుంటున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. అరకులో జరిగిందంతా ఒక మాయ సభ అని ఆమె పేర్కొన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఏం చేశారని కనీసం ఈ 14 ఏళ్లలో ఒక్కరోజు కూడా గిరిజనులు గుర్తుకు రాలేదా? అని ఆమె నిలదీశారు. గిరిజనులు మిమ్మల్ని నమ్మరన్న ఉద్దేశంతో ఈరోజు కొత్త నాటకాలు ఆడడానికి తెర తీస్తారా? అని ఆమె ప్రశ్నించారు. వ్యవసాయం దండగన్న చంద్రబాబు నాయుడు మాటలతోనే రైతాంగం అంతా చచ్చిపోయిందని అలాంటిది ఈరోజు గిరిజనుల పంటలకు మద్దతు ధర ఇస్తామంటే ఎలా నమ్ముతారని అన్నారు. తన 14 ఏళ్ల ముఖ్యమంత్రి కాలంలో గిరిజన పంటలకు ఎన్నిసార్లు మద్దతు ధర ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమానికి జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అది ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రం రూపంలోనూ రైతు భరోసా కేంద్రం ద్వారా అందుతున్న సేవల రూపంలోనూ మనకు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి విధానం ఇప్పటివరకు తన 14 ఏళ్ల ముఖ్యమంత్రి కాలంలో చంద్రబాబు నాయుడు ఎందుకు తీసుకురాలేకపోయారో చెప్పాలన్నారు. గిరిజన ప్రాంతంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గిరిజనులకు లక్షలాది ఎకరాలకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ద్వారా ఇచ్చి రైతు భరోసా సహాయం అందించారని వారికి అండగా నిలిచారన్నారు. ఇదివరకు ఏ గిరిజనుడైనా రైతు భరోసా కింద ప్రభుత్వం నుంచి రూపాయి సాయమైనా పొందగలిగారా? అని ఆమె అన్నారు.

### సిగ్గు... సిగ్గు.. బాబు.. అరకు కాఫీ మీరు పెట్టారా?

దేశంలో ఎక్కడ ఏ కొత్త వస్తువు తయారైన తానే కనిపెట్టానని దానికి పేటెంట్ తానేనని చెప్పుకునే చంద్రబాబు ఈరోజు అరకు కాఫీని కూడా తానే పెట్టానని చెప్పుకోవడం సిగ్గు సిగ్గు అని భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రయివేటు వ్యక్తులకు అరకు కాఫీని కట్టబెట్టి గిరిజన రైతులను మోసం చేసింది చంద్రబాబు కాదా? అని ఆమె నిలదీశారు. చింతపల్లి, జీకే వీధి, జి.మాడుగులలో రూ.205కోట్లు, రూ.235కోట్లు, రూ.100కోట్లతో ఏకో ఫల్పింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దని ఆమె పునరుద్ఘాటించారు. ఇవి మాత్రమే కాకుండా రూ.4 కోట్లతో డౌనూరులో ప్రోసెసింగ్ యూనిట్ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. కాఫీ రైతులను అదుకున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమేనని చెప్పారు.

### ఈ గంజాయి టీడీపీ హయాంలోనే...

గంజాయిని నిర్మూలించి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని గిరి జనుల జీవితాల్లో వెలుగులు నింపాలనే తపన పడుతున్నటువంటి ప్రభుత్వం తమదన్నారు. గిరిజన బిడ్డలను తన అన్నదమ్ములుగా అక్కచెల్లెలుగా భావించినటువంటి జగన్మోహన్ రెడ్డి వారి ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేయాలని నిరంతరం తపన పడుతూ ఉంటారన్నారు. ఆపరేషన్ పరివర్తన ద్వారా సుమారు ఏజెన్సీలో 7500 ఎకరాల్లో గంజాయిని తోటలు ధ్వంసం చేసి హార్టికల్చర్ డెవలప్ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలోనే నుంచే సాగు అయిన గంజాయి ఇదని దానినే తాము నిర్మూలిస్తున్నామని ధ్వంసం చేస్తున్నామని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మంత్రిగా ఉన్న అయ్యన్నపాత్రుడు దర్జాగా గిరిజనులను బలిపశువును చేసి గంజాయి వ్యాపారం చేశారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ పాడేరు మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, పంచాయితీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు చిట్టి బాబు, ఎంపిటిసి కుంతూరు నరసింహ మూర్తి, కన్నాపాత్రుడు, చింతపల్లి మండల అధ్యక్షులు మోరి రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతా శిబిరాలతో ఐక్యత సాధ్యం




గాజువాక జనవరి 21,ప్రభాతవార్త

భారత రాజ్యాంగ లక్ష్యాలైన ఐక్యతను, సమగ్రతను సాధించడానికి జాతీయ సమై క్యత శిబిరాలు ఎంతగానో దోహదపడతా యని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయాదేవి అన్నారు. ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు వారం రోజులపాటు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో హైదరాబాదు వద్దగల మేడ్చల్‌లోని మర్రి లక్ష్మణరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో ఆంధ్ర రాష్ట్ర కంటింజెంట్ లీడర్‌గా పాల్గొని, ఆదివారం నగరానికి చేరుకున్న ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ జాతీయ సమైక్యత శిబిరంలో 12 రాష్ట్రాల నుండి వాలంటీర్లు, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారని, తాను ఆంధ్రప్రదేశ్‌లోని 11 విశ్వవిద్యాలయాల నుండిఎంపికైన మహిళా వాలంటీర్లకు కంటింజెంట్ లీడర్‌గా వ్యవహరించానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదరంచిన సాంస్కృతిక అంశాలు భారత విభిన్న సంస్కృతిని, ఐక్యత ప్రాధాన్యతను తెలియచెప్పాయని అన్నారు. జాతీయ సమైక్యత శిబిరంలో శ్రమదానం, యోగ, ప్రార్థన, సాంస్కృతిక కార్యక్రమాలు, మేధావుల ఉపన్యాసాలు, దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు మొదలైన అంశాలను నిర్వహించారని, వాటిలో ఆంధ్రప్రదేశ్ వాలంటీర్లు చురుగ్గా పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ సేవా పథకం అధికారి డా.పి.అశోక్ రెడ్డి తనను ప్రత్యేకంగా అభినందించారని ఆమె తెలిపారు. అనసూయాదేవి క్యాంప్ సర్టిఫికెట్లను వివిధ విశ్వవిద్యాలయాల వాలంటీర్లకు పంపిణీ చేశారు.

## ఎన్ని నిర్బంధాలు పెట్టినా ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం సాగిస్తాం : సిఐటియు నేత పూనెం సత్యనారాయణ

వి.ఆర్.పురం, జనవరి 21, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించినా, ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం సాగిస్తా మని అంగన్వాడీలు స్పష్టం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన నిరసన సమ్మె 41.వ రోజుకు చేరింది. అంగన్వాడీల డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించకపోవటంతో, ఆ సంఘం రాష్ట్ర కమిటీ చలో విజయవాడకు పిలుపు నిచ్చింది. దీంతో సోమవారం వి.ఆర్.పురం నుండి అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో బస్సులు, మ్యాజిక్ల ద్వారా విజయవాడకు బయలు దేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు అంగన్వాడీలను విజయవాడకు వెళ్ళ నీయకుండ ఎక్కడి కక్కడ కట్టడి చేశారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వం, పోలీసులు అనుసరిస్తున్న తీరును, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని, నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల పట్ల మొండి వైఖరిని విడనాడి, వారి సమస్యలను పరిష్కరించి, వారి వేతనాలను పెంచాలని సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కమిటి సభ్యులు సున్నం రంగమ్మ, ముసురు రాజేశ్వరి, రాములమ్మ, పద్మ, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కారక రంగురాళ్లు క్వారీలో తవ్వకాలు

గొలుగొండ, జనవరి 21, ప్రభాతవార్త

కరక రంగురాళ్లు క్వారీలో గత రెండు రోజులుగా భారీగా తవ్వకాలు జరుగుతున్నా యి. పాముకారిగా పిలవబడే క్వారీలో తవ్వకాలు గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్నాయి. అటవీ అధికారుల అండదండలతోటే ఈ తవ్వకాలు సాగుతున్నట్లు బహిరంగంగానే చెప్పుకుం టున్నారు. సెక్షన్ అధికారి, బీట్ ఆఫీసర్ కనుసైకిల్‌లోనే తవ్వకాలు సాగుతున్నట్లు చెబుతున్నారు. తవ్వకాలకు పాల్పడుతున్న వారు పట్టుబడిన చూచి చూడనట్లుగా ముందస్తు ఒప్పందం ప్రకారమే వ్యవహారం సాగుతున్నట్లుగా తెలిసింది. గత రెండు రోజులుగా ముమ్మరంగా తవ్వకాలు సాగించారు. పట్టుబడిన వారిపై ఎటువంటి కేసులు నమోదు చేయక పోవడంతో విచ్చలవిడిగా తవ్వకాలు చేసేందుకు అధికారులే ప్రోత్సహించడం మరింగా రెచ్చిపోతున్నారు. కాపలాకాసు అధికారులే ఈ విధంగా వ్యవహరించడంపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## ఎటపాకలో అక్రమార్కులపై ఉక్కుపాదం

### అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు -అధికారుల చర్యలపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం -అక్రమ మట్టి, ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు



ఎటపాక, జనవరి 21, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు మేరకు మండల కేంద్రంలో తహశీల్దార్ పృధ్వీ పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపు తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటపాక మండల కేంద్రం శివారులో లక్ష్మీదేవిపేట రెవెన్యూ పరిధిలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్‌కు సరైన అనుమతులు లేకపోవడంతో శని వారం రాత్రి రెవెన్యూ అధికారులు కూల్చివేసినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా మండలంలో 1/70 జివోకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తొలగిస్తున్నారు. దీంతో అధికారుల తీరుపై ప్రశంసల వర్షం కురిపిస్తూ మండల ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువుల నిర్మాణం పేరిట, ప్రభుత్వ భూముల్లో, రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో ఎవరైనా అక్రమంగా మట్టిని తరలించి అమ్మకాలు సాగిస్తే ఊరుకోబోమని ఎంతటి వారైనా చట్ట విరుద్ధమైన పనులు చేస్తే క్షమించబోమని ఎటపాక తహశీల్దార్ పృధ్వీ హెచ్చరించారు. అక్రమ మట్టి, ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటువంటి పనులకు పాల్పడిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. రెండు సంవత్సరాల జైలు, రూ.2 లక్షల జరిమానా విధించనున్నట్టు తెలిపారు. చట్టాలు ఎవరికి చుట్టాలు కావని చట్టం ముందు అందరూ సమానమేనని, మండలంలో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు ఏమైనా చేపడితే తక్షణమే కూల్చివేయడం జరుగుతుందని తహశీల్దార్ పృధ్వీ పేర్కొన్నారు.

## గాజువాకలో శ్రీరాముని శోభాయాత్ర



గాజువాక జనవరి21,ప్రభాతవార్త

గాజువాక ఆర్.కే షోరూం, విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం బారీ శ్రీ రాముని శోభాయాత్ర నిర్వహించారు. ముఖ్య అతిధిగా బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి యాత్రను ప్రారంభించారు. నరసింగరావు మాట్లాడుతూ హిందువుల ఐదువందల యేళ్ల కళ సాకారమైనదని అన్నారు. అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట పూజ ప్రారంభోత్సవం జరగుతున్న శుభ తరుణంలో కొత్త గాజువాక నుండి పాత గాజువాక వరకు కోలాటాలు తోడపెద్దులు గుర్రాల రధాలపై శ్రీ సీతారాములు ఆంజనేయ వేషధారణతో మందుగుండు సామగ్రి టపాసులు కాల్చి వేలాదిగా భక్తులతో విజయవంతంగా నిర్వహించారు. దారి పొడవున భక్తులకు తీర్థప్రసాదాలు అక్షింతలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ అధ్యక్షులు శ్రీనివాసరావు,బీజేపి నాయకులు సోంబాబు, బొండా యల్లాజీరావు, రోహిణి, పద్మ, నాగేశ్వరరావు, జిలకర్ర రమణ, భువనేశ్వరి, ఆర్ ఎస్ ఎస్ కృష్ణ, వాసు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనర్సింహం జయంతి సందర్భంగా

## రాష్ట్ర స్థాయి మహిళా ప్రో కబడ్డీ పోటీలు

### ఫిబ్రవరి 17,18,19 తేదీలలో రాష్ట్ర స్థాయి మహిళా ప్రో కబడ్డీ పోటీలు : యలమంచిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ప్రగడ



మునగపాక, జనవరి 21, ప్రభాతవార్త

మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనర్సింహం జయంతిని పురస్కరించుకొని నారా లోకేష్ యువగళం విజయోత్సవ కప్-2024 పేరుతో రాష్ట్ర స్థాయి మహిళా ప్రో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు యలమంచిలి టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన పోటీల నిర్వహణ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో నాగులాపల్లి గ్రామంలో వచ్చే నెల 17,18,19 తేదీలలో రాష్ట్ర స్థాయి మహిళా ప్రో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను, పెద్దలను ఎప్పుడు గౌరవిస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి సేవ చేసిన నాయకులను గుర్తించుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని, వైసిపి ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసారని అన్నారు. ఈ ఐదేళ్లలో ఆదాయం పెరగలేదు ఉద్యోగాలు కూడా రాలేదని, వైసీపీ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక ప్రజలపై అనేక రకాలైన చార్జీలను నెట్టిందని, నాసిరక మద్యం ఏరులై పారుతుందని, కరెంటు చార్జిలను అమాంతం పెంచిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వారిని నడిరోడ్డు మీద పడేసారని అన్నారు. రాష్ట్రంలో ఇసుక మట్టి దోపిడీ జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగుకు అనుకూలంగా వైసీపీ ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లేకుండా పోయిందని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా రాలేదని, ఆంధ్రప్రదేశ్ గుండెచప్పుడైన స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిందని అన్నారు. మండల పార్టీ అధ్యక్ష దొడ్డి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ముసలి నాయుడు, నియోజకవర్గ తెలుగు అధ్యక్షులు పెంటకోట విజయ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు రాజశేఖర్, మొల్లేటి సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరాహ నర్సింగరావు, మండల తెలుగుయువత ఉపాధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన, టీడీపీ కమిటీ సమావేశం



నర్సీపట్నం, జనవరి 21, ప్రభాతవార్త

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జనసేన, టీడీపీ 8,9 వార్డ్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన నుంచి అదేపల్లి గణేష్, మారిశెట్టి రాజా, కొత్తకోట రామ్‌శేఖర్, పరవాడ మోహన్, ముత్యల రమేష్, పరవాడ నాయుడు టీడీపీ నుంచి నీటికొండ గోవింద్ ఆడారి రమణ, శెట్టి శ్రీను, ఆళ్ల సత్తిబాబు, లాయర్ మంగ, పాల్గొన్నారు.

## టిడిపితోనే బిసిలకు పూర్వ వైభవం... భవిష్యత్తులో అదే జరగబోతుంది : వంగలపూడి అనిత





నక్కపల్లి, జనవరి 21, ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు పెద్దపీట వేస్తామని మళ్లీ పూర్వవైపు వారిని తీసుకొస్తామని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పోలిటి బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. నక్కపల్లి మండలం దేవవరం గ్రామంలో ఆదివారం సాయంత్రం జయహెూ బిసిగర్జన కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ ఎంపిపి దేవర సత్యనారాయణ గింజల లక్ష్మణరావుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ బిసిలకు పూర్వ వైభవం మరల తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే తీసుకోని వస్తామని, స్వర్గీయ నందమూరి తారక రామారావు తొలిసారి బిసిలకు రిజర్వేషన్ కల్పించి చట్ట సభల్లోను, ప్రజాప్రతినిధులుగా పోటీచేసే అవకాశం బిసిలకు తెలుగు దేశం ప్రభుత్వంలో లోనే వచ్చిందని ఎన్టీఆర్ 24% రిజర్వేషన్ కల్పిస్తే అది చంద్రబాబునాయుడు దానిని 35% వరకు పెంచి బిసిలకు అన్నిరకాలుగా అండగా నిలబడ్డారని దాన్ని బట్టి మేలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వం అనేది ప్రతి ఒక్కరు గ్రహించాలని అన్నారు. జగన్ ప్రభుత్వం బీసీలను పూర్తిగా అనగ తొక్కిందని దక్కిందని అన్నారు. కనీస హక్కులను కూడా సామాన్యప్రజలు కోల్పోయిన పరిస్థితి వచ్చిందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు జగన్ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, జిల్లా పార్టీ నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, వెలగ శ్రీను, వైబోయిన రమణ. మీసాల ఉమా మహేశ్వరావు, కొరిమి సూర్య గణేష్, గోసల చిన్న తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న అరకు సర్పంచ్



పాడేరు, జనవరి21,ప్రభాతవార్త

పాడేరు శ్రీశ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహెూత్సవం సందర్భంగా అమ్మవారిని అరకు సర్పంచ్ జి. శారదారాము ఆదివారం దర్శించుకున్నారు. అమ్మ వారిని దర్శించుకున్న అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. సర్పంచ్ ఆలయ కమిటీ చైర్ పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లిసుభద్ర, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సింహాచలంనాయుడు, అన్న సమారాధన కార్యక్రమం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్, ముకుంద రావు, కొండలరావు ఆర్కే టైలర్ కారం దేవుడి సమక్షంలో ఆయనకి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు.

## కరాస పోలీస్ క్వార్టర్స్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఎయిర్ పోర్ట్ పోలీసు స్టేషన్ పరిధిలో కరాసలో గల మెన్ పోలీస్ క్వార్టర్స్‌ను ఆదివారం పోలీస్ కమిషనర్ రవిశంకర్ సందర్శించారు. క్వార్టర్స్‌లో అన్నీ భవనాలను పూర్తిగా గమనించి గృహాలను, మూడవ అంతస్తులో ఉండే గృహాల సీలింగ్‌లకు, కొన్ని క్వార్టర్స్‌కు మరమత్తులను తక్షణమే చేపట్టాలని, డ్రైనేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అన్నీ భవనాలకు కొత్తగా పెయింటింగ్ వేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో సీ.పీ రవిశంకర్‌తో పాటుగా డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) కె.ఆనంద రెడ్డి, ఏ.సి.పి.లు, అర్మడ్ రిజర్వ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుబడిన నగదు సీజ్ంధర్యాప్తు చేస్తున్న పోలీసులు...

నక్కపల్లి, జనవరి 21, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం వేంపాడు హైవే టోల్‌ప్లాజా వద్ద ఆదివారం తెల్లవారుజామున ఒక కారులో భారీగా తరలిస్తున్న నగదును నక్కపల్లి పోలీసులు పట్టుకున్నారు. మండపేట నుంచి ఒడిస్సా ఒక కారులో సుమారు రూ.2 కోట్లు పైబడిన నగదు ఒక కారులో తీసుకెళ్తుండగా వేంపాడు కాగిత టోల్ ప్లాజా వద్ద ఉన్న పోలీస్ చెక్ పోస్ట్ వద్ద సిఐ జి.అప్పన్న నేతృత్వంలో ఎస్ఐ విభీషణరావు తన సిబ్బంది కారును శని వారం రాత్రి 8 గంటల ప్రాంతంలో తనిఖీ చేశారు. ఆ సమయంలో ఆ కారులో వున్న నగదు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు ఇంత పెద్ద మొత్తంలో ఉన్న నగదును ఎస్సై విభీషణరావు స్వాధీన పరుచుకుని డాక్యుమెంట్లు ఉన్నాయో లేదో అనేది పూర్తిస్థాయిలో పరిశీలన చేశారు. దర్యాప్తులో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంకి చెందిన వ్యాపారి వజ్రపు వెంకటేశ్వరరావు, యాదవరాజు నారాయణరావులు కలిసి 2,07,50,000 (రెండు కోట్ల ఏడు లక్షల ఏబై వేల రూపాయలు) కారులో తీసుకెళుతున్నట్లు ముందస్తు సమాచారంలో భాగంగా తనిఖీ చేయడంతో బయటపడింది. ఈ నగదు ఎక్కడి నుంచి వచ్చింది ఏ విధంగా వచ్చింది అనేది అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, నర్సీపట్నం ఏఎస్పీ పర్యవేక్షణలో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేశారు. యజమానులైన వారిని ప్రశ్నించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రైతులకు సంబంధించిన ధాన్యం సుమ్మని ఇదే కాకుండా మిల్లర్స్ సంబంధించిన సొమ్మని సమాధానం చెప్పడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయగా పూర్తిస్థాయి ఆధారాలు సేకరించేంతవరకు నగదును సీజ్ చేసి ఆదాయ పన్నుల శాఖ అధికారులకు తెలియజేయాలని చెప్పినట్లు ఎస్సై చెప్పారు. నగదుతో పట్టుబడిన విశాఖపట్నం వైపు వెళ్తున్న ఏపి0007 నెంబరు గల మహీంద్ర ఎక్స్‌యువి-700 మోడల్ కారును సీజ్ చేసినట్లు ఎస్సై స్థానిక విలేకరులకు తెలిపారు. కారులో ఉన్న 5 బ్యాగులలో రూ.2,07,50,000 నగదును సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విభీషణరావు తెలిపారు.



మండలంలోని దేవవరం గ్రామంలో జరిగిన బీసీ జైహెూ కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌లను మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ నాయకత్వంలో సత్కరించిన బీసీ నాయకులు.... (నక్కపల్లి, ప్రభాతవార్త)

# పాతబస్టాండ్ వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ



విజయనగరం అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

విజయనగరం పట్టణ ప్రాంతంలో గల పాతబస్టాండ్ వద్ద విజయనగరం జిల్లా బాలసార క్షత్రియ అసోసియేషన్, జిల్లా బంగారం, వెండి, టెస్టింగ్, మెల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయనగరం శాసనసభా ఉపసభాతి కోలగట్ల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్ చైర్మన్, వైఎస్సాఆర్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన కూడళ్ళ వద్ద ప్రముఖల విగ్రహావిష్కరణ కార్యక్రమాలు ద్వారా రాబోయే తరాలకు ప్రముఖుల చరిత్ర, వారి కాలం నాటి భావజాలం, వారి స్ఫూర్తిని తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో స్థానిక ఎమ్మెల్యే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతైనా అభినందించదగ్గ విషయమన్నారు. ఇదే కార్యక్రమాన్ని అందరి సహాయ సహకారాలతో కొనసాగించాలని స్థానిక కోలగట్ల వీరభద్రస్వామిని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ యాదవ్, బాలసార క్ష త్రియ అసోసియేషన్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ప్రత్యేక ప్రసారానికి ఏర్పాట్లు

విజయనగరం అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

హిందూ సంప్రదాయానికి ప్రతీకగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రాణప్రతిష్టగా సోమవారం అయోధ్య రామమందిర నిర్మాణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా దేశమంతా రేపటి రోజున రామమందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమం దిగ్విజయం కావాలని అకాంక్షిస్తున్నట్లు చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర కోరారు. అందులో భాగంగా రేపటి రోజున పట్టణంలో ఉన్న శ్రీ పైడితల్లమ్మవారి కల్యాణ మండపం నందు ప్రత్యక్ష ప్రసారం ఉదయం 9 గంటల నుంచి జరుగుతున్న నేపథ్యంలో భక్తులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# ప్రభుత్వాన్ని ఇంటికి పంపితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



లక్కవరపుకోట, జనవరి 21 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వంను ఇంటికి పంపితేగాని, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. లక్కవరపుకోట మండల కేంద్రంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి నివాసం వద్ద ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మంగళవారం వస్తే అప్పులు ఎవరిస్తారు, ఎక్కడ తీసుకుందాం అనే ధ్యాసే తప్పా, గత ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి, ఆదాయం, ఉద్యోగాలు పారిశ్రామిక అభివృద్ధి వంటి వాటిపై ఆలోచించలేకపోగా వైకాపా ప్రభుత్వం వచ్చాక పేదవారి నడ్డి విరిచేలా అన్ని వస్తువులపై బాదుడే బాదుడు అని ఆమె ఎద్దేవా చేశారు. సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్టులు, రంజాన్ తోఫాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరూ ఓటు ఆయుధంతో పూర్తిగా వైసిపి ప్రభుత్వంను ఇంటికి పంపిస్తే గాని రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ళ శ్రీను, రాష్ట్రఅయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ టీడీపీ పార్లమెంటు సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, విశాఖ టీడీపీ పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు చినరాము, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసుకున్న ప్రేమికులు!



గరుగుబిల్లి, జనవరి 21 ప్రభాతవార్త

ఔను వాళ్లిద్దరు ఇష్టపడ్డారు.... కొన్ని నెలలుగా ప్రేమలో మునిగి తేలుతున్నారు. విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంలో విఫలమయ్యారు. వీరిలో ఒకరికి పెద్దలు వివాహం నిశ్చయం చేయడంతో మనసులో మనదపడుతూ తల్లిదండ్రులకు విషయం చెప్పేందుకు సాహసం చేయలేక కలిసి బతికేందుకు దైర్యం చాలక ఒకరి తరువాత ఒకరు ప్రాణాలు తీసుకున్నారు. ప్రేయసి తోటపల్లి డ్యాం నుంచి నదిలోకి దూకి ప్రాణాలు విడవగా, ప్రియుడు రైలు కింద పడి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటనకు సంబందించి ట్రైనీ డిఎస్పీ మహమ్మద్ అజీజ్, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొమరాడ మండలం కేంద్రానికి చెందిన పద్మజ (24) పార్వతీపురం మండలం పినమరికి గ్రామానికి చెందిన వానపల్లి శ్రావణ్ కుమార్ (26) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. శ్రావన్ కుమార్ ఆంధ్ర యూనివర్సిటీలో హెచ్ఆర్ చదువుతున్నాడు. ఇటీవల సంక్రాంతి శెలవులకు గ్రామానికి వచ్చిన శ్రావణ్‌కు పద్మజకు వేరే వారితో పెళ్లి నిశ్చయం అయిందని తెలియడంతో మనస్థాపానికి గురయ్యాడు. పద్మజకు తల్లిదండ్రులకు కుదిర్చిన సంబంధం ఇష్టం పడకపోవడంతో తోటపల్లి ప్రాజెక్టు వద్ద నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలుసుకున్న శ్రావన్ పార్వతీపురం కొమరాడ మధ్యన రైలు కింద పడి శుక్రవారం రాత్రి మృతి చెందాడు. పద్మజ మృతదేహం తోటపల్లి ప్రజాఎక్టులో శనివారం లభించింది. స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరి పరిశీలించారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తలిరించారు. కేసును దర్యాప్తు చేస్తున్న ట్రైనీ డిఎస్పీ ఈ విషయాన్ని తెలిపారు.

**శోకసముద్రంలో కుటుంబ సభ్యులు ..**

ఎదిగొచ్చిన పిల్లలు మృతి చెందడంతో ఇరు కుటుంబాల సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ప్రేమ వ్యవహారం తెలిసి ఉంటే పెళ్లి చేసే వారమని విలపిస్తున్నారు. వాస్తవాలు చెప్పకుండా ప్రాణం తీసుకోవడం ఇరు కుటుంబాలలో విషాదం నెలకొంది.

# ఉత్తరాంధ్ర రీజియన్ పార్టీ సీఎం క్యాడర్ సమావేశాన్ని విజయవంతం చేయండి



కొత్తవలస, జనవరి 21 ప్రభాతవార్త

ఈ నెల 27న బీమిలిలో జరగబోయే ఉత్తరాంధ్ర రీజియన్ పార్టీ సీఎం క్యాడర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్‌సిపి శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఈ నెల 27న బీమిలిలో జరగబోయే సీఎం క్యాడర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఆదేవిధంగా ఈ సమావేశానికి జనాలని తరలించే సమావేశం కాదని, పూర్తిగా పార్టీ క్యాడర్ మాత్రమే హాజరు కావాల్సిన సమావేశమని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వెంపలు చినరామునాయుడు, జడ్పీటీసీలు తూర్పాటి వరలక్ష్మి, గొర్లె సరయు,శానపతి అప్పారావు, ఎంపిపిలు గేదెల శ్రీనివాసరావు, సబ్బవరపు అరుణ, వైస్ ఎంపిపి శ్రీను, మూకల కస్తూరి, మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవి తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.


# సర్పంచ్ మీనా మాతృవియోగం.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు సంతాపం



శృంగవరపుకోట, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలోని ముశిడిపల్లి పంచాయతీ గ్రామ సర్పంచ్ దేవుపల్లి మీనా తల్లి దేవుపల్లి గౌరమ్మ (48) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. సర్పంచ్ మీనా తల్లి గౌరమ్మ అకాల మృతికి చింతిస్తూ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సంతాపం వ్యక్తం చేసి సర్పంచ్ మీనా కుటుంబ సభ్యులకు కలిసి ఓదార్చారు. అలాగే ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, మండల ఎంపీ పలువురు సర్పంచ్, ఎంపిటిసీలు, వైసిపి ప్రజలు కుటుంబం వైస్ సర్పంచ్ అప్పారావు, బి.మురళీరాజు, కరగాని సత్యనారాయణ, శేత వీరన్న, సుంకర సన్యాసిరావు, కార్యకర్తలు, బొద్దవర సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వార్డు మెంబర్లు తదితరులు కూడా సంతాపం వ్యక్తం చేశారు.


# ఎన్నికల ప్రచారం ప్రారంభించడానికి సీఎం సిద్ధం



బొబ్బిలి, జనవరి 21 ప్రభాతవార్త

ఏప్రిల్ నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల సమరశంఖం మోగించే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర నుండే ఎన్నికల ప్రచారం ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. ఆదివారం ఉదయం ఆయన బొబ్బిలి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో బీమిలిలో జరగనున్న బహిరంగ సభకు బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సోషల్ మీడియా మిత్రులు, వివిధ హోదాల్లో ఉన్న కార్పొరేషన్ డైరెక్టర్లు హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, నాలుగు మండలాల ఎంపిపీలు, జడ్పీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఈబి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జోగమ్మ



కురుపాం, జనవరి 21 ప్రభాతవార్త

కురుపాం ఎస్ఈబి నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ)గా డి.సి.హెచ్ జోగమ్మ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. డి.సి.హెచ్ అనకాపల్లి జిల్లా బొడవరం ఎస్ఈబి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై కురుపాం వచ్చారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య



దత్తిరాజేరు, జనవరి 21 ప్రభాతవార్త

ఈ నెల 27తేదీన విశాఖ జిల్లా బీమిలీల్లో చేపట్టనున్న మూడు జిల్లాలకు సంబందించి సీఎం బారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జెసిఎస్ కన్వీనర్ మహదేవ్ పణేంద్ర ఇంటి వద్ద ఆదివారం మండల స్థాయి పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు సంబందించి మండలస్థాయి నాయకులు సర్పంచ్‌లు ఎంపిటిసిలతో సీఎం జగన్మోహన్‌రెడ్డి నేరుగా మాట్లాడుతారని మీ సమస్యలను తెలుసుకోవడానికి ఈ బహిరంగ సభను ఏర్పాటు చేశారన్నారు. ప్రతి సచివాలయానికి రెండు బస్సులను పంపిస్తామని స్థానిక నాయకులు గృహ సారథులు వాలంటీర్లు అందరూ తరలిరావాలని మండలం నుంచి 34 బస్సులకు 1100 మంది సభకు హాజరు కావాలని కోరారు. ఏ ఒక్కరూ నిర్లక్ష్యం వహించరాదని రాబోయే ఎన్నికలకు ఇప్పటి నుంచి సంసిద్ధతం కావానలి పిలుపునిచ్చారు. ఈ నెల 28వ తేదీన చేపట్టిన ఆసరా పథకం పంపిణీ కార్యక్రమానికి పది వేలు మంది మమిళలు హాజరవుతారని ఈ సమావేశానికి వచ్చిన మహిళందరికీ భోజన సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మాజీ ఎంపిపి కంది తిరుపతినాయుడు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు గోవింద్, ఎఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీను, సర్పంచ్‌లు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యపీఠంలో రామయణస్త్ర హవనం .. అయోధ్య రామునికి అంకితం



పార్వతీపురం, జనవరి 21 ప్రభాతవార్త

మానవతామూర్తి, దర్మదీప్తి, భారతీయ జీవనవికాస స్ఫూర్తి, సకల సుగునాభిరాముడు అయోధ్యలో స్థిర ప్రతిష్టకు సంసిద్దుడైన తరుణంలో ప్రపంచ మానవులంతా ఆ పుణ్య పావన ఘడియులకై శతాబ్దాల ఎదురు చూపులు పలిస్తున్న శుభ సమయం పురస్కరించుకుని శ్రీసూర్యపీఠంలో సూర్యవంశకీర్తి పతాక రామచంద్ర ప్రభువుని కొలుస్తూ అంకితమిస్తూ యజుశాలలో సకల కార్యసిద్ధి రామాయణ మస్త్ర హోమం అశేష శేముషీనిది బ్రహ్మశ్రీ నరహరిశాస్త్రి ఆధ్వర్యంలో జరిగింది. రామతారక మంత్రాన్ని పఠిస్తూ భక్తులు పాల్గొన్నారు. యుగపురుషుడు శ్రీరామ జన్మస్థలం వేదికగా యతీశ్వరుల, యోగుల మహర్షుల, తపస్విల, ఉపాసకుల దివ్యదామంగా విరాజిల్లుతూ ప్రపంచానిన మోక్ష పురంగా నిలుస్తోందని సప్త మోక్ష పురములలో మొదటిది అయోధ్య అని శాస్త్రి అన్నారు. వేదభూమి, దర్మభూమి, కర్మభూమి భారతదేశం అని మరోకసారి రుజువవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వేమకోటి వివేకానంద్, కేశవశర్మ, టి.ఆర్.కృష్ణ, వైదిక సహకారం అందించారు.

# వైఎస్సార్ అసరా మహిళలు ఒకవరం



శృంగవరపుకోట, జనవరి 21 ప్రభాతవార్త

వైఎస్సార్ ఆసరా పథకం నిరుపేద మహిళలకు ఒక వరంలాంటిదని ఎస్.కోట మండల వైఎస్సాఆర్ క్రాంతి పదం ఏపీఎం సురేష్‌కుమార్ తెలిపారు. వెఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడత లబ్ది మొత్తాన్ని మహిళా సంఘాలకు త్వరలో బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నామని తెలిపారు. ముందుగా మహిళా సంఘాలకు ఆసరా మొత్తం లబ్దిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మండలంలో 44 గ్రామ సంఘాలకు సంబందించి 1,312 చిన్న సంఘాలలో ఉన్న 14,255 వేల మంది సభ్యులకు నాలుగో విడత ఆసరా, లబ్ది మొత్తాన్ని అందజేయనున్నామని తెలపిఆరు. మండలం మొత్తం మీద నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు ఎస్.కోట ఏరియా కోఆర్డినేటర్ ఆదయ్య పర్యవేక్షణలో వివోఏలు, సీసీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, గృహ సారథులు పాల్గొంటున్నారని ఏపీఎం సురేష్‌కుమార్ తెలిపారు.

# వంతెనలు రహదారులు అభివృద్ధి కాదా...!



పాచిపెంట, జనవరి 21 ప్రభాతవార్త

సాలూరు నియోజకవర్గం పరిధిలో పాచిపెంట, మక్కువ, సాలూరు, మెంటాడ మండలాల్లో కోట్లాది రూపాయలతో రహదారులు వంతెనలను వైసిపి ప్రభుత్వం నిర్మిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు వైఔఎస్సార్ పార్టీ హయంలో అభివృద్ధి జరగలేదని ఆరోపణ చేయడం ఎంతవరకు సమంజసమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ మంత్రి పీడిక రాజన్నదొర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పాచిపెంట మండలం మాతుమూరు, మోసూరు వంతెనలో ప్రారంభోత్సవ సభలో తెలుగుదేశం పార్టీ నాయకులపై ఆయన నిప్పులు చెరిగారు. ముందుగా మాతుమూరు నుంచి తాడూరుకు వెళ్ళి మధ్యలో ఒట్టిగెడ్డ నదిపై తొమ్మిది కోట్ల 80 రూపాయలతో నిర్మించిన వంతెన ప్రారంభోత్సవం చేశారు. తదనంతరం మోసూరు వట్టిగెడ్డపై ఏడు కోట్ల 60 లక్షల రూపాయలు నిర్మించిన వంతెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాచిపెంట మండలంలో 8 పెద్ద రహదారులు, పాచాంలి... గురువునాయుడుపేట, కొత్తవలస, మోసూరు గ్రామాలు వద్ద వంతెనలను నిర్మించారని కొన్ని వంతెనలు నిర్మాణాలు జరుగుతున్నాయని, అలాగే నియోజకవర్గ పరిధిలో 25 రహదారులు నిర్మాణం జరుగుతున్నాయని అందులో 16రహదారులు పూర్తయ్యాయని ఆయన సభాముఖంగా వెల్లడించారు. మరి ఇది కాదా అభివృద్ధి పాచిపెంట మండలంలో 17 సచివాయాలు నిర్మాణాలు దాదాపుగా పూర్తి చేశామని ఇది కాదా అభివృద్ధి..? తెలుగుదేశం నాయ కులు తప్పుడు ఆరోపన/లు చేయడం వారికి కళ్లు పోయాయయా..? అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజలకు మాయమాటలు మనసు మార్చేందుకు చూస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాలనాయుడు, సర్పంచ్ ప్రతినిధి ధనంజయ్, తాడూరు సర్పంచ్, ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# కొట్యాడలో ఇంటింటికి కొళాయి పనులు ప్రారంభం : ఎంపిపి



లక్కవరపుకోట, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలోఒ కొట్యాడ గ్రామంలో ఆదివారం జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా చేపడుతున్న ఇంటింటి కొళాయిల ఏర్పాటు పనులకు ఎల్‌కోట ఎంపిపి గేదెల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ప్రతీ ఇంటికి సంక్షేమం పథఖాలు అందించడంతో పాటు ప్రతి ఇంటికి మంచినీరు అందించడమే వైసిపి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని ఇదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయమని, ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నాయకత్వంలో ఈ జిల్లాలో అత్యంత ముందుగా ఎస్.కోట నియోజకవర్గంలో ఈ కార్యక్రమాలు చేపట్టడం మనందరి అదృష్టంగా భావించాలని తెలియజేశారు. ఇటువంటి గొప్ప ముఖ్యమంత్రిని రానున్న ఎన్నికల్లో మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొట్యాడ దేవి, కొట్యాడ మహేష్, ఎఎంసి డైరెక్టర యర్రా శ్రీనివాసరావు, కొట్యాడ దేముడు, పంచాయతీ కార్యదర్శి గోవింద తదితరులు పాల్గొన్నారు.

# నేడే పోలమాంబ అమ్మవారి తొలేళ్ల ఉత్సవం



మక్కువ, జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన శంబర పోలమాంబ జాతరకు దేవాదాయశాఖ సర్వం సిద్ధం చేసింది. ఆలయ కార్య నిర్వాహక అధికారి వివిఎస్ నారాయణ జాతరలో ఎటువంటి భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశామన్నారు. క్యూలైన్లో మంచినీరు చిన్నారులకు పాలు అవసరమైన మట్టుకు ఏర్పాటు చేశామని కేశఖండనశాల ఏర్పాటు చేశామని జాతర మొదటి వారానికి సంబందించి పది వేల లడ్డూలు తయారుగా ఉన్నాయని అన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా గోముకి నదీ తీరంలో మురుగుదొడ్లు, సాన్ననపు గదులు ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో పోలామాంబ అమ్మవారు ఘటాలు తిరుగుతున్నాయని అనంతరం రాత్రికి తొలేళ్ల సంబరం గ్రామ నడవీధిలో జరుగుతుందన్నారు. పోలమాంబ అమ్మవారి ఘటాలకు భక్తులు మొక్కులు చెల్లించుకోవటానికి ఆదివారం నుంచే సంబర గ్రామమంతా భక్తులతో కిక్కిరిసి పోయింది. సంక్రాంతి శెలవులు వెంటనే పోలమాంబ అమ్మవారి జాతర రావడటంతో దూర ప్రాంతాల వారు అమ్మవారి ఘటాలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. అలాగే ఈ జాతర సందర్భంగా ఆర్టీసీ అధికారులు భక్తులకు కోసం ప్రత్యేక బస్సులను కేటాయించారు. అదేవిధంగా మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామని సిఐ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి నిఘాను ఏర్పాటు చేశామన్నారు.

# క్రికెట్ ఆటలో టి.బూర్జువలస సచివాలయం టీం గెలుపు



దత్తిరాజేరు, జనవరి 21 ప్రభాతవార్త

మండలస్థాయిలో నిర్వహించే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలో క్రికెట్ ఆటల్లో టిబూర్జువలస సచివాలయ విద్యార్థులు మొదటి విన్నర్‌గా గెలుపొందారు. వీరిని నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు ఎంపికయ్యారని ప్రదానోపాధ్యాయులు బంగా రాజు తెలిపారు. క్రికెట్ గేమ్‌లో గెలుపొందిన వారికి స్థానిక సర్పంచ్ క్రాంతి కుమార్ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు వీరిని అభినందించారు. నియోజకవర్గంలో కూడా విన్నర్‌గా గెలుపొందాలని దీవించారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

# జగన్ ఎన్నికల సమరశంఖారావం పూరిస్తారు : డిప్యూటీ సీఎం



సాలూరు, జనవరి 21 ప్రభాతవార్త

ఈ నెల 27వ తేదీన బీమిలిలో జరగబోయే ఉత్తరాంధ్ర వైఎస్సార్ కా ంగ్రెస్ పార్టీ సమావేశ్యానికి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తరలిరావాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పిలుపునిచ్చారు. ఆదివారం వెలంపేట సీతారామ కల్యాణ మండపంలో నిర వ్వహించిన ఈ ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీమిలీ సభకు సీఎం జగన్మోహన్‌రెడ్డి హాజరై ఎన్నికల సమర శంఖరావం పూరిస్తారని అన్నారు. అందువల్ల సాలూరు మున్సిపాలిటీ, నియోజవర్గ వైకాపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ అప్పలనాయుడు, ఎంపిటిసిలు, ఇతర పట్టణ మండలపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలకు లైసెన్స్ తప్పనిసరి : సిఐ



సాలూరు, జనవరి 21 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు పట్టణ సిఐ జి.దేవుడు బాబు పోలీస్ సిబ్బందదితో స్పెషల్ టీం ఏర్పాటు చేసి ఆదివారం ఉదయం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అందులోని భాగంగా ద్విచక్ర వాహనంతో ఓవర్ స్పీడుగా వెళుతున్న వారికి అలాగే మైనర్ యువకులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి వారికి కౌన్సెలింగ్ చేశారు. అంతేకాకుండా పోలీసులు అడిగిన వెంటనే ద్విచక్ర వాహనాల ఆమోద పత్రాలు వెంటనే చూపెట్టాలని లేదంటే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా మజ్జులపేటలో ఉనన యువకులకు, ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్‌పోలీసులు పాల్గొన్నారు.

# కుల గణనకు సర్వర్ సమస్య



గరుగుబిల్లి, జనవరి 21 ప్రభాతవార్త

గ్రామాల్లో నిర్వహిస్తున్న కుల గణన సర్వేకు సర్వర్ సమస్య ఏర్పడింది. సర్వే శుక్రవారం నుంచి ప్రారంభించగా కొంత మేర సర్వే నిర్వహించారు. అయితే ఇందుకు కొంతమేర తప్పిదాలు నెలకొనడంతో సర్వే సిబ్బంది మార్పులకు చర్యలు చేపడుతునానరు. ఇది ఇలా ఉండగా ఆదివారం పలు గ్రామాలలో సర్వేకు సరైన సిగ్నల్ లేక సిబ్బంది ఇబ్బందులకు గురయ్యారు. ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేను ఎంపిడివో జి.పైడితల్లి, ఈవోపిఆర్‌డి గోపాలరావు, ప్రత్యేక అధికారి ప్రభాకర్ పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఇంటింట అక్షింతలు పంపిణీ



గరుగుబిల్లి, జనవరి 21 ప్రభాతవార్త

అయోధ్య నుంచి వచ్చిన రామస్పర్శిత అక్షింతలను మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శ్రీ ఉమారామ లింగేశ్వరస్వామి భజనమండలి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ మేరకు మేళతాళాలతో భక్తులు భజన చేసుకుంటూ అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామస్పర్శిత అక్షింతలను గ్రామంలోని ఆయా వీధులలో ఇంటింటికి పంపిణీ చేశారు. అదేవిధంగా జైశ్రీరామ్, జైశ్రీరామ్ అనే మంత్రాన్ని 108 సార్లు జరిపిస్తూ అక్షింతలను పంపిణీ చేయడం జరిగిందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి భజన మండలి సభ్యుడు బంకుపల్లి సూర్యనారాయణ శర్మ, గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు, చింతాడ తవిటాచారి, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి తాగునీరు కొళాయి అందించడమే టీడీపీ,జనసేన ధ్యేయం



భోగాపురం, జనవరి 21 ప్రభాతవార్త

నెల్లిమర్ల నియోజవకర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి లోకం మాధవి ఆధ్వర్యంలో మన ఊర్లో జనవాణి కార్యక్రమం భోగాపురం మండం తూడెం గ్రామంలో నిర్వహించడం జరిగింది. గ్రామంలో మహిళలు, యువత లోకం మాధవికి హారతులతో ఆహ్వానం పలికారు. గ్రామంలో మహిళలు తమకు ఉన్న సమస్యలను తెలుపుతూ వీధి దీపాలు కాలువలు సరిగా లేవని తాగునీరు కోసం చాలా ఇబ్బంది పడుతున్నామని పథకాలు అమల్లో కూడా ప్రస్తుత నాయకులు ప్రభుత్వం పక్షపాతం చూపిస్తున్నారని తెలియజేశారు. సమస్యలు విన్న లోకం మాదవి వచ్చే ఎన్నికల్లో జనసేన టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామంలోని నియోజకవర్గంలోని తాగునీరు. సమస్య లేకుండా, పారిశుద్ధ్యం సమస్యని నిర్మూలించే విధంగా జనసేన టీడీపీ ప్రభుత్వం పని చేస్తుందని వచ్చే ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై ఓటేసి తనను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు.

# పోలీసుల అదుపులో కోడి పందాలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు



రామభద్రపురం, జనవరి 21 ప్రభాతవార్త

మండల పరిధిలో గల కోటసిర్లాం గ్రామంలో అలుగోలు కళ్లం వద్ద కోడి పందాలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులని, రెండు కోడిపుంజులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 530 రూపాయలకు ఎస.ఐ జ్ఞాన ప్రసాద్ సమక్షంలో స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

# గజపతినగరంలో అట్టహాసంగా పూర్వ విద్యార్థుల కలయిక


## 3 ఏళ్ల తర్వాత కలుసుకున్న 1990-91 బ్యాచ్ విద్యార్థులు .. అప్పటి గురువులకు ఘన సత్కారం



గజపతినగరం, జనవరి 21 ప్రభాతవార్త

వారంతా 33 ఏళ్ల కిందట ఒకే పాఠశాలలో చదువుకున్నారు. ఉన్నత చదువుల కోసం విడిపోయి ఉద్యోగ రీత్యా రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల్లో కుటుంబాలతో స్థిరపడ్డారు. ఇప్పుడు వారంతా అదే పాఠశాలలో కలిశారు. అంతే గత స్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఆనందడోలికల్లా మునిగి పోయారు. అప్పటి గురువులను గుర్తు చేసుకుని ఆనందంతో ఉప్పొంగిపోయారు. చిన్న నాటి సంఘటనలు, అల్లరి చేష్టలు మననం చేసుకున్నారు. మూడు దశాబ్దాల తర్వాత వారంతా అదే పాఠశాలలో కలవడంతో వారు కేరింతలు కొట్టారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని వారి స్థితి గతులను పరస్పరం తెలియజేసుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి. గజపతినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 33 ఏళ్ల కిందట చదివిన 1990-91 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో అపూర్వ కలయిక కార్యక్రమం పేరిట వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ బ్యాచ్ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమకు విద్యా బుద్దులు నేర్పిన అప్పటి గురువులు అల్లు అప్పలస్వామి, మద్రాపు వేణు,ప్రభావతి,బాషామేడం, పద్మావతి, వరలక్ష్మి, లలిత కుమారి, కొండలరావు, మాధవరావులను వారంతా ఈ వేడుకల్లో భాగంగా ఘనంగా సత్కరించారు. అంతకు ముందు తమ గురువులను మేళతాళాలతో ఘన స్వాగతం పలుకుతూ పాఠశాలలోనికి ఆహ్వానించారు. వివిధ ప్రాంతాల్లో ఉన్నత స్థితిలో స్థిరపడిన పలువురు ఈ బ్యాచ్ విద్యార్థులు కార్యక్రమానికి రావడం వారిలో ఆనందం నింపింది. ఈ బ్యాచ్ కు చెందిన విద్యార్థుల్లో డాక్టర్ సురేంద్ర విశాఖ సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. చైతన్య అనే పూర్వ విద్యార్థి అమెరికాలోని న్యూజెర్సీ నగరంలో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డారు.పూసర్ల గంగరాజు అనే విద్యార్థి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడ్డారు. వీరంతా ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. అలాగే డిల్లీ, హైదరాబాద్, ముంబై,తిరుపతి నుంచి కూడా పూర్వవిద్యార్థులు హాజరయ్యారు. రాజకీయ రంగంలో స్థిరపడిన ప్రదీప్‌కుమార్,శ్రీరామ్, రెడ్డి రామ్‌కుమార్,తాడ్డి పద్మావతి, వ్యాపార రంగంలో స్థిరపడిన పూసర్ల మోహన్,కొల్లా సాయి,గంటా రవి,ఉపాధ్యాయులు బైరారు రమేష్‌కుమార్, ఆరిశెట్టి రవి పాల్గొన్నారు

# ప్రమాదంలో యువకుడు మృతి



పాచిపెంట, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలో గల పోలీస్‌స్టేషన్ సమీపంలో పాచిపెంటకు చెందిన భవిరెడ్డి పవన్‌కుమార్ (25) శనివారం సాయంత్రం విజయనగరం నుంచి పాచిపెంట వైపు వస్తుండగా మోటారు బైకు అదుపుతప్పి చెట్టును ఢీ కొనడటంతో తలకు బలమైన గాయం తలిగింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు కుటుంబీకులు సాలూరు తరలించి చికిత్స అందించినప్పటికీ అప్పటికీ మృతి చెందినట్లు వైద్యుడు తెలిపారు. పవన్‌కుమార్ లాయర్ కోర్సు ఫైనల్ ఇయర్ చదువుతూ సీనియర్ లాయర్ దగ్గర శిక్షణ తీసుకుంటున్నాడు. సంక్రాంతి పండుగ నిమిత్తం విజయవాడ నుంచి స్వగ్రామమైన పాచిపెంట చేరుకున్నాడు. తన సొంత పనుల నిమిత్తం శనివారం విజయనగరం వెళ్ళి తిరిగి వస్తుండగా స్వగ్రామానికి కొద్ది దూరంలో ఈ సంఘటన జరిగింది. తీవ్రంగా గాయపడిన పవన్‌కుమార్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు విడిచాడు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ నారాయణరావు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం కోసం సాలూరు హెచ్‌సికి తరలించారు.

# 25న వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర బహిరంగ సభను బహిష్కరించాలి

**-అంబేద్కర్‌ని కేవలం ఒకే వర్గానికి పరిమితం చేస్తున్న నయవంచకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి-ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏమి చేశారో జగన్ చెప్పాలి-ఉత్తరాంధ్ర ప్రజలకు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పిలుపు**



ఆముదాలవలస, జనవరి 21 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏం చేశారని.. ఏ ముఖం పెట్టుకుని బహిరంగ సభకు సిద్ధమవుతున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. ఈ పరిస్థితి ఉత్తరాంధ్ర ప్రజలందరూ ఆ బహిరంగ సభను బహిష్కరించాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పిలుపునిచ్చారు. ఇదే విషయమై ఆముదాలవలస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేశారా? విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించే ప్రయత్నం చేస్తున్నారా? యువతకు ఉపాధి కల్పించారా? అసలు ఏమి చేశారని ముఖ్యమంత్రి బహిరంగ సభకు సిద్ధమవుతున్నారని ప్రశ్నించారు. మరోవైపు ఉత్తరాంధ్రకు చెందిన వైసీపీ నాయకులు జగన్‌కు తొత్తులుగా మారి ఉత్తరాంధ్ర ద్రోహులుగా నిలిచిపోయారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడితేనా ఎస్సీ, నా ఎస్టీ, నా బిసి, నా మైనార్టీలు అనే ప్రగల్బాలు పలుకుతూ అన్నివర్గాల ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారన్నారు. కన్నతండ్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని బలోపేతం ఆశయాన్ని నెరవేర్చలేని అసమర్ధుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. మరోవైపు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోదరి షర్మిల తండ్రి ఆశయాన్ని నెరవేర్చినందుకు ప్రయత్నాలు చేయడం అభినందనీయమన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని దూరం పెట్టిన వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఏం న్యాయం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఒకప్పుడు జగనన్న వదిలిన బాణం చెప్పిన షర్మిల భగవంతు స్క్రిప్టులో ఇప్పుడు జగన్ పైనే దూసుకు వస్తున్నారన్నారు. ఇదిలా ఉండగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు చెందిన వారన్నారు. అయినప్పటికీ అంబేద్కర్ కేవలం ఒకే వర్గానికి పరిమితం చేస్తున్న నయవంచకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. దళితులంటే ఎంతో ప్రేమని చెబుతున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళిత పాలిట యమకింకరుడుగా మారిపోయారన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు తమ సొంత దళిత డ్రైవర్‌ని హత్య చేసే కారులోనే ఇంటికి పార్సిల్ పంపించారన్నారు. ఇటువంటి జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు మానసికంగా సిద్ధమయ్యారన్నారు. తెలుగుదేశం జనసేన కూటమి ఘన విజయం సాధిస్తుందని తద్వారా జగన్ ఆరాచక పాలనకు పూర్తిగా తెరపడుతుందన్నారు. విలేకర్ల సమావేశంలో విశాఖ పార్లమెంటు పార్టీ కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, ఐటిడిపి నాయకులు మేరుగు శరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

**-యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్**

ఆముదాలవలస, జనవరి 21 ప్రభాతవార్త



సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి దానికి అనుసంధానంగా 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించి ప్రజల వద్దకే ప్రభుత్వ పాలనను నేరుగా అందిస్తున్నారని యువనేత తమ్మినేని చిరంజీవినాగ్ పేర్కొన్నారు. ఆదివారం ఆముదాలవలస మండలం దూసిపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఆ కుటుంబానికి అందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా చిరంజీవినాగ్ మాట్లాడుతూ పార్టీలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలను సకాలంలో అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో రూ.1000లు పింఛను ఇచ్చినప్పుడు గంటల తరబడి పంచాయతీ కార్యాలయం వద్ద, ప్రజాప్రతినిదుల నివాసాల వద్ద నిలబడి వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడేవారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రూ.3వేలు పింఛను ఒకటో తారీఖునే సూర్యోదయం కంటే ముందే ఇంటికి వచ్చి వాలంటీర్లు అందిస్తున్నారని ఇది చారిత్రాత్మక వ్యవస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దశరథ, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, కుటికుప్పల సన్యాసిరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, గురుగుబెల్లి నీలారావు, ఎన్ని రామచంద్రరావు, కనుగుల కిషోర్, బెండి గాంధీ, తమ్మినేని వేణు తదితర వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎన్.టి.వాడలో వికసిత భారత్ కార్యక్రమానికి విశేష స్పందన

ఆముదాలవలస, జనవరి 21 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు వాటి తీరుతెన్నులు లబ్ధిదారులతో నేరుగా ప్రభుత్వ అధికారులు సమన్వయ పర్చి వారి నుంచి సమస్యలు తెలుసుకోవడం కోసం ఏర్పాటు చేసిన వికసిత భారత్ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందని సూరపునాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

## రజస్వల మహోత్సవానికి హాజరైన సిరిపురం

పాతపట్నం, జనవరి 21 ప్రభాతవార్త



మండలం కొరసవాడ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ మొర్రి గణపతిరావు కుమారుడు మొర్రి మధుసూదనరావు-నాగరత్నం దంపతుల కుమార్తె కృతిక రజస్వల మహోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు., ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ, రోనంకి చంద్రయ్య,పడాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్ర జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

పాతపట్నం, జనవరి 21 ప్రభాతవార్త

పాతపట్నంలోని మహేంద్ర జూనియర్ కళాశాలలో న్యాయశాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా జూనియర్ సివిల్ జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశంపై వివరించారు. ఈ కాలంలో ఇటువంటి నేరాలు ఎక్కువతున్న సందర్భంగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని విద్యార్థులు ఈ విషయాలపై అవగాహన కలిగి ఉండి ఏ విధమైన అనుమానం అనగా మీరు ఎదుటి వ్యక్తుల నుంచి అసౌకర్యం అనిపించినప్పుడు మొహమాటం పడకుండా మీ తల్లిదండ్రులకు తెలపాలని చెప్పారు.

## అన్ని వర్గాల వారికి ఆర్థిక, రాజకీయ సాధికారత కోసమే ఈ కులగణన

**-ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

పాతపట్నం, జనవరి 21 ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక, రాజకీయ సాధికారత కల్పించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాటలో పయనిస్తున్న ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంపూర్ణ కులగణనను నాంది పలికారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఆమె మండలంలోని పారాపురం గ్రామంలో నిర్వహించిన కుల గణన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను అందించడం ద్వారా సంతృప్తస్థాయిలో ప్రయోజనం చేకూర్చేలా వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ అడుగులు వేస్తున్నారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కుల గణన ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఆర్థిక, సామాజిక సాధికారత దిశగా కుల గణన చేయూతనిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు అందకుండా ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోయినా ఈ కుల గణన ద్వారా సులువుగా తెలుస్తుందని, తద్వారా వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుంటుందని తెలిపారు. గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కుటుంబాల స్థితిగతులు, కులాల వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ ఛైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పారాపురం సర్పంచ్ కుంచాల రత్నాలు, మాజీ ఎంపీటీసీ పిఎసిఎస్ డైరెక్టర్ కుంచాల నూకరాజు, ఎంపీడీఓ ఎం.పావని, ఎంపీటీసీ వనుమ లక్ష్మీనారాయణ, వైసీపీ నేతలు మఠం పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## తారకరామ కాలనీలో అన్నసంతర్పణ

కోటబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త

అయోధ్యరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని కొత్తపేట గ్రామ తారక రామ కాలనీలో శ్రీరామ మందిర ఆలయ ఆవరణలో సోమవారం అన్నసంతర్పణ జరుగునని యంగ్ బ్లూస్టార్ సభ్యులు, నిర్వాహకులు, ప్రజలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి రామ మందిరంలో స్వామి వారికి అభిషేకం, 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భజన కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటలకు అన్న సంతర్పణ కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక హారతి కార్యక్రమాలు జరుగనున్నారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారికి కృపకు పాత్రులు కాగలరని ఆయన పేర్కొన్నారు.

# సంతులిత అభివృద్ధి మోదీ నినాదం



ఆముదాలవలస, జనవరి 21 ప్రభాతవార్త

సమ్మిళిత అభివృద్ధి విధానాలతో భారతదేశాన్ని సంతులిత అభివృద్ధి వైపు తీసుకు వెళ్లడమే ప్రధాని మోదీ నినాదమని భాజాపా నియోజకవర్గ సమన్వయకర్త పి.సూరపునాయుడు అన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని లక్ష్మీనగర్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. భారతదేశ కీర్తిని యావత్ ప్రపంచం నినదించే స్థాయికి తీసుకు వచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కిందన్నారు. పేదలు ఆర్థికంగా, సామాజికంగా బలపడేలా సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైనాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. యావత్ ప్రపంచాన్నే కుదిపేసిన కరోనా రక్కసి నుంచి ప్రజలకు విముక్తి కలిగేలా సాహసోపేత చర్యలు తీసుకున్న మోదీ పాలనాదక్షత ప్రపంచానికే తలమానికం అన్నారు. కార్యక్రమంలో భాగంగా హాజరైన ప్రజలచే వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల క్యాలెండర్, సమగ్ర వివరాల సమాచార బ్రోచర్ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.రవిసుధాకర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పి.గద్దయ్య, కోశాధికారి రాజేష్, ఉపాధ్యాయ విభాగ సమన్వయకర్త జి.వెంకటరావు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ఎస్.స్వాతి, సి.హెచ్.అప్పారావు, వైకాపా వార్డు ఇన్‌ఛార్జ్‌లు ఎస్.రామారావు, సి.హెచ్.వెంకటరమణ తదితర మున్సిపల్, మెప్మా, వార్డు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## 175 సీట్లలో గెలిచేలా సిద్ధం చేయడమే లక్ష్యం

పాతపట్నం, జనవరి 21 ప్రభాతవార్త



యువజన శ్రామిక రైతు కాంగ్రెస్‌పార్టీ శ్రేణులందరినీ ఏకం చేసి, వారిలో చైతన్యం నింపుతూ రాబోయే ఎన్నికల్లో 175 సీట్లు గెలిచేలా వారిని సంసిద్ధం చేయడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 5 రీజియన్‌లలో క్యాడర్ సమావేశాలను నిర్వహించి క్యాడర్‌కి దిశా నిర్దేశం చేసేందుకు ఏర్పాటు చేయనున్న సమావేశాల్లో భాగంగా మొదటి సమావేశం ఈ నెల 27 గురువారం విశాఖపట్నం, భీమిలిలో నిర్వహించనున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ కేంద్రంలోని శాసనసభ్యురాలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి నియోజకవర్గ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నియోజకవర్గ పరిశీలకులు, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, ఐదు మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. సచివాలయం నుంచి 100 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు భీమిలి సదస్సుకు ఐదు మండలాల నుంచి ఐదు వేల మంది వరకు వెళ్లేందుకు ప్రణాళిక రూపొందించారు.

## కోండ్రు ఆధ్వర్యంలో కొండవలసలో భారీ చేరికలు

రేగిడి, జనవరి 21 ప్రభాతవార్త



మండలం కొండవలస గ్రామంలో మాజీ సర్పంచ్ తుమ్మి పద్మావతి అధ్యక్షతన 100 కుటుంబాలు తెదేపాలో చేరాయి. వీరిని సాదరంగా ఆహ్వానించి కోండ్రు మురళీమోహన్ పార్టీ కండువాలు వేశారు. ఈ కార్యక్రమంలో కోండ్రు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం గాడి తప్పిందన్నారు. రాష్ట్ర సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు, దాడులు, అడ్డగోలుగా భూముల ఆక్రమణలతో సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు 50వేల కోట్ల రూపాయల విలువ చేసే భూములను దోచుకున్నారని విమర్శించారు. సిబిఐ, ఈడి కేసుల్లో పూర్తిగా అవినీతి కేసుల్లో కూరుకుపోయిన జగన్ లాంటి సైకో సీఎం ఏపీకి అవసరం లేదని ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యేలను బదిలీ చేసి కొత్త ముఖాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని కోండ్రు మురళీమోహన్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, గురువాన రమేష్, మాజీ జెడ్పీటీసీ మంతిన ఉషారాణి, ధనలక్ష్మి, కృష్ణమూర్తి, భాస్కరరావు, తుమ్మి సింహాచలం, బెవర చంద్రరావు, తుమ్మి రమణ, చల్లా భుజంగరావు, శాసనపు లక్ష్మీగోవింద్, శశిభూషణం, పాలూరు రామినాయుడు, దుప్పలపాడు శ్రీను, ఆర్.గణపతి, శంకర్, మరిపి జగన్మోహన్‌రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా అప్సా కార్యవర్గ సభ్యుల ఎన్నిక

నరసన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త



ఆదివారం శ్రీకాకుళం జిల్లా ఏపీ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ (అప్సా) శాలిహుండంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈగల వేణుగోపాలరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యవర్గంలో తనను ఎంపిక చేసిన అప్సా సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. తాను అప్సా సంఘం పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. నరసన్నపేట నియోజకవర్గం అప్సా సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు వెలమల భాస్కరరావు, కార్యదర్శి రంజిత్‌కుమార్, కోశాధికారి ఇప్పిలి రవికుమార్, నరసన్నపేట అప్సా సభ్యులు పాల్గొన్నారు.

## గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీలో ఇంటింటా అయోధ్య అక్షింతలు పంపిణీ



కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త

కొత్తూరు మండలం గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు ఇంటింటా పంపిణీ చేసినట్లు స్థానిక పెదకోట సాధుబాబు ఆదివారం సాయంత్రం విలేకర్లకు వెల్లడించారు. నేడు అయోధ్యలో శ్రీరామచంద్రుని విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనున్న సంగతి అందరికీ విధితమే. ఈ సందర్భంగా నేరుగా అయోధ్య నుంచి గ్రామానికి వచ్చిన విశేష అక్షింతలు గ్రామంలోని ప్రతి ఇంటికి పంచే కార్యక్రమం చేపట్టి ఇంటింటికి అందజేసినట్లు సర్పంచ్ సాధుబాబు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శ్రీరామచంద్రుని చిత్రపటాన్ని మేళతాళాలతో, భజన బృందాల నడుమ శ్రీరాముని జెండాలు చేత పట్టుకుని అంగరంగ వైభవంగా కన్నుల పండువగా పెద్దఎత్తున గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో రామనామ స్మరణతో గ్రామం మార్మోగిపోవడం విశేషం. కార్యక్రమంలో సర్పంచ్ సాధుబాబు, భజన బృందం సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాన్సర్‌ను మొదటి దశలో అరికట్టవచ్చు : డాక్టర్ అప్పలనాయుడు

కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త



క్యాన్సర్‌ను ప్రథమ దశలో వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే అరికట్టవచ్చునని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ అగతముడి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రైవేటు ఫంక్షన్‌హాలులో గ్రామీణ వైద్యులకు డాక్టర్ అప్పలనాయుడు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పలనాయుడు మాట్లాడుతూ క్యాన్సర్ అంటువ్యాధి కానే కాదని, పుట్టుమచ్చల్లో మార్పులు, నొప్పి లేకుండా పెరిగే గడ్డలు, నెలసరి మధ్యలో అయ్యే రక్తస్రావం, రొమ్ము నుంచి అయ్యే రక్తస్రావం ఇవన్నీ క్యాన్సర్‌ను అనుమానించాల్సిన లక్షణాలని వివరించారు. జీవనశైలి క్యాన్సర్‌కు ఒక కారణంగా అనుకోవచ్చు. మద్యం, పొగ తాగడం, ఆహార పదార్థాల్లో రంగులు, రసాయనాలు వాడటం, హార్మోన్లు అధికంగా వాడటం, అధిక బరువు, నీటి, వాతావరణ కాలుష్యాలు వలన క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందన్నారు. ఎముకలు, కాలేయం, ఊపిరితిత్తులు ఇలా ఏ అవయవము దానికి అతీతం కాదు. అలా విస్తరిస్తూ లింఫ్ నాళాలు, రక్తం ద్వారా ఏ భాగినికైనా పాకుతుంది. మిగతా అవయవాలకు పాకిందంటే అది లేటు దశ అని అర్థం. ఈ దశకు చేరుకోకుండా చికిత్స తీసుకుంటే దాన్ని అదుపు చేయవచ్చాన్నారు. పిల్లల్లో వచ్చే కొన్ని క్యాన్సర్‌లను అదుపులో పెట్టగలగడమే కాదు పూర్తిగా నయం అవకాశం ఉందన్నారు. పిల్లల్లో వచ్చే క్యాన్సర్లను 80 శాతం వరకు నయం చేయగలమన్నారు.

### క్యాన్సర్ గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు

క్యాన్సర్ సోకిన అవయవాన్ని బట్టి లక్షణాలు మారుతుంటాయని వివరించారు. క్యాన్సర్ అంటువ్యాధి కానే కాదు. కానీ గర్భాశయ ముఖద్వార (సర్విక్స్) క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పివీ వైరస్ శృంగారంతో, లివర్ క్యాన్సర్‌కు దారి తీసే హెపటైటిస్ బి, సి వైరస్‌లు సురక్షితం కాని శృంగారం, రక్తమార్పిడిల ద్వారా సోకే ప్రమాదం ఉందన్నారు. హెచ్‌పివి వైరస్ సోకకుండా మహిళలకూ హెపటైటిస్ బి వైరస్ సోకకుండా అందరికీ వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు సంఘం ప్రతినిధులు శ్రీనివాసరావు, అచ్చెంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## విధానాలు నచ్చే టీడీపీలోకి

కోటబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ విధానాలు, క్రమశిక్షణ అంతకు మించి టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుచూపు నచ్చి తెలుగుదేశం పార్టీలోకి చేరానని సారవకోట మండలం మదనాపురం పంచాయతీ మాజీ సర్పంచ్ కోనారి సింహాచలం అన్నారు. శుక్రవారం రాత్రి తన స్వగ్రామంలో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, నరసన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తిల సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో ఆయన చేరారు. సింహాచలంకు పార్లమెంటు సభ్యులు కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ, మాజీ శాసనసభ్యులు బొగ్గు రమణమూర్తిల ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాత్రి 11 గంటలు దాటినప్పటికి ఎంపీ ప్రసంగాన్ని ప్రజలంతా ఆసక్తికరంగా వినడం ఆశ్చర్యకరం. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి, సారవకోట మండలాల ముఖ్యనాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మృతుడు రామేశ్వరం పట్నాయక్ కుటుంబ సభ్యులకు దేవానంద్‌రెడ్డి పరామర్శ



కోటబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలోని కురుడు గ్రామానికి చెందిన యుటిఎఫ్ నాయకులు, సీనియర్ ఉపాధ్యాయులు రామేశ్వరం పట్నాయక్ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్ష సంచాలకులు (ఎపి డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్) శ్రీకాకుళం జిల్లాలో డీఈఓగా గతంలో పని చేసిన దేవానంద్‌రెడ్డి పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట జిల్లా యుటిఎఫ్ నాయకులు వై.వాసుదేవరావు, గొందు నారాయణరావు తదితరులు ఉన్నారు.

## పిల్లలను చదివించాలి

కోటబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త



జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే పిల్లలను తల్లిదండ్రులు చదివించాలని యాదవ ఉద్యోగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు డొక్కరి ధనుంజయరావు కోరారు. ఆదివారం మండలం కొత్తపేట శివకేశవ కళ్యాణమండపంలో జరిగిన యాదవ విద్య నవచైతన్య సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలను తప్పనిసరిగా బడిలో చేర్పించి తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. విద్య, విజ్ఞానంతోనే యాదవుల ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలు ముడిపడి ఉన్నాయని ఆ దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. ఉన్నత విద్య చదివిన వారికి వివిధ ఉద్యోగాల్లో స్థిరపడిన వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఉపాధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ, యాదవ నాయకులు బొడ్డు చెంచులు, బొడ్డు అప్పన్న, కోనారి సింహాచలం, పిలక ధనుంజయరావు, నీలకంఠేశ్వరరావు, కొర్రాయి చలపతిరావు తదితరులు ఉన్నారు.

## టెక్కలిని గెలిపించి జగనన్నకు కానుకనిద్దాం



కోటబొమ్మాళి, జనవరి 21 ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కానుకనిద్దామని ఎమ్మెల్సీ మరియు టెక్కలి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని చిన్నసాన, రామేశ్వరం, కొత్తపల్లి, సరియాపల్లి, దంత, కురుడు, కిష్టిపురం, మహాసాహెబ్‌పేట, తాటిపర్తి, నీలంపేట, పట్టుపురం, కస్తూరిపాడు, విశ్వనాథపురం పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. పాకివలస గ్రామంలో ఆ గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు దండాసి కృష్ణవేణి, దండాసి సింహాచలం శ్రీనివాస్‌కు పూలదండలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. అందరం కలిసికట్టుగా పని చేసి టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ జెండాను ఎగురవేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజారామకృష్ణారెడ్డి, సర్పంచ్‌లు గొందు చాందిని మురళి, పిట్ట భారతి శ్రీనివాస్, బోనెల పావని, కోతి చిన్నారావు, నాయకులు, పొన్నాన మోహనరావు, బోనెల ఎల్లయ్య, జెసిఎస్ మండల కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి ముఖ్యులతో మాజీ ఎమ్మెల్యే కలమట సమీక్ష సమావేశం

కొత్తూరు, జనవరి 21 ప్రభాతవార్త



కొత్తూరులోని కలమట కాంప్లెక్స్‌లో మండలానికి చెందిన మెట్టూరు బిట్ 2, కుంటిభద్ర, వసప, మహార్తాపురం, కొత్తూరు గ్రామ పంచాయతీలకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పంచాయతీ ముఖ్యులతో ఆదివారం పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన వీరితో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పార్టీ బలోపేతం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ముఖ్యులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు అగతముడి అరుణ్‌కుమార్, నెల్లి అచ్యుతరావు, కోటి, ఐదు పంచాయతీల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రామ మందిరం ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు



ఇచ్ఛాపురం, జనవరి 21 ప్రభాతవార్త

అయోధ్య రామమందిరంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా పలు చోట్ల ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రత్తకన్న తోటవీధిలో 153 గృహాలకు జైశ్రీరాం నామ పత్రం అందించారు. అలాగే 108సార్లు హనుమాన్ ఛాలిసా పఠించారు. రైల్వేస్టేషన్ వద్ద ఉన్న త్రినాధస్వామి మందిరంలో రాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సహస్ర దీపాలంకరణ సేవ చేపడుతున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. రైల్వేస్టేషన్‌ను కూడా విద్యుత్ అలంకరణతో తీర్చిదిద్దారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ఆవరణలో అభయాంజనేయస్వామి ఉపాలయంలో ప్రత్యేక హారతులు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

## అంగన్వాడీల ఛలో విజయవాడను అడ్డుకున్న పోలీసులు

ఇచ్ఛాపురం, జనవరి 21 ప్రభాతవార్త



అంగన్వాడీలు గత 41 రోజులుగా చేపడుతున్న సమ్మెలో భాగంగా ఛలో విజయవాడకు సిద్ధమయ్యారు. సిఐ ఇమ్మాన్యుయెల్ రాజు, టౌన్ ఎస్సై గోవిందరావుల ఆధ్వర్యంలో పోలీసులు వీరిని అడ్డుకున్నారు. స్టేషన్‌కు తరలిస్తుండగా రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

22-1Pg10:Layout 1 1/1/02 5:58 AM Page 1



## ఇంగ్లండ్ సిరీస్ నుంచి హ్యారీబ్రూక్ ఔట్

**న్యూఢిల్లీ:** భారత గడ్డపై ఈసారి టెస్టుసిరీస్ గెలిచే పట్టుదలతో నెలన్నరరోజులముందేజట్టును ప్రకటించి ప్రత్యేకశిబిరం ఏర్పాటుచేసి ముమ్మర సాధనచేస్తోంది. మరో నాలుగురోజుల్లో మ్యాచ్‌ప్రారంభం అవుతుండగా జట్టుకు భారీషాక్ తగిలింది. కొన్ని రోజులుగా



ఇంగ్లీష్‌జట్టుటెస్టు విజయాల్లో కీలకంగా ఉన్న యంగ్‌ప్లేయర్ హానయరీబ్రూక్ ఈ సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఈ సంగతి ఇంగ్లండ్‌వేల్స్ క్రికెట్‌బోర్డు ధృవీకరించింది.

ఈనెల 25నుంచి షురూ అయ్యే టెస్టుసిరీస్‌నుంచి హ్యారీబ్రూక్ తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలవల్ల ఆతడు ఈ సిరీస్‌మొత్తానికి అందుబాటులో ఉండటంలేదని ఇంగ్లండ్ బోర్డు తెలిపింది. ఇంగ్లండ్‌టెస్టు విజయాల్లోబ్రూక్‌ది కీలకపాత్ర. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి వన్డే తరహాలోపరుగులుచేయడం ఈతడి స్పెషల్. బ్రూక్‌స్థానంలో మరోప్లేయర్‌ని ఎంపికచేసారు. సర్రే బానయటర్ డాన్ ఆలరెన్స్‌ను జట్టుకు నియమించింది. 26 ఏళ్ల లారెన్స్ ఇప్పటివరకూ 11 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 29 సగటుతో 551పరుగులుచేసాడు.



## అండర్19 మ్యాచ్‌లో... భారత్-బంగ్లా ఆటగాళ్ల వాగ్వాదం

**బ్లూఫోంటీన్:** అండర్19 వన్డేప్రపంచకప్‌లో భారత్ బంగ్లాజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో క్రికెటర్లమధ్య ఘర్షణ జరిగింది. టీమిండియా కెప్టెన్ ఉదయ్ సహారన్ బంగ్లాదేశ్ ఆటగాడు ఆరిపుల్ ఇస్లాంమధ్య మాటల యుద్ధం జరిగింది. టీమిండియా ఇన్నింగ్స్ 25వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. భారత జట్టు 31 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయి కష్టాల్లో ఉన్న దశలో ఓపెనర్ ఆదర్శ్ సింగ్ కెప్టెన్ ఉదయ్ సహారన్‌లు కలిసి మూడో వికెట్‌కు 116 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. ఈజోడీని చీల్చడంలో బంగ్లా బౌలర్లు విఫలం అయి సహనం కోలన్పయారు. ఈక్రమంలో ఫీల్డర్లలో ఒకరయిన ఆరిపుల్ ఇస్లాం ఉదయ్ సహారన్‌ను ఏదో అన్నాడు. అదివిన్న సహారన్ ఆరిపుల్‌లో వాగ్వాదానికి దిగాడు.మరో బంగ్లా ఆటగాడు ముహ్ఫుజుర్ ర్‌మాన్ రబ్బీకూడా అక్కడికి వచ్చాడు. మాటలయుద్ధం మరింతపెరిగింది. బంగ్లా ఆటగాడిపైకి ఉదయ్ దూసుకెళ్లడం విడియోలోకనిపించింది. ఇంతలోనే అంపైర్‌జోక్యంచేసుకుని ఆటగాళ్లకు సర్దిచెప్పాడు. దీనితో ఘర్షణ సద్దుమణిగింది.

## అయోధ్యరాముడికి సెంచరీ అంకితమిచ్చిన కీపర్ భరత్



**ముంబయి:** భదారత జట్టు వికెట్‌కీపర్ శ్రీకర్‌భరత్ శ్రీరాముడిపై తన భక్తిని చాటుకున్నాడు. స్వదేశంలో ఇంగ్లండ్ లయన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అజేయ శతకంతోమెరిసిన భరత్ ఈ సెంచరీని అయోధ్యరాముడికి అంకితంచేసాడు. సెంచరీ కొట్టాక ఈ బ్యాటర్ వినూత్న సంబరాలుచేసాడు. శ్రీరాముడిలా విల్లు ఎక్కుపెట్టి బాణం వదిలినట్లు అభినయించి కెమేరా కంటపడ్డాడు. ప్రస్తుతం ఆ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామమందిరంలో జనవరి 22న బాలరాముడి ప్రాణప్రతిష్ట జరగనుంది. రెండురోజుల క్రితమే 51 అడుగుల ఎత్తయిన రామ్‌లల్లా కృష్ణశిలా విగ్రహాన్ని గర్భగుడిలో పెట్టారు.

ఈ బారాముడికే తన సెంచరీని అంకితమిస్తున్నట్లు శ్రీకర్‌భరత్‌ప్రకటించి తన భక్తిభావాన్ని చాటుకున్నాడు. భరత్ భారత్‌ఏజట్టు తరపున మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆడుతున్నాడు. రెండోమ్యాచ్‌లో భరత్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 165 బంతుల్లో 116 పరుగులుచేసి జట్టును ఓటమినుంచి బయటపడేశాడు. భరత్ వీరోచిత ఇన్నింగ్స్‌తో భారత ఏ జట్టు మ్యాచ్‌ను డ్రాచేసుకుంది. ఈసెంచరీతో భరత్ తన ఎంపిక సరైనదేనని చాటాడు. అయితే తొలిమ్యాచ్‌లో వికెట్‌కీపర్ ఛాన్స్ వస్తుందో లేదో అనుమానంగానే ఉంది.



## ప్రీక్వార్టర్స్‌తో ముగిసిన ఆండ్రీవా పోరు!

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో సంచలన విజయాలతోనాలుగోరౌండ్‌కుచేరుకున్న రష్యా స్టార్ మిర్రా ఆండ్రీవా పోరాటం ప్రీక్వార్టర్స్‌లోనే ముగిసింది. రెండో రౌండ్‌లో ఆరో సీడ్‌ఓనస్ జబేర్‌ను ఓడించిన ఈ 16 ఏళ్ల యువతి ప్రీక్వార్టర్స్‌లో తొమ్మిదోసీడ్ బార్బ్రరా క్రెజికోవా చేతిలో ఓడింది. ఆదివారంజాన్‌సెనా ఎరీనా వేదికగా ముగిసిన మహిళల ప్రీక్వార్టర్స్ పోరులో ఆండ్రీవా 6-4,3-6,2-6 తేడాతో క్రెజికోవా చేతిలో పరాజయం పాలయింది. ఈ విజయంతో క్రెజికోవా క్వార్టర్‌నసలో డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకతో పోటీపడుతోంది. తొలిసెట్ గెలిచిన ఆండ్రీవా తర్వాత అదేజోరు చూపించలేదు. రెండోసెట్‌నుంచి నరకెజికోవా పుంజుకుంది. ఆండ్రీవాను కోలుకోనీయకుండాచేసింది. వరుస సెట్లలో గెలిచి మ్యాచ్‌ను సొంతంచేసుకుంది. తొలిరౌండ్‌లోబ్రిటన్‌కుచెందిన పెరాను ఓడించిన ఆండ్రీవా రెండోరౌండ్‌లోజబేర్‌నుచిత్తుచేసింద.ఇ మూడోరౌండ్‌లో ప్యారీని ఓడించి ప్రీక్వార్టర్స్ అర్హత సాధించింది. అయితేప్రీక్వార్టర్స్‌లో మాత్రం గెలవలేకపోయింది.

## ఆట



## ఖేల్‌రత్న జోడీకి ఇండియా ఓపెన్‌లో నిరాశే!

**న్యూఢిల్లీ:** ఖేల్ రత్న అవార్డుగ్రహీతలజోడీ రుత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలకు ఇండియా ఓపెన్‌లో నిరాశే ఎదురయింది. స్వదేశంలోజరుగుతున్న టోర్నీలో ఈజోడీ 21-15, 11-21, 18-21 తేడాతో దక్షిణకొరియాకు చెందినమిన్ హ్యాక్ సియో సియుంగ్ జేలచేతిలో ఓడింది. ఇటీవలే మలేషియా ఓపెన్ ఫైనల్‌లోనున తదిపోరులో తడబడిన ఈ భారత్‌జోడీ తాజాగా ఇండియా ఓపెన్‌లో కూడా తడబడింది. ఆదివారం ముగిసిన పురుషుల డబుల్స్‌లో సాత్విక్ చిరాగ్‌లు తొలిసెట్‌ను గెలుచుకున్నారు. కానీ దక్షిణ కొరియా జోడీ రెండో రౌండ్‌లో అనూహ్యంగాపుంజుకుని సెట్‌ను చేసుకుంది. మిన్ సియోల దూకుడు ముందు భారత ద్వయం తేలిపోయింది. ఇక మూడో రౌండ్‌లోమన షట్లర్లు పోరాడినామూడు పాయింట్ల తేడాతో దక్షిణకొరియా జంటనే సెట్‌తోపాటు మ్యాచ్‌ను కూడా సొంతంచేసుకుంది. అలాగే పురుషుల సింగిల్స్ టైటిల్:లో చైనా ప్లేయర్ షియుకి 23-21, 21-17 తేడాతో హాంకాంగ్ కు చెందిన లీచెక్‌యూను చిత్తుచేసి టైటిల్‌సాధించాడు. మహిళల సింగిల్స్‌లోచైనీస్ తైఫీకిచెందిన తైజూయింగ్‌టైటిల్ సాధించింది. తుదిపోరులో ఆమె 21-16, 21-12 తేడాతో చైనా క్రీడాకారిణి చెన్‌యూఫీని ఓడించింది. మహిళల డబుల్స్‌లోజపాన్ ద్వయం మత్సుమొటో నగహర 21-12, 21-13తేడాతో ఝంగ్ షుగ్జియన్ జెంగ్‌యు చైనా షట్లర్లనోడించి విజేతగా నిలిచింది.

## షోయబ్ మాలిక్ అరుదైన రికార్డు!



**కరాచి:** పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ సృష్టించిన ఓ రికార్డు నెట్టింట వైరల్ అవుతోంది. మళ్లీపెళ్లిచేసుకున్నట్లుప్రకటించిన తర్వాత షోయబ్ అరుదైన రికార్డు సాధించాడు. టి20ల్లో 13 వేలకుపైగా పరుగులుచేసిన తొలి ఆసియా క్రికెటర్‌గా అవతరించాడు. బంగ్లాదేశ్‌ప్రీమియర్‌లీగ్‌లో ఫార్చూన్ బరిషల్‌తరపున బరిలోకి దిగాడు. రాంగ్‌పుర్ రైడర్స్ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యఛేదనలో షోయబ్ 18 బంతుల్లో 17 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి తన జట్టును గెలిపించాడు. టి20 కెరీర్‌లో 13,010 పరుగులుచేసిన బ్యాటర్‌గా షోయబ్ నిలిచాడు. ఆతడి కంటేక్రిస్‌గేల్ 14,562 పరుగులు చేసి అగ్రస్థానంలో ఉన్నాడు. మాలిక్ మొత్తం 526 మ్యాచ్‌లు ఆడాడు. 124 అంతర్జాతీయ టీ20ల్లో 2435 పరుగులుచేసాడు. మిగిలినవన్నీ కూడా ఫ్రాంచైజీక్రికెట్‌లోనే ఆడాడు. పిపిఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన మాలిక్ పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్, కరిబియన్ లీగ్, బిపిఎల్‌తోసహా ఇతర టోర్నీల్లో పాల్గొన్నాడు. ఇక టెస్టులు వన్డేలకు వీడోనకలుపలికిన మాలిక్ టి20లకు రెస్ట్ ఇవ్వలేదు. ఫ్రాంచైజీ లీగుల్లో ఆడుతూనే జాతీయ జట్టులోకి వచ్చే ఛాన్స్‌కోసం ట్రైచేస్తున్నాడు. జూన్‌నుంచి ప్రారంభం అయేనయ పొట్టికప్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

## ఎలాంటి ఒటిపి లేకుండా కొత్త రకం చీటింగ్..కేంద్రం అలర్ట్

**న్యూఢిల్లీ, జనవరి 21:** సైబర్ నేరాలను అరికట్టేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇలాంటి నేరాల విషయంలో కేంద్రం వినియోగదారులను పదేపదే హెచ్చరికలు జారీ చేస్తోంది. తాజాగా మరో మోసం గురించి హెచ్చరిక జారీ చేసింది. దేశ ప్రజలను సురక్షితంగా ఉండాలని కోరింది. సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించేందుకు హోం మంత్రిత్వ శాఖ కొత్త హెచ్చరికలు జారీచేసింది. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. ఎలాంటి ప్రమేయం లేకుండానే వినియోగదారుల బ్యాంకు ఖాతాలో డబ్బు ఖాళీ అవుతోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీచేసిన హెచ్చరిక. చాలా సందర్భాల్లో వినియోగదారులు ఒటిపిని అడగకుండానే బ్యాంకులో సొమ్ము ఖాళీ అవుతోంది. హ్యాకర్లు వ్యక్తులను ట్రాప్ చేసేందుకు ఫోన్‌కు సందేశం పంపుతున్నారు. మరో మాటలో చెప్పాలంటే, మీరు హ్యాకింగ్‌ను నివారించాలనుకుంటే ఇలా చేయండి అంటూ ఓ మెసేజ్ వస్తోంది. ఇది ఒక సంఖ్యను కూడా ఇస్తుంది. ఈ నంబర్‌కు డయల్ చేయాలని, లేని పక్షంలో తన ఫోన్ స్విచ్ ఆఫ్ అవుతుందని మెసేజ్ ఉంటుంది. అంటే ఫోన్ వల్ల ఉపయోగం ఉండదు. చాలా మందికి ఇది తెలియదు. మెసేజ్‌లో హ్యాకర్లు పంపుతున్న నంబర్‌కు మీరు డయల్ చేస్తే వారు ముందుగా మీ ఫోన్‌కు అన్ని యాక్సెస్‌ను కలిగి ఉంటారు. ఫలితంగా మీరు ఫోన్‌లో ఏమి చేస్తున్నారో హ్యాకర్ లేదా స్కామర్ తెలుసుకోవచ్చు. అప్పుడు మీరు ప్రమాదంలో పడిపోతారు. అంటే మీరు ఫోన్‌లో ఒటిపిని పొందరు. కానీ మీ బ్యాంకు ఖాతాకు సంబంధించిన పూర్తి వివరాలు వారు తెలుసుకుంటారు. మీరు ఇలాంటి మోసాల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలనుకుంటే, ముందుగా అలాంటి సందేశాలకు ప్రత్యుత్తరం ఇవ్వకండి. ఎందుకంటే ఫోన్ లేదా సిమ్ కార్డు హ్యాక్ అయితే ఫోన్లలో ఎలాంటి సమాచారం ఇవ్వరు. చాలా సందర్భాలలో మీరు యాప్‌ని ఫోన్‌కి డౌన్‌లోడ్ చేయమని కూడా అడగబడతారు. వాస్తవానికి ఇది విపిఎన్ యాప్, ఇది మీ ఫోన్ నుంచి మొత్తం డేటాను దొంగిలిస్తుంది. అయితే తెలియని నంబర్ల లింక్‌పై క్లిక్ చేయవద్దు.



## భారత్‌లో గ్లోబల్ కంపెనీల రిటైల్ బాట !

**న్యూఢిల్లీ, జనవరి 21:** అభివృద్ధి చెందుతున్న ఎమర్జింగ్ ఎకానమీగా ఇండియా ఎదుగుతోంది. దాంతో అంతర్జాతీయంగా చాలా దేశాల నుంచి పెట్టుబడులు ఆకర్షిస్తోంది. అందులో భాగంగానే గ్లోబల్ రిటైల్ కంపెనీలు ఇండియా బాట పడుతున్నాయి. దేశీయ వినియోగదారులను ఆకర్షించడానికి పెద్ద మొత్తంలో స్టోర్లు ఓపెన్ చేస్తున్నాయి. యువత గ్లోబల్ బ్రాండ్లకు ఆకర్షితులు అవుతుండడంతో ఇండియాలో తమ మార్కెట్ పెంచుకోవాలని కంపెనీలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ఈ యేడాది ఇండియాలో విదేశీ కంపెనీలు స్టోర్లు ఓపెన్ చేయడానికి సుమారు 160 బ్రాండ్లు లోకల్ సంస్థలతో లేదా సొంతంగా స్టోర్లు పెట్టడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. విదేశీ కంపెనీలకు లోకల్ పార్టనర్లను వెతకడంలో సాయపడే ఫ్రాంచైజ్ ఇండియా హోల్డింగ్స్ తాజాగా నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం ఒక యేడాదిలో ఇంత భారీగా విదేశీ బ్రాండ్లు ఇండియాకు రావడం ఇదే మొదటి సారి. విదేశీ కంపెనీలు వచ్చే ఐదేళ్లలో సుమారు 5వేల స్టోర్లను ఓపెన్ చేస్తాయని అంచనా. ఫలితంగా దాదాపు రూ.2078 కోట్లు ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉంది. ఇండియాలో తమ కార్యకలాపాలు సాగించాలనుకుంటున్న కంపెనీల్లో ఫుడ్ అండ్ బెవరేజెస్ సెక్టార్ సంస్థలే ఎక్కువగా ఉన్నాయని ఫ్రాంచైజ్ ఇండియా హోల్డింగ్స్ ఛైర్మన్ గౌరవ్ మౌర్య పేర్కొన్నారు. ముఖ్యంగా కేఫ్, కాఫీ, చెయిన్స్ ఏర్పాటు చేయడానికి కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయని చెప్పారు. సాధారణంగా బర్గర్లు, పిజ్జా స్టోర్లను విదేశీ కంపెనీలు ఎక్కువగా ఓపెన్ చేయడానికి ఆసక్తి చూపిస్తుంటాయి.



## మరిన్ని లేఆఫ్స్ తప్పవు: సుందర్ పిచాయ్

**వాషింగ్టన్, జనవరి 21:** టెక్ కంపెనీల్లో కొలువుల కోతల కాలం కొనసాగుతోంది. రోజుకో కంపెనీ మొహమాటం లేకుండా ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలోనే గూగుల్ నుంచి అతిపెద్ద ప్రకటన ప్రస్తుతం ఉద్యోగుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సహా కొత్త ప్రాధాన్యతలపై దృష్టిసారించిన గూగుల్ సెర్చ్ ఇంజిన్ దిగ్గజంలో మరిన్ని ఉద్యోగాల తొలగింపులు తప్పవని భారత సంతతికి చెందిన సిఇఒ సుందర్ పిచాయ్ టెక్కీలను హెచ్చరించారు. ఈ రోల్ ఎలిమినేషన్‌లు కూడా సంవత్సరం తగ్గింపుల స్థాయిలో లేవని, ప్రతి బృందాన్ని తాకబోవని సిబ్బందికి తాజాగా పంపిన ఇ-మెయిల్ ద్వారా వెల్లడించారు. మార్పుల్లో చాలా వరకు ఇప్పటికే ప్రకటించబడ్డాయని, కొన్ని బృందాలు అవసరమైన చోట యేడాది పొడవునా నిర్దిష్ట వనరుల కేటాయింపు నిర్ణయాలను తీసుకుంటాయని, కొన్ని పాత్రలు ప్రభావితం కావచ్చున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణ ప్రమాదాల కారణంగా గూగుల్ గడచిన యేడాది కాలంలో ఏకంగా 12వేల మంది ఉద్యోగులను తొలగించింది. ఇదే క్రమంలో పనిలో సమర్థత, సృజనాత్మకత కోసం ఏఐని ఉపయోగించాలనే ఒత్తిడి మధ్య కంపెనీ తన గ్లోబల్ యాడ్ టీమ్ నుంచి వందల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇవి గూగుల్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రకటనలు చేసే చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు మెరుగైన మద్దతును అందించే క్రమంలో తీసుకున్న కోతలుగా చెప్పబడింది. కొత్త యేడాది 2024 ప్రారంభం నుంచి గమనిస్తే అమెజాన్ తన ట్విచ్ విడియో స్ట్రీమింగ్, మెజాన్ ఎంజీఎం స్టూడియోలలో వందలాది మంది వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని సిబ్బందిని కూడా తగ్గించింది. కరోనా కాలంలో అమెరికాకు చెందిన సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ దాదాపు 20వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. అలాగే అమెజాన్ మొత్తంగా 27వేల మందిని తొలగించాల్సి వచ్చింది.




## వాణిజ్యం

## కంపెనీల ఆర్థికవృద్ధిపై సిఇఒల ధీమా

**ముంబై, జనవరి 21:** పలు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల్లో భారతీయ సిఇఒ హవా కొనసాగుతూ ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి తాజాగా వారిపై జరిపిన సర్వేలో పలు ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. ఎక్కువ శాతం మంది ఒకే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్‌లోని మెజారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు (సిఇఒ) రాబోయే 12 నెలల్లో దేశ ఆర్థిక వృద్ధిపై ఆశాజనకంగా ఉన్నట్లు పిడబ్ల్యుసి సర్వే వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 4,702 మంది సిఇఒలలో దేశంలోని 79 సిఇఒలు అభిప్రాయాల ఆధారంగా నివేదిక తయారైంది. వారిలో 86 శాతం మంది ఆర్థిక వ్యవస్థ మెరుగుదలపై నమ్మకంతో ఉన్నారు. గతయేడాది తో పోలిస్తే 30శాతం మంది పాజిటివ్‌గా రెస్పాండ్ అయ్యారు. ఇందుకు విరుద్ధంగా గ్లోబల్ సిఇఒలలో కేవలం 44 శాతం మంది మాత్రమే తమ భూభాగాల్లోని ఆర్థిక అవకాశాల గురించి ఒకే విధమైన ఆశావాదాన్ని పంచుకుంటున్నారు. 2023లో తొమ్మిదవ ర్యాంకు సాధించిన ఇండియా, గ్లోబల్ సిఇఒలకు ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానంగా ఐదవ స్థానానికి చేరుకుంది. దీంతో ప్రపంచ స్థాయిలో భారతదేశ సానుకూల ఆర్థిక దృక్పథం కనిపిస్తోంది. దేశంలోని 62 శాతం మంది బిజినెస్ హెడ్స్ వచ్చే యేడాది తమ కంపెనీల వృద్ధిపై చాలా నమ్మకంగా అంచనాలను వ్యక్తం చేశారు. అయితే గ్లోబల్ సిఇఒలలో కేవలం 37శాతం మంది మాత్రమే ఇలాంటి విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్లు సర్వే హైలైట్ చేస్తోంది. ద్రవ్యోల్బణం, సైబర్ అటాక్‌లు రాబోయే 12నెలల్లో తమ కంపెనీలకు ప్రాథమిక ముప్పుగా భారత సిఇఒలు గుర్తించారు. ఇండియన్ సిఇఒలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని సగం మంది ప్రధాన ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నట్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఇటీవల నివేదించింది. కఠినమైన ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ చీలికలు, జనరేటివ్ ఏఐ వేగవంతమైన అభివృద్ధి వంటి సవాళ్లు ఉన్నాయి. ఇందుకు అదనంగా నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ డేటా ప్రకారం ఆహార ధరల పెరుగుదల కారణంగా డిసెంబరు 2023లో రిటైల్ ద్రవ్యోల్బణం 4 నెలల గరిష్టస్థాయి 5.69 శాతానికి చేరుకుంది.



## టైర్ల పరిశ్రమకు రెడ్ సీ ఎఫెక్ట్..

**ముంబై, జనవరి 21:** భారతదేశంలోని టైర్ల పరిశ్రమ ఎర్ర సముద్రం అంతరాయం కారణంగా రవాణా సమయాలు, సరకు రవాణా ధరలపై ప్రభావం చూపుతోంది. ఈ పరిణామాలు టైర్ల ఎగుమతులతో పాటు వాటికి అవసరమైన ముడిపదార్థాల దిగుమతులను కూడా భారీగా దెబ్బతీస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కేప్ ఆఫ్ గుడ్ హోప్ ద్వారా నౌకలను మళ్లించడం వల్ల ఇండియా-రోటర్‌డ్యామ్ సరకు రవాణా ధరలు 3-4రెట్లు పెరిగాయని, అలాగే రవాణా సమయం 14 రోజులు పెరిగిందని ఆటోమోటివ్ టైర్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ బుధ్రాజా వెల్లడించారు. తూర్పు తీరానికి 8-10 రోజులు పెరిగిందన్నారు. పశ్చిమ తీరానికి సరకు రవాణా ధరలు రెట్టింపు కాగా, తూర్పు తీరానికి 40 శాతం పెరిగింది. కంటైనర్ లభ్యత కూడా కొంతమేర ప్రభావం చూపిందని, అయితే కార్యకలాపాలకు అంతరాయం కలగలేదని స్పష్టం చేశారు. భారత్ నుంచి యుఎస్ ఈస్ట్ కోస్ట్, యూరప్, పశ్చిమ ఆసియా తూర్పు, ఆఫ్రికా దేశాలకు సరకులను పంపడానికి ఎర్ర సముద్రం ఒక ప్రముఖ ఛానెల్. సౌత్‌ల్యాండ్ రబ్బర్ గ్రూప్‌తో కలిసి పనిచేస్తున్న రాజీవ్



థారియన్, భారతీయ మార్కెట్‌కు సహజ రబ్బరు ప్రధాన ప్రాసెసర్ అలాగే దిగుమతిదారు కూడా. ప్రస్తుత సమయంలో వివిధ దేశాల మధ్య రవాణా ఛార్జీలు 100 నుంచి 300శాతం మేర పెరిగాయి. కంటైనర్ల కొరత తీవ్రంగా ఉంది. సముద్రయానంలో బాక్సులకు ఎక్కువ సర్క్యులేషన్ సమయం ఉండడం వల్ల అన్ని ప్రదేశాల నుంచి ప్రణాళికాబద్ధమైన సరుకులు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం అమెరికా, యూరప్‌లోని అనేక టైర్ కంపెనీలు సమీప షిప్‌మెంట్‌ల కోసం దూకుడుగా కొనుగోలు చేయడానికి, రాబోయే వారాలు, నెలల్లో షిప్పింగ్‌లో ఆలస్యం అయ్యే ప్రమాదం కారణంగా ఎస్ఆర్‌తో సహా ముడిపదార్థాల బఫర్ స్టాక్‌ను పెంచడానికి దారితీసిందన్నారు. సాధారణంగా రబ్బర్ ఉత్పత్తి అత్యధికంగా నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య కాలంలో ఉంటుంది. ఆ తర్వాత చలికాలం కారణంగా చాలా దేశాలు తక్కువ ఉత్పత్తి సీజన్‌లోకి వెళతాయని తెలుస్తోంది. ఎర్ర సముద్ర సంక్షోభం పరిశ్రమ దేశీయ కొనుగోళ్లను ప్రభావితం చేయలేదని ఇండియన్ రబ్బర్ డీలర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.